ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం
వార్త
బుధవారం 22, అక్టోబర్ 2025 | 16 పేజీలు





15లో

# పేదల పక్షపాతి ప్రజా ప్రభుత్వం

అర్హులైన ప్రతి కుటుంబానికి ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తాం

నేలపట్ల గ్రామ అభివృద్ధికి రూ.6 కోట్ల 31 లక్షల నిధులు మంజూరు

ధర్మతండా గ్రామ అభివృద్ధికి రూ.5 కోట్ల 95 లక్షలు మంజూరు

కూసుమంచి మండలంలో పర్యటించి పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేసిన మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి

# ఇండస్ట్రీయల్ భూములు గుటకాయ స్వాహా



2వ పేజీలో...

పట్టాలు పర్మిషన్లు లేకుండానే భూములు అమ్మకాలు

100 గజాలు భూమి రూ.2లక్షల, ఆ పైనే

కొమ్ముకాస్తున్న ఇండస్ట్రియల్ మేనేజర్?

కమిషన్లకు కక్కుర్తి పడుతున్న అధికారులు

సర్వే పేరుతో అధికారి కాలయాపన

కలెక్టర్ దృష్టి సారిస్తే ఇండస్ట్రియల్ భూమి రక్షణ

ప్రభుత్వ భూములు కాపాడాలంటున్నా ప్రజలు

ఖమ్మం అర్బన్, (ప్రభాతవార్త) : ఖమ్మం కేంద్రంలో భూములకు అధిక ధరలు పెరగడంతో ప్రైవేటు,ప్రభుత్వ భూములను కబ్జా చేసి రియల్ వ్యాపారులు పేద, మధ్య తరగతి కుటుంబాలకు అంటగట్టి కోట్లు గడిస్తున్నారు. ఖానాపురం హవెలి ప్రాంతం లోని ఖానా పురం ఇండస్ట్రియల్ ఏరియా లోని సర్వే నెంబ ర్ 308,310, 311,314, 324,325లో భూములు ఉండగా ఈ భూములను కొంత మంది రియల్ వ్యాపారులు ఇండస్ట్రియల్ భూమిని 100, 200 గజాలుగా ప్లాట్లుగా చేసి కోట్లు సంపాదిస్తున్నారు. వ్యాపారాలు చేసు కునేందుకు ప్రభుత్వం ఇండస్ట్రియల్ ఏరియా లో కొంత భూమి కేటాయించింది. వ్యాపా రాలు కొంతకాలం సజావుగా కొనసాగి నప్పటికి తరువాత కొన్ని గ్రానైట్ ఫ్యాక్టరీలు మూత పడ్డాయ్ మరికొన్ని యధావిధిగా కొనసాగడంతో మూత పడ్డ గ్రానైట్ ఫ్యాక్టరీల భూముల్లో కొంతమంది అధికార పార్టీ నాయకులు ఇదే అదునుగా భావించి ఇండస్ట్రియల్ కారిడార్ భూములను ప్లాట్ లు గా చేసి పేదలకు అంటగడుతున్నారు.

ఇండస్ట్రియల్ వ్యాపార సముదాయాలలో ఇండ్లు, గృహ సముదాయలు నిర్మించరాదు అనే నిబంధనలు ఉన్నప్పటికీ రిజిస్ట్రేషన్లు పట్టాలు లేకుండానే ప్లాట్లుగా విభజించి అమ్మకాలు కొనసాగిస్తున్నారు. వందల ఎకరాల భూమి రియల్ వ్యాపారుల చేతుల్లో ప్లాట్లుగా చేసి అమ్ముతుండడంతో ఇండస్ట్రియల్







# ఖమ్మం కాంగ్రెస్ పీఠం కమ్మ విధేయులకేనా?

జిల్లా రాజకీయాల్లో స్థానికతకే ప్రాధాన్యం

బీసీ, రెడ్డి, కమ్మ ఎవరైనా భట్టి ఇలాకాకే

సమన్వయ ఏకాభిప్రాయ నిర్ణయంపై అమాత్యులు

అనూహ్య పరిస్థితుల్లో వేదికపై కి ..భట్టి అజ్ఞాత కమ్మ అభ్యర్థి

జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుని ఎన్నిక పై మల్లగుల్లాలు

మధిర, ప్రభాతవార్త

కమ్యూనిస్టులకు కంచుకోట ఉద్యమాల పురిటిగడ్డగా ఉన్న ఖమ్మం జిల్లా లో ఆది నుండి కాంగ్రెస్ పార్టీకి కమ్మ సామాజిక వర్గమే బాధ్యతలు నిర్వహిస్తూ వస్తుంది. జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుని పదవి కోసం కాంగ్రెస్ పార్టీ అధిష్టానం అన్ని జిల్లాల్లో ప్రజాస్వామ్య పద్ధతిలో అభిప్రాయ సేకరణతో ఒక విధేయత కలిగిన నాయకుని ఎంపిక చేసేందుకు ప్రత్యేక పరిశీలకులను పంపి అభిప్రాయ సేకరణ చేసిన సంగతి విధితమే. ఒక ప్రత్యేక ఒరవడిని బిడ్డ సంస్కృతి భిన్న ప్రాంతాల ప్రజల మేళవింపు కలిగిన ఖమ్మం జిల్లా లో వామపక్ష పార్టీలు సిపిఐ సిపిఎం తో పాటు ఉద్యమ పంథా ను కలిగిన పార్టీలతోపాటు తెలుగుదేశం టిఆర్ఎస్ బిజెపి పార్టీలతోపాటు ఇతర చిన్న చితక పార్టీలు కూడా తమ పార్టీ బాధ్యతలను ఆ సామాజిక వర్గానికి అప్పగించడం



2వ పేజీలో...

# పాతికేళ్లుగా.. ఒకరికే టెండర్

సింగరేణి కార్పొరేట్ ఫారెస్ట్ డిపార్ట్మెంట్లో అవినీతి ?

భారీగా ముడుపులు అందుకుంటున్న అటవీ అధికారులు

తమకు అనుకూలమైన వారితోనే టెండర్లు దాఖలు

వారినే అర్హులుగా ప్రకటిస్తూ టెండర్లు ఖరారు

సిఎండి స్పందించాలని కాంట్రాక్టర్ల ఆవేదన

కొత్తగూడెం, ప్రభాతవార్త:

ఎంతో ఘన చరిత్ర కలిగి... రాష్ట్రంతో పాటు దేశానికి విద్యుత్ వెలుగులు అందించేందుకు అత్యంత కీలకమైన బొగ్గును సరఫరా చేస్తున్న సింగరేణి సంస్థలో కొంత మంది

2వ పేజీలో...







9వ పేజీలో...

# భూసేకరణ సమస్యలను పరిష్కరించాలి

నవంబర్ నెలాఖరు లోపు

ఎన్.హెచ్.ఏ.ఐ. కు భూ బదలాయింపు

పూర్తి చేయాలి : కలెక్టర్ అనుదీప్

# డిప్యూటేషన్ వివాదంపై మాట తప్పిన అసిస్టెంట్ మున్సిపల్ కమిషనర్

ఖమ్మం కార్పొరేషన్ ప్రభాతవార్త

ఖమ్మం మున్సిపల్ కార్పొరేషన్‌లో ఇటీవల చోటుచేసుకున్న డిప్యూటేషన్ వివాదం ఇప్పుడు మరో మలుపు తిరిగింది. ఈ వ్యవహారంలో అధికారుల నిర్లక్ష్యం మాత్రమే కాదు, ప్రజాసంబంధ వ్యవహారంలో ఉన్న అశ్రద్ధా ధోరణి కూడా బయటపడింది. సత్తుపల్లి, మధిర ప్రాంతాలకు డిప్యూటేషన్ ఆర్డర్లు వచ్చిన ఇద్దరు





2వ పేజీలో...

పారదర్శకత ఎక్కడ

ఖమ్మం కార్పొరేషన్‌లో అధికారుల దురుసు ధోరణి..!

డిప్యూటేషన్ వివాదంపై వివరణ కోరిన పత్రికా రిపోర్టర్‌కు అశ్రద్ధగా స్పందించిన అసిస్టెంట్ మున్సిపల్ కమిషనర్

# ఖమ్మం కాంగ్రెస్ పీఠం.. కమ్మ విధేయులకేనా..

(మొదటి పేజీ తరువాయి..)

వారి ద్వారానే పార్టీలు వారి కార్యకలాపాలను ల్లాలో కొనసాగిస్తుండడం జరుగుతూ వస్తుంది. ఇందుకు కారణం ఖమ్మం జిల్లాలో అధిక ప్రాధాన్యత కలిగిన సామాజిక వర్గంగా ఆర్థికంగా సామాజికపరంగా వ్యాపార విద్యారంగాలతో పాటు ఇతర పారిశ్రామిక వ్యవసాయ రంగాల్లో ఈ సామాజిక వర్గానికి చెందిన వారే అధికంగా ప్రధాన భూమికలను పోషిస్తుండడం కనిపిస్తుంది. ఈ కారణాల నేపథ్యంలో అన్ని రాజకీయ పార్టీలు తమ జిల్లా నాయకుని ఎంపిక ప్రక్రియపై తప్పని పరిస్థితుల్లో ఆ సామాజిక వర్గానికి చెందిన వారికే బాధ్యతలు అప్పగించడం కొనసాగుతున్న ప్రక్రియ. ఇదే ఒరవడి కాంగ్రెస్ పార్టీ కొనసాగిస్తూ వస్తుంది. కాంగ్రెస్ పార్టీకి ఖమ్మం జిల్లాలోనే తప్ప వేరే ఏ జిల్లాలో కమ్మ సామాజిక వర్గానికి ప్రాధాన్యత కల్పించిన అవకాశాలు కల్పించేందుకు అవకాశాలు లేకపోవడం కూడా మరోకారణంగా చెప్పవచ్చు. కాగా దశాబ్దకాలం తర్వాత అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీకి ప్రస్తుతం జరుగుతున్న సంస్థ గత ఎన్నికల ప్రక్రియ పార్టీ లో క్రియాశీలకంగా కొనసాగుతున్న నాయకులతోపాటు కొత్తగా పార్టీలో చేరిన నాయకుల ప్రభావం నేపథ్యంలో జిల్లా కమిటీ అధ్యక్షుని ఎంపిక కత్తి మీద సాము గా మారిందని చెప్పవచ్చు. గత పదేళ్ల కాలం జిల్లాలో కీలక పాత్ర వహించిన ప్రస్తుత డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క, మాజీ కేంద్రమంత్రి రేణుక చౌదరి వర్గాల మధ్యనే ఈ ఆధిపత్య పోరు కొనసాగుతూ వచ్చేది. కాగా ప్రస్తుతం మారిన రాజకీయ పునరేకికరణ పరిణామాల నే పద్యంలో ప్రత్యేకించి కాంగ్రెస్ పార్టీ బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పిస్తామన్న హామీ అంశం నేపథ్యంలో కీలక భూమిక గా మారిన పరిస్థితులు అభ్యర్థుల ఎంపిక నిర్ణయంపై అధిష్టానానికి తలనొప్పిగా మారిందని చెప్పవచ్చు. ఖమ్మం జిల్లాలో సీనియర్ ప్రజాప్రతినిధిగా కాంగ్రెస్ పార్టీకి విధేయత కలిగిన కుటుంబానికి చెందిన డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క తన అనుచర వర్గానికి మరో మారు డీసీసీ పీఠాన్ని అప్పగించే ప్రయత్నంలో భాగంగా కాంగ్రెస్ పార్టీకి వీర విధేయులుగా ఉన్న బీసీ సామాజిక వర్గానికి చెందిన నూతి సత్యనారాయరెడ్డి సామాజిక వర్గానికి చెందిన వేమిరెడ్డి శ్రీనివాసరెడ్డిని ఎన్నికల బరిలో నిలుపగా, మాజీ కేంద్రమంత్రి రేణుక చౌదరి తన అనుచరులు సీనియర్ కాంగ్రెస్ నాయకులు మాజీ కార్పొరేటర్ నాగళ్ల దీపక్ చౌదరి, మాజీ ఖమ్మం మార్కెట్ కమిటీ చైర్మన్ మానుకొండ రాధా కిషోర్ బరిలోకి దింపడమే కాకుండా రాష్ట్రంలో తమ సామాజిక వర్గానికి ఖమ్మం మినహా వేరే ప్రాంతంలో డిసిసి బాధ్యతలు అప్పగించే అవకాశాలు లేవని పార్టీ అబ్జర్వర్లకు పరోక్ష సంకేతాలు ఇవ్వడం జరిగినట్లు సమాచారం. జిల్లాలో సుమారు 28 మందికి పైగా డీసీసీ పీఠానికి నామినేషన్ లను దాఖలు చేసుకోవడం జరిగినప్పటికీ ప్రధానంగా ఏఐసిసి ఇచ్చిన నిబంధనల మేరకు ఐదేళ్ల పాటు పార్టీలో కొనసాగుతూ ఉండడం, ప్రస్తుతం పదవుల్లో కొనసాగుతున్న వారికి అవకాశం లేదన్న నిబంధనల మేరకు అభ్యర్థి పరోక్షంగా భట్టి విక్రమార్క లేదా రేణుక చౌదరి వర్గాలకు సంబంధించిన అనుచరులకు మాత్రమే ప్రస్తుత కాలానికి బాధ్యతలు దక్కే అవకాశం ఉన్నట్లు స్పష్టమవుతున్నది. అయినప్పటికీ జిల్లాలో అప్రతిహాస విజయాలతో జిల్లా కాంగ్రెస్ పార్టీని నడుపుకుంటూ ఉమ్మడి జిల్లాలో గడిచిన మూడు పర్యాయాల్లో కాంగ్రెస్ పార్టీ గెలుపులో కీలక భూమికను పోషించిన డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అనుచరునికే మరోమారు ప్రాధాన్యత దక్కుతుందన్న వాదన లేకపోలేదు. ఆయన అనుచరులుగా ప్రస్తుతం రెడ్డి సామాజిక వర్గం నుండి మధిరకు చెందిన వేమిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, వైరా నియోజకవర్గానికి చెందిన బిసి సామాజిక వర్గానికి చెందిన నూతి సత్యనారాయణ లు పోటీదారుల్లో అగ్రభాగాన ఉన్నారు. పార్టీకి నాలుగు దశాబ్దాలకు పైగా విధేయత కలిగిన ఈ ఇరువురు వీరి కుటుంబాలు కాంగ్రెస్ పార్టీకే చెందినవి కావడం పరిగణలో ప్రాధాన్యత అంశాలు. కాగా రేణుక చౌదరి వర్గానికి సంబంధించి. మానుకొండ రాధా కిషోర్, నాగళ్ళ దీపక్ చౌదరి తో పాటు పలువురు పేర్లు వినిపిస్తున్నప్పటికీ అధిష్టానం డిప్యూటీ సీఎం కు ప్రాధాన్యతనిచ్చే దిశగా అడుగులు వేస్తున్నట్లు తెలిసింది. కాగా కీలకంగా మారిన కమ్మ సామాజిక వర్గ అభ్యర్థి ప్రతిపాదన విషయంలో రాజకీయ చతురత కలిగిన భట్టి విక్రమార్క ఆ సామాజిక వర్గానికి చెందిన వ్యక్తి పేరు ను ప్రతిపాదించకుండా అజ్ఞాతంగా ఉంచారని, తప్పనిసరి పరిస్థితుల్లో ఆ సామాజిక వర్గానికి బాధ్యతలు అప్పగించాల్సి న పరిస్థితి నెలకొన్న సందర్భంలో ప్రస్తుతం కొనసాగుతున్న పువ్వాళ్ళ దుర్గాప్రసాదను కొంతకాలానికి కొనసాగించే ప్రతిపాదన చేయడమా లేక తన మనసులో ఉన్న అజ్ఞాత అభిమానిని నామినేట్ చేపించుకోవడమా అనేది ఆయన ఆలోచనలో ఉండగా, విక్రమార్కుడి వ్యూహం ఇతరులకు ఊహకందని ప్రశ్నగా మారింది. మరోవైపు కాంగ్రెస్ పార్టీ బిసి గళం ను భుజాన వేసుకొని స్థానిక సంస్థల ఎన్నికలకు సిద్ధం అవుతున్న నేపథ్యంలో ఖమ్మం జిల్లాలో ఇప్పటివరకు కొనసాగిన నానుడికి భిన్నంగా బీసీ సామాజిక వర్గానికి అవకాశం కల్పించి ఉమ్మడి ఖమ్మం జిల్లాలోనే బీసీ సామాజిక వర్గాల నుండి బలమైన మద్దతును కూడా పెట్టుకోవాలన్న యోచనలో భాగంగా తన అనుచరుడు కాంగ్రెస్ పార్టీ విధేయుడైన నూతి సత్యనారాయణకు డీసీసీ పీఠాన్ని అప్పగించే ప్రయత్నంలో వ్యూహాత్మకమైన పావులను కలిపినట్లు సమాచారం. ఏది ఎలా ఉన్నా రాష్ట్రంలో జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు ఎన్నిక తో పాటు ఆ తర్వాత జరగనున్న మండల, బ్లాక్, పట్టణ కమిటీల బాధ్యుల ఎంపికలలో రిజర్వేషన్ ప్రక్రియను అమలుపరిచేందుకు కాంగ్రెస్ పార్టీ భవిష్యత్తు పార్టీ ప్రయోజనాలకు అనుగుణంగా అడుగులు వేస్తున్నట్లు తెలిసింది. ఈ క్రమంలోనే ఖమ్మం జిల్లా లో జరిగిన ఏఐసిసి పరిశీలకుల పర్యటనల సందర్భంగా క్షేత్రస్థాయిలో నాయకులు, పార్టీ క్యాడర్ అభిప్రాయాలు వ్యక్తిగతంగా తెలుసుకునేందుకు అవకాశాలు కల్పించడం పార్టీ నిర్ణయాత్మక ప్రణాళికలో భాగమే నని తెలిసింది. ఎఐసిసి మార్గ నిర్దేశకాల కనుగుణంగా ఐదేళ్ల పైబడి పార్టీలో కొనసాగుతున్న వారితో పాటు విధేయత కలిగిన వారికి ప్రాధాన్యత కల్పించాలన్న అంశం క్షేత్రస్థాయిలో పార్టీని నమ్ముకొని ఉన్న క్యాడర్లో తమకు కూడా సంస్థాగత పదవుల్లో సముచిత స్థానం దక్కుతుందన్న ఆశల పల్లకిలో కి తీసుకువెళ్లిందని చెప్పవచ్చు. ప్రస్తుతం ఏఐసీసీ అబ్జర్వర్లు సేకరించిన అభిప్రాయాలతో పాటు వారి నివేదికలను పార్టీ అధిష్టానానికి నివేదించనున్నారు. ఈ ఎంపిక ప్రక్రియలో పార్టీ కి కీలక భూమిక పోషిస్తున్న రాష్ట్ర మంత్రులు ఎమ్మెల్యేలు ప్రజా ప్రతినిధులు వారి అభిప్రాయాలను కూడా స్థానిక పరిస్థితులకు అనుగుణంగా మరోమారు తీసుకునే అవకాశం ఉందని తెలిసింది. మాజీ కేంద్రమంత్రి రేణుక చౌదరి అనుచరులుగా ఉన్న పార్టీ విధేయులైన నాయకులకు పూర్తి స్థాయిలో మద్దతు పలికే దిశగా జిల్లాలో రాజకీయ పరిస్థితులు లేకపోవడం, స్వయంగా ఆమె జిల్లాలో అప్పుడప్పుడు తన ఉనికిని ప్రదర్శించేలా మెరుపు పర్యటనలు చేయడం మినహా తన కోసం పనిచేసిన తనకు అనుచరులుగా ఉండి ప్రస్తుతం తమను తాము గుర్తింపు తెచ్చుకునేందుకు సొంత పార్టీలోనే ఇబ్బందులు పడుతున్న వారికోసం అండగా నిలబడిన పరిస్థి తులు మృగంగా మారడం కారణంగా చెప్పవచ్చు . ఈ నేపథ్య ంలో ఉమ్మడి ఖమ్మం జిల్లా పరిధిలో చేపట్టే పార్టీ ప్రతిపాదిత అంశాల్లో ఆయనకు ప్రత్యేక స్థానం అధిష్టానం కల్పిస్తుందని పార్టీ వర్గాల్లో ఉన్న అభిప్రాయం. రెండు దశాబ్దాలుగా జిల్లాలో పార్టీని అంటిపెట్టుకొని కష్ట కాలాల్లో కూడా పార్టీ ప్రజా ప్రతినిధిగా జిల్లా శ్రేణులకు అండగా అందుబాటులో ఉన్న డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క కు అనివార్య పరిస్థితుల్లో అందరూ మద్దతుగా నిలవాల్సి న పరిస్థితి ఏర్పడింది అని చెప్పవచ్చు.

# ఇండస్ట్రియల్ భూములు గుటకాయ స్వాహా

(మొదటి పేజీ తరువాయి..)

భూములన్ని అన్యాక్రాంతమవుతున్నాయని పలువురు పేర్కొంటున్నారు. ఇప్ప టికే పట్టాలు రిజిస్ట్రేషన్ లేకుండానే వందలాది ప్లాట్లను అమ్మినట్లుగా పలువురు చెప్తున్నారు. ప్లాట్ కొనుక్కున్న వారికి ఎలాంటి హామీ ఇవ్వకుండా కనీసం రిజిస్ట్రేషన్లు పట్టాలు లేకుండానే కొనుగోలు చేసి ఇండ్లు నిర్మించుకోవడంతో ప్రభుత్వ అధికారులకు తెలిస్తే ఏం సమాధానం చెప్పాలో తెలియక సతమ తమవుతున్నట్లు పలువురు ప్లాట్లు కొన్న వారు పేర్కొంటున్నారు. తక్కువ ధరకు వస్తున్నాయని కొనుక్కున్నట్లు అది ప్రభుత్వ భూమి అని ఇక్కడ ఇండ్లు నిర్మించరాదని మాకు ఇప్పుడే తెలిసిందని ప్లాట్లు కొనుగోలు చేసిన వారు పేర్కొంటున్నారు.

### ఇండస్ట్రియల్ మేనేజర్ చేతిలోనే అంత...

ఇండస్ట్రియల్ ఏరియాలో ఇంత జరుగుతున్నా కూడా మేనేజర్ కనీసం కన్నెత్తి చూడకపోవడం పలు విమర్శలకు భావిస్తుంది. మేనేజర్ కు తెలియకుండా ఇండస్ట్రియల్ ఏరియాలో అసలు భూముల కొనుగోలు అమ్మకాలు ఎలా జరుగుతు న్నాయని రియల్ వ్యాపారులు ముడుపులు ఇస్తుంటే ఇంకా ఏం మాట్లాడతాడని ఇండస్ట్రియల్ ఏరియా కు సంబంధించిన కొంతమంది ఆరోపిస్తున్నారు. ప్రభుత్వ భూములను కాపాడాల్సి న అధికారులే కంచె చేను మేసినట్లుగా వ్యవహరిస్తున్నారని ఇలా అయితే మిగతా భూములు కూడా అన్యాక్రాంతానికి గురికావాల్సి వస్తుందని పలువురు పేర్కొంటు న్నారు. కమిషన్లకు కక్కుర్తి పడి ఇండస్ట్రియల్ అధికారులు రియల్ వ్యాపారులతో చేతులు కలిపి భూముల అమ్మకాల్లో నీకింత నాకింత అన్నట్లు వ్యవహరిస్తున్న తీరు కళ్ళకు కట్టినట్లుగా కనబడుతుంది. ప్రభుత్వ భూములను అమ్మి కోట్లాది రూపాయలు గడిస్తున్న సంబంధిత అధికారులు కానీ, స్థానిక కార్పొరేటర్ గాని సంబంధం లేదు అంటే అతిశయోక్తి లేదు. ఒక డివిజన్లో భూమి అమ్మినా కొనుగోలు చేసిన కార్పొరేటర్ కి తెలియకుండా ఉన్నది అంటే కార్పొరేటర్ అక్కడ ఉన్నట్లా లేనట్లా? అసలు అతనికి తెలియకుండా ఎలా జరుగుతుంది ప్రజా ప్రతినిధిగా ప్రజల సమస్యలను పరిష్కరిం చాల్సి న వ్యక్తి తనకేమీ తెలియదు అన్నట్లుగా కోట్లాది భూమి అన్య క్రాంతం అవుతున్నా కూడా పట్టించుకోకపోవడంపై పలు అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. జిల్లా కలెక్టర్ దృష్టి సారించి ఇండస్ట్రియల్ భూములను కాపాడాలని భూముల అమ్మకాలు జరిపిన వారిపై తగు చర్యలు తీసుకొని ప్రభుత్వ భూములు కాపాడాలని ప్రజలు కోరుతున్నారు. ఖమ్మం నగరంలో ఇండస్ట్రియల్ ఏరియాలో అన్యక్రాంతం అవుతున్న భూముల విషయంపై అధికారిని కోరేందుకు చరవాణిలో ప్రయత్నించగా సదురు అధికారి అందుబాటు రాకపోవడం గమనార్హం.

# డిప్యూటేషన్ వివాదంపై మాట తప్పిన అసిస్టెంట్ మున్సిపల్ కమిషనర్

ఉద్యోగులు అక్కడి కార్యాలయాల్లో డ్యూటీకి హాజరు కాకుండా మళ్లీ ఈ నెల ఒకటవ తేదీన ఖమ్మం కార్పొరేషన్‌లోనే హాజరైన విషయం వెలుగులోకి వచ్చింది. ఈ సంఘటనపై అధికారులు వివరణ ఇవ్వాలన్న అభ్యర్థనపై అసిస్టెంట్ మున్సిపల్ కమిషనర్ చూపించిన వైఖరి ఇప్పుడు నగరంలో పెద్ద చర్చగా మారింది.ఈ విషయంపై వివరాలు తెలుసుకునేందుకు పత్రికా ప్రతినిధి అసిస్టెంట్ మున్సిపల్ కమిషనర్ సంప్రదించగా, ఆయన "మేము ఎలాంటి సమాచారం ఇవ్వలేం, మీరు ఏం చేసుకుంటారో చేసుకోండి. కావాలంటే గవర్నమెంట్ వాళ్లని లేదా కమిషనర్‌ని అడగండి" అంటూ గట్టిగా, నిర్లక్ష్యంగా స్పందించినట్టు తెలిసింది. ఈ సమాధానం పత్రికా వర్గాలకే కాకుండా కార్యాలయంలో ఉన్న సాధారణ ప్రజలకూ షాక్‌కు గురిచేసింది."పత్రికా ప్రతినిధికి ఇలా సమాధానం ఇస్తే, సామాన్యులు ఏమైనా అడిగితే ఎలా ప్రవర్తిస్తారు?" అంటూ అక్కడ ఉన్న ఉద్యోగులు, ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేశారు.సంబంధిత అధికారుల నుంచి స్పష్టత కోసం సీడీఎంఎ (దిదీలీతి) అధికారులను సంప్రదించగా, వారు "ఖమ్మం కార్పొరేషన్ ఆఫీసులో ఆఫిషియల్ లెటర్ ఉంటుంది, అక్కడే తెలుసుకోండి" అంటూ తమ బాధ్యతను తప్పించుకున్నారు. తిరిగి అసిస్టెంట్ మున్సిపల్ కమిషనర్ ను సంప్రదించినా ఆయన సమాధానం అదే. ప్రజాస్వామ్యంలో పారదర్శకత అవసరం ఉన్న వ్యవహారంలో ఇలా తప్పించుకునే ధోరణి ప్రజల్లో నిరాశను కలిగిస్తోంది.కార్పొరేషన్‌లో ఉద్యోగుల బదిలీలు, డిప్యూటేషన్లు సాధారణ వ్యవహారాలు అయినప్పటికీ, ఆర్డర్లు వచ్చిన ఉద్యోగులు తమ కొత్త డ్యూటీ ప్రదేశాల్లో చేరకపోవడం, ఎవరూ ప్రశ్నించకపోవడం పరిపాలనా వైఫల్యంగా ప్రజలు అభిప్రాయపడుతున్నారు. "పైన ఉన్న అధికారుల అనుమతి లేకుండా ఇంత పెద్ద తప్పిదం జరగడం అసాధ్యం. ఎవరో పెద్దల మద్దతుతోనే ఇది జరుగుతుందని అనిపిస్తోంది" అని ఒక స్థానిక నాయకుడు అన్నారు. ఇక అసిస్టెంట్ మున్సిపల్ కమిషనర్ ప్రవర్తనపై అధికార వర్గాల్లో కూడా అసంతృప్తి వ్యక్తమవుతోంది."పత్రికా వర్గాలు ప్రజల ప్రశ్నలను ప్రతినిధి చేస్తాయి.ఈ వ్యవహారంపై కమిషనర్ నుంచి అధికారిక స్పందన రావాల్సి ఉంది.

ఖమ్మం నగర ప్రజలు ప్రభుత్వానికి, మున్సిపల్ ఉన్నతాధికారులకు విజ్ఞప్తి చేస్తూ !!"కార్పొరేషన్ వంటి ప్రజాప్రాధాన్య సంస్థలో అధికారులు ఇలా దురుసుగా మాట్లాడితే ఎవరికీ న్యాయం దొరుకుతుంది? ప్రజల ప్రశ్నలకు సమాధానం చెప్పే సంస్కృతి రావాలి" అని కోరుతున్నారు.ప్రస్తుతం ఈ వ్యవహారం నగరంలో చర్చనీయాంశంగా మారగా, అధికారుల నిర్లక్ష్యం, అసిస్టెంట్ మున్సిపల్ కమిషనర్ ప్రవర్తన రెండూ కలిపి ఖమ్మం కార్పొరేషన్ ప్రతిష్ఠను దెబ్బతీశాయని నగరవాసులు వ్యాఖ్యానిస్తున్నారు. ప్రజలతో సంబంధం ఉన్న ప్రతి అధికారి సమాధానం ఇవ్వాల్సి న బాధ్యత కలిగి ఉన్నారు. కానీ ఖమ్మం కార్పొరేషన్‌లో ఈ సంఘటన మాత్రం ప్రజాస్వామ్య సూత్రాలకు విరుద్ధంగా కనిపిస్తోంది."పత్రికా రిపోర్టర్‌కే ఇలా అంటే సామాన్యుడికి ఎలాంటి ప్రవర్తన చూపుతారు?" అనే ప్రశ్నకు అధికారులు సమాధానం చెప్పాల్సి ందే.

# పాతికేళ్లుగా ఒకరికే టెండర్

(మొదటి పేజీ తరువాయి..)

అవినీతి అధికారులు చేస్తున్న పనులతో సమస్త ప్రతిష్ట కు భంగం వాటిల్లుతోంది. ఒకటి కాదు రెండు కాదు గత పాతికేళ్లుగా ఒకే కాంట్రాక్టర్ కి టెండర్ దక్కుతుంది... అది కూడా ఎంత మంది టెండర్లు దాఖలు చేసినా వారందరికీ అన్ని అర్హతలు ఉన్నా కానీ వాటన్నిటిని తిరస్కరించి ఒకే ఒక కాంట్రాక్టర్ కి సింగరేణి కార్పోరేట్ ఫారెస్ట్ డిపార్మెంట్కు సంబంధించిన టెండర్లను ముట్ట చెబుతున్నారు... దీన్ని వెనకాల అసలు మర్మమేంటో అధికారులు ఎందుకు ఒకే కాంట్రాక్టర్కు వత్తాసు పలుకుతూ పాతికేళ్లుగా టెండర్ను ఇస్తున్నారో తెలియడం లేదంటూ... మిగిలిన కాంట్రాక్టర్లు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఆన్లైన్ టెండర్ల పేరుతో ప్రకటన చేసి అందరూ అర్హులే ప్రతి ఒక్కరు దాఖలు చేయొచ్చు ఎలాంటి అవినీతి అక్రమాలు ఉండవు అంత ఆన్లైన్ ప్రక్రియలోనే జరుగుతుంది అంటూ ప్రకటన చేస్తున్న కానీ ఒకే ఒక్కరికి అది కూడా తమకు అనుకూలమైన వారికే టెండర్లు రావడం పట్ల ప్రతి ఒక్కరు అధికారులు తీరిపోయే ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు తమకు అనుకూలమైన కాంట్రాక్టర్కు ఏ అర్హతలు ఉన్నాయో వాటిని ఆన్లైన్లో చూపిస్తూ ఆ ప్రకారం దాఖలు చేసిన వారికి టెండర్లు ఖరారు చేస్తామని అధికారులు బహిరంగ చెప్తూనే వెనకొండి ఇదంతా జరిగిస్తున్నారంటూ దుయ్యబడుతున్నారు. 130 సంవత్సరాల ఘన చరిత్ర కలిగిన సింగరేణి సంస్థ ప్రతిష్టను దెబ్బతీసే విధంగా ఫారెస్ట్ అధికారులు ప్రవర్తించడం తీరుపై సింగరేణి సీఎండి స్పందించాలంటూ కాంట్రాక్టర్లు వేడుకుంటున్నారు. అవినీతిమయమైన కార్పొరేట్ ఫాస్ట్ డిపార్మెంట్లో విచారణ జరిపించి తక్షణమే చర్యలు తీసుకోవాలని కోరుకుంటున్నారు.

### భారీగా ముడుపులు అందుకుంటున్న అటవీ అధికారులు

కొత్తగూడెం నియోజకవర్గం సింగరేణి కార్పొరేట్ ఫారెస్ట్ డిపార్మెంట్ అంత అవినీతిమయం అవుతుందని టెండర్ వేద్దాం అనుకున్న కాంట్రాక్టర్స్ వారి ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కొత్తగూడెం ఫారెస్ట్ డిపార్మెంట్ లో అవినీతిమయంలో కూరుకుపోయిందని సింగరేణిలో మైన్ కర్ర సప్లై సంబంధించి టెండర్కు పిలుస్తారు... కానీ అసలు కదా ఇక్కెడే మొదలైంది.. ఒకె ఒక కాంట్రాక్టర్ కి గత ఇరువై అయిదు సంవత్సరాల నుండి టెండర్ కాంట్రాక్ట్ దక్కుతుంది అది ఎలా సాధ్యపడుతుంది అంటే టెండర్ కమిటీలో ఉన్న ఫారెస్ట్ అధికారులు సదర కాంట్రాక్టర్ తో కుమ్మక్కై ఎక్స్పిరియన్స్ ఉండాలి అన్న నెపంతో వేరే కాంట్రాక్టర్స్ నీ టెండర్లో పాల్గొనకుండా చేసి ఒకె కాంట్రాక్టర్ కి టెండర్ సప్లై కాంట్రాక్ట్ ను ఇస్తున్నారు.

### తమకు అనుకూలమైన వారితోనే టెండర్లు దాఖలు

సింగరేణి ఫారెస్ట్ డిపార్మెంట్ లో ఉన్న అధికారులు కాసులకు కక్కుర్తి పడి తమకు అనుకూలమైన వారితోనే టెండర్లు దాఖలు చేయించుకుంటున్నారని ఆరోపణలు కూడా లేకపోలేదు. సదరు కాంట్రాక్ట్ నుండి భారీగా ముడుపులు కూడా అందుకుంటు అమ్ముడు పోవుచున్నారని, అందుకే వేరే కాంట్రాక్టర్స్ నీ టెండర్ వేయకుండా చేసి సదరు కాంట్రాక్ట్ ఇచ్చే డబ్బులకు కక్కుర్తి పడి వేరే కాంట్రాక్టర్స్ నీ దరి చేరకుండా అవినీతికి ఆజ్యం పోస్తున్నారని ఆరోపణలో ఉన్నాయి. దీనికి ప్రాజెక్ట్ అండ్ ప్లానింగ్ డిపార్మెంట్ వారి హస్తం ఉన్నట్టు తెలుస్తుంది. కేవలం ఎక్స్పిరియన్స్ పేరుతో వేరే కాంట్రాక్టర్స్ ను టెండర్ వేయకుండా చేస్తున్న వారిపై సి అండ్ ఎండి దృష్టి సారించి వేరే కాంట్రాక్టర్స్ నీ కూడా టెండర్ లో పాల్గొనే విధంగా చర్యలు తీసుకోవాలని పలువురు కాంట్రాక్టర్స్ కోరుతున్నారు.

### ఆన్లైన్లో టెండర్లలో ఎలాంటి మోసాలు ఉండవు : అభిలాష్, సింగరేణి అధికారి

ఆన్లైన్లో టెండర్ ప్రక్రియ ఉంటుంది కాబట్టి ఎవరైనా టెండర్ దాఖలు చేయొచ్చు. ఒకరికి ఇవ్వాలి... ఒకరికి ఇవ్వకూడదని ఇబ్బందులు అయితే ఉండవు. కచ్చితంగా నియమ నిబంధన ప్రకారం ఎవరైతే టెండర్ దాఖలు చేస్తారో వారికి కచ్చితంగా అవకాశం ఉంటుంది. ఒక అప్రూవల్ ప్రకారమే ఈ ప్రక్రియ కొనసాగుతుంది. ఆన్లైన్ టెండర్ ప్రక్రియలో ఏదైతే కండిషన్స్ ఉంటాయో దానికి అనుగుణంగా అర్హులను ఎంపిక చేయడం జరుగుతుంది. ఈరోజు మొత్తం ఆరు టెండర్లు దాఖలు అయ్యాయి. టెండర్లు ఎవరికి ఖరారు అనే విషయం 15 రోజుల్లో తెలిసిపోతుంది. ఎందుకంటే ఈ టెండర్లను టెక్నికల్ కమిటీకి పంపించాలి. టెక్నికల్ కమిటీ అన్ని పరిశీలించిన తర్వాత స్క్రూటినీ ని చేసి అందులో అర్హులను గుర్తిస్తారు. వారికి మాత్రమే అవకాశం ఉంటుంది. ఇందులో ఒకరికి మాత్రమే కేటాయించడం వేరే వారిని కాదని చెప్పడం కుదరదు. ఆన్లైన్ టెండర్లు కాబట్టి ప్రతి ఒక్కరికి అవకాశం కల్పించడం జరుగుతుంది.

# ఇద్దరు పార్టీ వీడటం వల్ల బి ఆర్ ఎస్ కి నష్టం లేదు



*వైరా అక్టోబర్ 21 (ప్రభాత వార్త)*

వైరా లో తెలంగాణ రాష్ట్ర డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరిన బిఆర్ఎస్ పార్టీకి చెందిన ఇద్దరు నాయకులు పార్టీని వీడడం వల్ల పార్టీకి ఎటువంటి నష్టం ఏమీ లేదని. బిఆర్ఎస్ పార్టీ అంతా ఖాళీ అవుతుందని కాంగ్రెస్ పార్టీ చేసిన అసత్య ప్రచారాన్ని నాయకులు కార్యకర్తలు అభిమానులు ప్రజలు నమ్మరు అని బిఆర్ఎస్ పార్టీ వైరా పట్టణ అధ్యక్షులు మద్దెల రవి అన్నారు. వైరాలో జరిగిన పార్టీ నాయకులు కార్యకర్తలు సమీక్ష సమావేశంలో ఆయన మాట్లాడుతూ. కాంగ్రెస్ నాయకులు బిఆర్ఎస్ పార్టీ నుండి 500కు పైగా నాయకులు కార్యకర్తలు చేరుతున్నారంటూ సాక్షాత్తు ఉపముఖ్యమంత్రినే పక్కదారి పట్టించే ప్రయత్నం చేశారని. దీంతో భట్టి 500 మంది పార్టీలో చేరిక విషయంపై ప్రస్తారించారని ఆయన విమర్శించారు. బిఆర్ఎస్ పార్టీలో మున్సిపల్ వైస్ చైర్మన్ పదవి అనుభవించి. అధికారం కోసం పదవుల కోసం పార్టీ వీడిన వైరా మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ ముల్లపాటి సీతారాములు, అధికార దాహం పై ప్రజలకు అవగాహన ఉందని. తుది తీర్పు ప్రజలే చెబుతారన్నారు. కాంగ్రెస్ పార్టీలో ఒకరికొకరు కాంగ్రెస్ పార్టీలో వర్గాలు తన్నుకునే రోజులు తొందరలో ఉన్నాయన్నారు. త్వరలోనే వైరా ప్రజలు కల్లారా చూస్తారని ఆయన అన్నారు. బిఆర్ఎస్ పార్టీలోకి రావడానికి చాలామంది ఎదురుచూస్తున్నారని ఆ సమయం కూడా త్వరలోనే రాబోతుందని అన్నారు. ఇప్పటికే చాలామంది నేతలు బిఆర్ఎస్ గూటికి రావడానికి సిద్ధంగా ఉన్నారని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు కట్టా కృష్ణార్జున రావు, మాదినేని దుర్గాప్రసాద్, తడికమళ్ల నాగేశ్వరరావు, అప్పం సురేష్, బొగ్గుల శ్రీనివాస్ రెడ్డి, ఆదూరి ప్రేమ్ కుమార్, దొంతబోయిన గోపి, వల్లెపు రాము, బత్తుల లింగారావు, కారుకొండ బోసు, వాంకుడోతు వీరన్న, విలాసాగరం నరేష్, కొత్తపల్లి సురేష్, చాట్ల దానియేలు, దేవర పల్లి కాంతారావు, బండారు వాసు, మాచర్ల శంకర్, వేముల శివ, నందిగామ మనోహర్ నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

# మోక్షమార్గం..కార్తీక మాసం.ప్రీతి పాత్రమైన మాసం..కార్తీక మాసం..

*ఏన్కూరు,అక్టోబర్ 21, ప్రభాత వార్త*

:నా కార్తీక నమో మాస:న దేవం కేశవాత్పరం! నచవేద సమం శాస్త్రం న తీర్థం గంగా యాస్థమమ్ అని స్కంద పురాణాలలో కార్తీక మాస గురించి పేర్కొనబడింది. అంటే కార్తీకమాసానికి.. సమాన మైన మాసం లేదు..శ్రీ మహావిష్ణువుకు సమానమైన దేవు డు లేడు. వేదంతో సమానమైన శాస్త్రము లేదు. గంగతో సమానమైన తీర్థం లేదు అ ని అర్థం. కార్తీక మాసం..అనేది మోక్షానికి మార్గం చూపే పవిత్రమైన మాసం. ఈ మా సంలో శివ కేశవుల పూజలు..వన భోజనాలు..దీపారాధన వంటివి చేయడం ద్వా రా..అనంతమైన పుణ్యఫలాలను పొందవచ్చు అని నమ్మకం. మోక్ష మార్గం అంటే మోక్షానికి దారి తీసే మార్గం అని అర్థం. ఆధ్యాత్మికతకు పరమ పవిత్రమైన మాసం.. కార్తీకం. ఈ మాసంలో చేసే వ్రతాలతో పుణ్య సముపార్జన సులభం. ఈ మాసంలో స్నాన..దాన..జపాలు..పూజలు..ఉపవాసాలు..వ్రతాలు..దీపాలు వెలిగించడం ద్వా రా జన్మజన్మల పాపాలు ప్రక్షాళన జరిగి అనంతమైన పుణ్యాలు లభిస్తాయి. చాంద్ర మాన ప్రకారం కార్తీక మాసం ఎనిమిదవది..శరద్రుతువులో రెండవది



పూర్ణిమనాడు చంద్రుడు కృత్తికా నక్షత్రం సమీపంలో సంచరిస్తూ ఉండడంతో ఈ మాసానికి కార్తీక మాసం అని పేరు. కార్తీక మాసం.. శివకేశమయం..శివకేశవులకు ప్రీతిపాత్రమైన మాసం కార్తీక మాసం..భక్తకోటి యావత్తు..కఠినమైన నిష్టలతో..నెలరోజుల పాటు శివ కేశవులకు ప్రత్యేక పూజలు చేస్తారు. శివుడికి..విష్ణువులకు రుద్రాభిషేకాలు.. లక్ష బిల్వార్చనలు.. లక్ష కుంకుమార్చనలు..లలిత పారా యణాలు.. విష్ణు సహస్రనామాలను ప్రతిరోజు ఉదయం.. సాయంత్రం వేళలో భక్తులు పఠిస్తారు. కార్తీక పవిత్ర స్నానాలకు ప్రత్యేకం.. కార్తీక మాసంలో పవిత్ర నది స్నానాలకు ఎంతో ప్రత్యేకం ఉంది. విష్ణువు..ఆషాడ శుక్ల దశమి నాడు నిద్రలోకి వెళ్లి తిరిగి కార్తీక మాసంలో నిద్ర నుంచి లేస్తాడని పురాణాల లో ఉంది. దీంతో ఈ మాసంలో కాలవల్లో..బోరు బావుల్లో శ్రీ మహావిష్ణు కొలువై ఉం టాడని భక్తుల నమ్మకం. అందుకనే కార్తీక మాసంలో శివాలయంలో పూజలు చేసి.. ప్రాంగణంలో దీపాలు వెలిగించి పవిత్ర స్నానాలు చేస్తారు. కార్తీక మాసంలో ప్రత్యేక పూజలు..కార్తీక మాసంలో ముఖ్యంగా ఆలయాలలో ఉసిరి చెట్టు నీడన విష్ణుమూర్తిని..శివు డిని ధ్యానిస్తూ వనభోజనాలు చేస్తారు. తులసి కోట..ఉసిరి చెట్లను ప్రత్యేకంగా అ లంకరించి వాటి ముందు శంకు చక్రం ఆకారంలో ముగ్గులు వేసి నువ్వులను పోసి వాటిపై దీపాలను ఉంచి వెలిగిస్తారు. కొంతమంది ఉసిరికాయల్లో.. దోసకాయల్లో..గో ధుమ పిండిని దీపం ఆకృతిలో తయారుచేసి దీపాలు వెలిగిస్తారు. ఈ మాసంలో భ క్తులు శివ మాలలు.. అయ్యప్ప స్వామి మాలలు.. ఆంజనేయ స్వామి దీక్ష మాలలు ధరించి ప్రత్యేక పూజలు నిర్వహిస్తారు. ముస్తాబైన దేవాలయాలు.. ఏనుకూరు మండలంలోని ఆలయాలు కార్తీక మాసం సందర్భంగా ప్రత్యే కంగా ము స్తాబయ్యాయి. బురద రాఘవాపురం గ్రామంలోని శ్రీ కాశీ విశ్వేశ్వర స్వామి దేవాలయాలు.. ప్రత్యేక పూజలు నిర్వహించారు.

## చోరీ కు గురైన ద్విచక్ర వాహనం

*కల్లూరు, అక్టోబర్ 21, ప్రభాతవా*

క్తల్లూరు ఎన్ఎస్పి క్రాస్ రోడ్డు వద్ద సోమవారం రాత్రి సమయంలో టపాసుల దుకాణం వద్ద ఆపి టపాసులు కొనుగోని చేసుకునేందుకు లోపలికి వెళ్లి కొనుక్కొని వచ్చిన తర్వాత బండి దగ్గరకు వచ్చేసరికి బండి మాయమైపోయిందని ఈ విషయమై దొంగలు ఎత్తుకొని వెళ్లారని గ్రహించినట్లు బాధితుడు పేరువంచ గ్రామానికి చెందిన కీసర వంశీకృష్ణారెడ్డి తెలిపారు. ఈ విషయమై మంగళవారం పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసినట్లు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై హరిత తెలిపారు. ద్విచక్ర వాహనాలు రద్దీ ప్రాంతంలో పార్కింగ్ చేసేటప్పుడు పలు జాగ్రత్తలు పాటించి హ్యాండిల్ లాక్ చేసి గమనిస్తూ ఉండాలని గ్రామాల్లో, పట్టణంలో అనుమానాస్పద వ్యక్తులు తిరుగుతున్నట్లు గమనిస్తే తగు సమాచారం పోలీసులకు అందించాలని ఎస్సై ప్రజలను కోరారు. సమాచారాన్ని రహస్యంగా గోప్యంగా ఉంచుతామని తెలిపారు.



## నీళ్ళు ఇచ్చి రైతులను ఆదుకోవాలి



*తల్లాడ, అక్టోబర్ 21, ప్రభాతవార్త*

మండల పరిధిలోని తెలగవరం మైనర్ క్రింద వరి పంటలు పొట్ట దశలో ఉండగా సాగర్ కాలువలు చివరి భూములు అయిన రేజర్ల, అంజనాపురం గ్రామాలలో పొట్టదశలో ఉన్న వరి పొలాలు ఎండి పోతున్న నేపథ్యంలో మంగళవారం ఆ గ్రామ రైతులు తల్లాడ ఎన్ఎస్పి కార్యాలయం ముందు ధర్నాకు దిగారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం మండల కార్యదర్శి నల్ల మోతు మోహన్‌రావు, అయినాల రామలింగేశ్వరరావు, పులి కృష్ణయ్య, అను మోలు కృష్ణయ్య, సత్తెనపల్లి నరేష్, చల్లా నాగేశ్వరరావు, చందు, నరేష్, కోట సుందర్‌రావు, ఏకుపాటి హనుమంతరావు, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

## మల్లవరం గ్రామపంచాయితీని తనిఖీ చేసిన డిపిఓ

*తల్లాడ, అక్టోబర్ 21, ప్రభాతవార్త*

మండల పరిధిలోని మల్లవరం గ్రామపంచాయితీని మంగళవారం జిల్లా పంచాయితీ అధికారి ఆర్ఎస్పి లత తనిఖీ చేశారు. తనిఖీలో భాగంగా గ్రామపంచాయితీ రికార్డు, నర్సరీ, సెగ్రిగేషన్ షెడ్, వైకంఠధామంలను పరిశీలించార. ఇంటి పన్నుల వసూళ్ళు, పారిశుద్ధ్యం గురించి కార్యదర్శికి తగు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ సురేష్‌బాబు, పంచాయతీ కార్యదర్శి సిద్దిఖ్ మియా, గ్రామ పంచాయితీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# నేరాలు-దారుణాలు

## ఇసుక అక్రమ రవాణపై కేసు నమోదు

*పెనుబల్లి, అక్టోబర్ 21, ప్రభాతవా*

స్తోమవారం ఉదయం వి.ఎం.బంజర్ రింగ్ సెంటర్లో వాహనాలు తనిఖీ చేస్తుండగా ఇసుక లోడుతో వెళుతున్న లారీకొనుగోన్నామని, అందులో అనుమతులు లేకుండా ఇసుక అక్రమ రవాణా చేస్తున్నట్లు గుర్తించి, డ్రైవర్ పైన కేసు నమోదు చేసి, దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై కె. వెంకటేష్ తెలిపారు.

## పేకాట స్థావరంపై పోలీసుల దాడి

*పెనుబల్లి, అక్టోబర్ 21, ప్రభాతవా*

మ్తండల పరిధిలోని బయ్యన్నగూడెం గ్రామంలో ఒక పాడుబడ్డ ఇంట్లో పేకాట ఆడుతున్నారనే సమాచారం రావడంతో వి.ఎం.బంజర్ ఎస్సై కె. వెంకటేష్ తన సిబ్బందితో వెళ్ళి మంగళవారం దాడి చేయగా పేకాట ఆడుతున్న తొమ్మిది మందిని అదుపులోకి తీసుకుని వారి వద్ద నుండి రూ. 3 వేల నగదును స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేసినట్లు ఎస్సై కె. వెంకటేష్ తెలిపారు.

## గుండెపోటుతో కాంగ్రెస్ కార్యకర్త మృతి

*కారేపల్లి అక్టోబర్ 21 ప్రభాతవార్త*

సింగరేణి మండలం మాణిక్యారం గ్రామపంచాయతీ రూప్లా తండాకు చెందిన కాంగ్రెస్ కార్యకర్త భూక్యా శంకర్ (64) గుండెపోటుతో సోమవారం మృతి చెందారు. కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం శంకర్ సోమవారం ఉదయం ఛాతిలో నొప్పిగా ఉందని తెలపడంతో కుటుంబ సభ్యులు హుటాహుటిన ఖమ్మం ఆసుపత్రికి తీసుకెళ్లారు. ఖమ్మం ఆసుపత్రిలో పరిశీలించిన వైద్యులు గుండె కవాటాలు మూసుకుపోయాయని తెలిపారు అన్నారు. చికిత్స చేస్తుండగా గుండెపోటు రావడంతో వైద్యులు సిపిఆర్ చేసినా ఫలితం లేకుండా పోయిందని తెలిపారు. మృతునికి భార్యతో పాటు వివాహితులైన ఇద్దరు కుమారులు, ఒక కుమార్తె ఉన్నారు. కాగా పలు పార్టీలకు చెందిన నాయకులు, గ్రామస్తులు శంకర్ పార్థివ దేహాన్ని సందర్శించి, నివాళులర్పించి, కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు.

## రోడ్డు ప్రమాదంలో ఇద్దరు యువకులకు తీవ్ర గాయాలు

*బూర్గంపహాడ్, అక్టోబర్ 22 ,ప్రభాత వార్త:*



బూర్గంపహాడ్ మండల కేంద్రంలోని గౌతమిపురం వద్ద సోమవారం రాత్రి సమయంలో ద్విచక్ర వాహనంపై వెళ్తున్న ఓ యువకుడు రోడ్డు దాటుతున్న యువకుడిని ఢీకొనగా ఇద్దరు యువకులకు తీవ్రగాయాలయ్యాయి. ఈ ఘటనకు సంబంధించి స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం దీపావళి రోజున టపాసులు కాల్చి పండగ సంతోషంతో గౌతమి పురం గ్రామానికి చెందిన కొప్పుల జయ శేఖర్ (సిజ్జు )తన ద్విచక్ర వాహనంపై సెంటర్ కి వస్తున్న క్రమంలో పక్కనే కాలుస్తున్న బాణసంచా పొగలో రోడ్డు దాటుతున్న మరో యువకుడు రవి ను ఒక్కసారిగా ఢీకొనగా ఇద్దరికీ తీవ్ర గాయాలయ్యాయి. తక్షణమే స్పందించిన స్థానికులు స్థానిక ప్రభుత్వ వైద్యశాలకు తరలించగా అక్కడ ప్రధమ చికిత్స అందించి భద్రాచలం ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. ఇద్దరి పరిస్థితి విషమించిందని తెలపడంతో ఖమ్మం ఓ ప్రైవేటు వైద్యశాలకు తరలించారని తెలిపారు. ఈ సంఘటనాలో గాయపడిన ఇద్దరు యువకులు ఒకే గ్రామానికి చెందినవారు కావడంతో ఎవరూ పోలీసులకు ఫిర్యాదు చేయలేదని తెలుస్తోంది.

## ఆపరేషన్ కు సాయం అందించండి

బూర్గంపహాడ్ గ్రామానికి చెందిన కొప్పుల సిజ్జు అనే యువకుడు సోమవారం దీపావళి రోజు రోడ్డు ప్రమాదంలో గాయాల పాలయ్యాడు. ఈ ప్రమాదంలో తలకు బలమైన గాయం కావడంతో తలకు ఆపరేషన్ నిమిత్తం 350000/ రూపాయలు హాస్పిటల్ లో ఖర్చు అవుతుందని డాక్టర్లు తెలిపారు. నిరుపేద కుటుంబానికి చెందిన సిజ్జు కుటుంబ సభ్యులు దిక్కుతోచని స్థితిలో సాయం కోసం ఎదురుచూస్తున్నారు. యువకుడు ప్రాణం నిలబడడం కోసం ఎవరికీ తోచిన సహాయం అందించాలని ఫోన్ పే నంబర్ :7893867441. కుటుంబ సభ్యులు ,మిత్రులు సోషల్ మీడియా వేదిక ద్వారా వేడుకుంటున్నారు.

## మహిళ పంచాయతీ కార్మికులకు వస్త్రాలు వితరణ

భద్రాచలం టౌన్ ప్రభాతవార్త :




శ్రీశ్రీశ్రీ త్రిదండి చిన జీయర్ స్వామి వారి 69 వ తిరు నక్షత్రం శుభ సందర్భంగా శ్రీశ్రీశ్రీ జీయర్ మఠం,వికాస తరంగిణి, శ్రీ భగవద్రామానుజ సేవా సమితి మరియు భద్రాచలం లయన్స్ క్లబ్ సంయుక్త ఆధ్వర్యంలో శ్రీశ్రీశ్రీ రామానుజ స్వామి వారి విగ్రహం వద్ద పూజాకార్యక్రమం నిర్వహించి ఊరేగింపుగా శ్రీ జీయర్ మఠం చేరుకున్నారు. అనంతరం జీయర్ మఠం లో భద్రాచలం శాసన సభ్యులు డాక్టర్ తెల్లం వెంకట్రావు ముఖ్య అతిథి గా భద్రాచలం గ్రామ పంచాయతీ మహిళా పారిశుద్ధ కార్మికులకు వస్త్రాలు బహుకరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎం ఎల్ ఏ మాట్లాడుతూ తన చిన్న తనం లోనే స్వగ్రామం శ్రీరామగిరి స్వామి వారు వచ్చిన సందర్భంగా, తన ఆరోగ్యం బాగాలేని సందర్భం లో ముచ్చింతల్ లో స్వామి ఆశీస్సులు తీసుకొన్నట్లు తెలియజేశారు. శ్రీ జీయర్ మఠం, వికాస తరంగిణి, జీయర్ ఎడ్యుకేషనల్ ట్రస్ట్ ద్వారా స్వామి వారు చేస్తున్న సేవలు కొనియాడి, స్వామి వారికి జన్మదినోత్స శుభాకాంక్షలు తెలియజేసారు. ఈ కార్యక్రమం లో భద్రాచలం శ్రీ సీతారామచంద్ర స్వామి వారి దేవస్థానం అధర్వణ వేదం పండితులు గుదిమెళ్ల మురళీకృష్ణమాచార్యులు, పంచాయితీ కార్యనిర్వహణాధికారి శ్రీనివాసరావు, సీతారామచంద్రస్వామి వారి దేవస్థానం స్థానాచార్యులు స్థలసాయి,ఐటీసీ పీస్ పిడి గుత్తేదారుల సంఘం అధ్యక్షులు పాకాల దుర్గాప్రసాద్, పట్టణ ప్రముఖులు బి.హర్నిశ్చంద్రనాయక్, యోగి సూర్యనారాయణ ప్రసంగించారు. ఈ కార్యక్రమానికి తాళ్లపూడి రాము అధ్యక్షత వహించగా శ్రీ జీయర్ మఠం అధ్యక్షులు గట్టు వెంకటాచార్య, చారుగుళ్ల శ్రీనివాస్, గుడికందుల నాగేశ్వరరావు, చిట్టే లలిత,సీతామహాలక్ష్మి ౖ,లయన్స్ క్లబ్ ప్రధాన కార్యదర్శి సిద్దారెడ్డి,భీమవరపు వెంకటరెడ్డి, పరిమి సోమశేఖర్,చారి, పామరాజు తిరుమల రావు,గాదె మాధవరెడ్డి, శ్రీమాన్ హరి మరియు అధిక సంఖ్యలో వికాస తరంగిణి మహిళా శ్రేణులు మహిళా పారిశుధ్య కార్మికులు

# అక్టోబర్ 24న భారత్ బంద్‌ను విజయవంతం చెయ్యండి

**- మావోయిస్టు పార్టీ కేంద్ర కమిటి అధికార ప్రతినిధి అభయ్**

చర్ల, అక్టోబర్ 20 ( ప్రభాతవార్త ):

కార్పొరేట్ శక్తుల ప్రయోజనాల కొరకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కగార్ యుద్ధాన్ని కొనసాగిస్తూ తమ పార్టీ కేంద్ర, రాష్ట్ర కమిటీ సభ్యులను, కార్యకర్తలను హత్య చేయడాన్ని వ్యతిరేకిస్తూ అక్టోబర్ 18 నుండి 23వ తేదీ వరకు నిరసన వారోత్సవాన్ని పాటించి 24వ తేదీన దేశవ్యాప్తంగా బంద్ పాటించి విజయవంతం చేయాలని మావోయిస్టు పార్టీ కేంద్ర అధికార ప్రతినిధి అభయ్ పత్రికలకు విడుదల చేసిన లేఖలో కోరారు. నారాయణపూర్ జిల్లాలోని మాడ్, బీజపూర్ జిల్లాలోని నేషనల్ పార్క్, కర్రెగుట్టలు, సుక్మా, ఒడిశాలోని పశ్చిమ సింగ్ భూమ్ జిల్లాలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఐదు నెలల పాటు కగార్ యుద్ధాన్ని నిలిపివేయాలి డిమాండ్ చేస్తూ దేశవ్యాప్తంగా ప్రజా ఉద్యమాన్ని నిర్వహించాలని పిలుపునిచ్చారు. సెప్టెంబర్ 11వ తేదీన గరియబంద్ జిల్లాలోని బాలుడిగ్గ్ అటవీప్రాంత న్ని చుట్టుముట్టి దాడిని నిర్వహించి పార్టీ కేంద్ర కమిటీ సభ్యుడు మొడెం బాలకృష్ణ అలియాస్ మనోజ్, ఒరిస్సా రాష్ట్ర కమిటీ సభ్యుడు విజయ్ ఆలియాస్ చంద్రహాస్ లతోపాటు మరో పది మందిని హత్య చేశారని తెలిపారు. సెప్టెంబర్ 11 20 మధ్యన కేంద్రం ఛత్తీస్ ఘడ్ రాష్ట్ర ప్రభుత్వం తమ పార్టీ కేంద్ర కమిటీ సభ్యుడు కడారి సత్యనారాయణరెడ్డి అలియాస్ కోస, కట్టా రామచంద్ర రెడ్డి అలియాస్ రాజులను రాయపూర్, బిలాస్ పూర్ పట్టణాలలో అరెస్ట్ చేసి చిత్రహింసలకు గురిచేసి సెప్టెంబర్ 24 నారాయణ్ పూర్ జిల్లా మాడ్ అడవులలో హతమార్చారని తెలిపారు. కోస రాజు ఇద్దరినీ ఛత్తీస్ఘడ్ రాష్ట్రంలో ఉద్యమ నిర్మాణం కోసం నిరాయుదుగా పట్టణాల్లో ఉండి పనిచేస్తున్న వారిని అరెస్టు చేసి కోర్టులో ప్రవేశ పెట్టకుండా నిరాయుధులను చేసి బూటకపు ఎన్కౌంటర్లో హత్య చేశారని ఆరోపించారు. సెప్టెంబర్ 12వ తేదీన దండకారణ్య స్పెషల్ జీనల్ కమిటీ సభ్యుడు విజయ్ ఆర్ కె వి డివిజనల్ కమిటీ కార్యదర్శి లోకేష్ లను నిరాయుదులుగా పట్టుకొని బూటకపు ఎన్ కౌంటర్ లో హతమార్చారన్నారు. ఝార్ఖండ్ రాష్ట్రంలోని ఝార్ఖండ్ ముక్తి మోర్చ ప్రభుత్వం, కేంద్ర ప్రభుత్వం కలిసి హజారీబాద్ జిల్లాలో 14వ తేదీన కేంద్ర కమిటీ సభ్యుడు అనూస్ అలియాస్ సహదేవ్ స్వరణ్, తూర్పు బీహార్ ఈశాన్య ఝార్ఖండ్ స్పెషల్ ఏరియా


భారత కమ్యూనిస్టు పార్టీ (మావోయిస్టు)
కేంద్ర కమిటీ

కమిటీ సభ్యుడు రఘునాథ్ హేంబ్రంతోపాటు మరో ఇద్దరిని హత్య చేశారని తెలిపారు. ఈ హత్యలకు వ్యతిరేకంగా నిరసన వారాన్ని దేశవ్యాప్త బందును పాటించాలని పిలుపునిచ్చారు. ఆపరేషన్ కగార్ పేరుతో గత 22 నెలలలో దేశవ్యాప్తంగా 700 మందికిపైగా విప్లవకారులను ప్రభుత్వాలు ఎన్కౌంటర్ల పేరుతో హతమార్చారని వెల్లడించారు. మిగిలిన కేంద్ర కమిటీ సభ్యులను వివిధ రాష్ట్రాల్లో విప్లవ ఉద్యమానికి నాయకత్వం వస్తున్న రాష్ట్ర కమిటీ సభ్యులను పి ఎల్ జి ఏ సైన్యాన్ని మార్చి 31 2026 నాటికి నిర్మూలిస్తామని దేశ ప్రధానమంత్రి, కేంద్ర హోం మంత్రి, బిజెపి పాలిత ముఖ్యమంత్రులు, రాష్ట్ర హోం మంత్రులు పదేపదే బహిరంగంగా బెదిరింపు ప్రకటనలు చేస్తున్నారన్నారు. ఈ దేశంలోని దోపిడీ వర్గాలు రాసుకున్న రాజ్యాంగాన్ని సైతం ఉల్లంఘిస్తున్నారని విమర్శించారు. ఆర్ఎస్ఎస్ బిజెపి ప్రభుత్వ విధానాలను వ్యతిరేకిస్తున్న వారిపై అర్బన్ నక్సల్స్ ముద్ర వేసి అంతం చేసే ఫాసిస్ట్ చర్యలకు పాల్పడుతున్నారని ఆరోపించారు. ఖజరహో దేవాలయంలో ధ్వంసమైన విష్ణు విగ్రహాన్ని పునరుద్ధరించాలని వేసిన పిటిషన్ పై అక్టోబర్ 6వ తేదీన సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ బీ అర్ గవాయ్ చేసిన వ్యాఖ్యలకు నిరసన తెలియజేస్తున్నానే పేరుతో హిందుత్వ భావజాల న్యాయవాది ఒకరు ఆయనపై బూటుని విసిరాడని పేర్కొన్నారు. హర్యానాలోని హింధూ ఫాసిస్టు ప్రభుత్వం పోలీసు ఉన్నతాధికారులను వేధిస్తోందని, ఈ వేధింపులను తట్టుకోలేక ఆ రాష్ట్రంలో అదనపు డీజీపీ పూరన్ కుమార్ ఆత్మహత్య చేసుకున్నాడని తెలిపారు. ఈ రెండు ఘటనలు రానున్న రోజుల్లో దళితులు, ఆదివాసీలు వెనకబడిన తరగతులకు చెందిన ఉద్యోగులపై, ఉన్నత అధికారులపై హిందుత్వం మతోన్మాదులవాదులు దాడులు చేస్తారనే దానికి సంకేతమని వెల్లడించారు.

## విస్తృతంగా పోలీసుల తనిఖీలు

దుమ్ముగూడెం ప్రభాతవార్త:

దుమ్ముగూడెం మండలంలోని వివిధ గ్రామాల ప్రధాన కూడలీల వద్ద దుమ్ముగూడెం సీఐ పి.వెంకటప్పయ్య ఆధ్వర్యంలో మంగళవారం పోలీసులు విస్తృతంగా వాహన తనిఖీలు చేపట్టారు. మావోయిస్టులు ఈనెల 18 నుండి 23 వరకు నిరసన వారోత్సవలు, 24వ తేదీన దేశ వ్యాప్త బంద్‌కు పిలుపునిచ్చిన నేపథ్యంలో పోలీసులు విస్తృత్తంగా వాహన తనిఖీలు చేపట్టారు. మండలంలో ఎటువంటి అవాంఛనీయ సంఘనలు చోటు చేసుకోకుండా ముందు జాగ్రత్త చర్యల్లో భాగంగా ఈ వాహన తనిఖీలు చేపట్టారు. మండల పరిధిలో పెద్దనల్లబెల్లి, పెద్దబండిరేవు, సీతానగరం తదితర గ్రామాల వద్ద వాహనాలను తనిఖీలు నిర్వహించి, అనుమానితులను



పోలీసులు ప్రశ్నిస్తున్నారు. అలాగే ఛత్తీస్గఢ్ రాష్ట్రం నుండి వచ్చే వారిని క్షుణ్ణంగా తనిఖీలు నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమంలో దుమ్ముగూడెం పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## ర్రాష్టస్థాయిలో ప్రతిభ చాటిన ఏకలవ్య విద్యార్థినీ

దుమ్ముగూడెం ప్రభాతవార్త:

దుమ్ముగూడెం మండలంలోని ఏకలవ్య రెసిడెన్షియల్ పాఠశాలలో ఇంటర్ ఫస్ట్ ఇయర్ చదువుతున్న ఎం.కీర్తన కల్చరల్ ఫెస్టివల్ కాంపిటేషన్‌లో రాష్ట్రస్థాయిలో తన ప్రతిభను చాటి మొదటి స్థానని కైవసం చేసుకుంది. ఈనెల 17,18 తేదీలలో రాష్ట్ర



స్థాయిలో జరిగిన కల్చరల్ ఫెస్టివల్ పోటీలలో లోకల్ క్రాఫ్ట్స్ విభాగంలో అత్య అద్భుతమైన ప్రతిభను కనబర్చి రాష్ట్ర స్థాయిలో మొదటి బహుమతిని సాధించింది. ఈ సందర్భంగా ఏకలవ్య పాఠశాల ప్రిన్సిపాల్ విజేయందర్ సింగ్, వైస్ ప్రిన్సిపాల్ నీరాజ్ యాదవ్, ఆర్ట్ టీచర్ విజయ్, ఉపాధ్యాయ బృందం విద్యార్థినీ అభినందించారు. విద్యార్థులంతా కృషి పట్టుదల, నిబద్ధతతో ఉపాధ్యాయ సూచనలను అనుసరించి, సాధన చేసినట్లయితే విజయలు సాధించవచ్చని ఈ సందర్భంగా వారు తెలిపారు. భవిష్యత్‌లో జాతీయ స్థాయిలో దుమ్ముగూడెం ఏకలవ్య పాఠశాల పేరును నిలబెట్టలని ఈ సందర్భంగా కీర్తనను ప్రోత్సహించారు.




## వైద్య నిమిత్తం ఐటిడిఏ రిలీఫ్ ఫండ్ చెక్కు అందజేత

భద్రాచలం ప్రభాతవార్త :



కళాశాలలో చదువుతోపాటు ప్రతిరోజు క్రీడలలో సాధన చేసే సమయంలో లాంగ్ జంప్ చేస్తుండగా ప్రమాదవశాత్తు కాలు విరిగిపోయిన వెలకం సంతోష్ కు వైద్యం చేయించుకోవడానికి ఐటీడీఏ రిలీఫ్ ఫండ్ నుంచి ఆర్థిక సహాయం అందించడం జరిగిందని ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ అన్నారు. మంగళవారం తన ఛాంబర్ లో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, దమ్మపేట మండలం, ఆర్లపెంట గ్రామంకు చెందిన వెలకం సంతోష్ గిరిజన సంక్షేమ గురుకుల కళాశాల గుండాలలో సీఈసీ రెండవ సంవత్సరం చదువుతున్నాడని, ప్రతిరోజు క్రీడల పీరియడ్లో లాంగ్ జంపింగ్ సాధన చేయుచుండగా అనుకోకుండా ప్రమాదవశత్తు కాలు విరిగిపోవడం జరిగిందని ఆయన అన్నారు.ఆ బాలుడి తల్లిదండ్రులు నాగరాజు, కుమారి కూలి పనులు చేసుకుంటూ కుమారుడిని గురుకులంలో చదివిస్తున్నామని తమవద్ద ఆర్థిక స్తోమత లేదని వైద్య ఖర్చుల కొరకు సహాయం అందించాలని అర్జీ పెట్టుకోగా, ఐటీడీఏ రిలీఫ్ ఫండ్ నుంచి 25 వేల రూపాయల చెక్కును ఆ బాలుడి తల్లిదండ్రులకు అందించి సరియైన వైద్యం చేయించాలని తెలుపుతూ, సీఈసీ గ్రూప్ చదివిన విద్యార్థులు బాగా చదివి గ్రూప్ వన్, గ్రూప్ టూ, గ్రూప్ త్రీ కోచింగ్ తీసుకొని పరీక్షలు బాగా రాసి మంచి ర్యాంకు సాధించి ఉద్యోగాలు సంపాదించుకొని జీవనోపాధి పెంపొందించుకొని, జీవితంలో స్థిరపడాలని విద్యార్థికి సూచించారు. ఈ కార్యక్రమంలో ఏవో సున్నం రాంబాబు, ఆర్ సి ఓ గురుకులం అరుణకుమారి, విద్యార్థి తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## ఆంధ్ర సరిహద్దులో అక్రమ ఇసుక రవాణా చేస్తే కఠిన చర్యలు

**- కుక్కునూరు తాసిల్దార్ రమేష్ బాబు, ఎస్ఐ రాజారెడ్డి**

బూర్గంపహాడ్ ,అక్టోబర్ 22, ప్రభాతవార్త:




తెలంగాణ ఆంధ్ర సరిహద్దు ప్రాంతమైన పూర్తిగా ఆంధ్రాలో ఉన్న కిన్నెరసాని పరివాహక ప్రాంతంలో అక్రమ ఇసుక రవాణా చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని కుక్కునూరు తాసిల్దార్ రమేష్ బాబు ఎస్సై రాజారెడ్డి లు హెచ్చరించారు. మండల కేంద్రంలోని స్థానిక ప్రెస్ క్లబ్ లో మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ తెలంగాణ బూర్గంపహాడ్ నుంచి పదుల సంఖ్యలో ట్రాక్టర్లు లారీలతో ఆంధ్ర ప్రాంతం నుండి అక్రమంగా ఇసుకను తరలిస్తున్నారని తమ దృష్టికి వచ్చిందని తెలియజేశారు. అక్రమార్కులు ఎంతటి వారినైనా వదిలిపెట్టేది లేదని 24/7 రెవెన్యూ పోలీస్ నిఘా ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. అక్రమంగా ఇసుక రవాణా చేస్తున్న వారి సమాచారం తమ దృష్టికి తేవాలని కోరారు.

## ప్రభుత్వ స్థాలల కబ్జపై చర్యలు చేపట్టాలి

**దుమ్ముగూడెం ప్రభాతవార్త:**మండల పరిధిలోని లక్ష్మీనగరం గ్రామంలో



ఉన్న ప్రభుత్వ స్థాలల కబ్జపై అధికారులు చర్యలు చేపట్టాలని ఏఎస్పీ జిల్లా జాయింట్ కార్యదర్శి సొండెం మల్లు దొర అధికారులు డిమాండ్ చేశారు. 170 చట్టాన్ని అమలు చేసి ప్రభుత్వ భూములను కబ్జ కాకుండా చర్యలు చేపట్టాలని అన్నారు.

## రవాణా శాఖ సిబ్బంది ఆస్తులపై విచారణ చేపట్టాలి

**- జేబీపీ స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ యెర్రా కామేష్**

**కొత్తగూడెం టౌన్, అక్టోబర్ 21 ప్రభాతవార్త:**

రవాణా శాఖలో జరుగుతున్న అవినీతిపై ఉన్నతస్థాయి కమిటీ వేసి విచారణ జరిపించాలని జైభీమ్ రావ్ భారత్ పార్టీ (జేబీపీ) స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ యెర్రా కామేష్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం పార్టీ కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ... రవాణా శాఖలో బస్సులు, లారీలు, ఫిట్ నెస్ సర్టిఫికెట్, లైసెన్స్ లు కొత్త వాహనాల రిజిస్ట్రేషన్ లు ఇలా ప్రతి పనికి అదనపు వసూళ్లకు పాల్పడుతున్నారని, దీనికోసం ప్రత్యేక ప్రైవేటు వ్యవస్థను ఏర్పాటు చేసుకొని మరి ఇష్టారీతిన వసూళ్లకు పాల్పడుతున్నారని ఆరోపించారు. కొత్త వాహనాల రిజిస్ట్రేషన్ అయిన తర్వాత డీలర్లు, ఏజెంట్లు వాసులు చేసి అధికారులకు డబ్బులు ముట్ట చెబుతారని, చెక్ పోస్ట్ ల వద్ద ఇసుక లారీలు, ట్రాక్టర్ లు కాసుల వర్షం కురిపిస్తున్నాయని, ఓవర్ లోడుతో వెళ్ళే వాహనాలకు రేట్ ఫిక్స్ చేసుకొని దందా కొనసాగిస్తున్నారని, నియోజకవర్గంలో నాయకులు చెప్పినట్టు ఇసుక లారీలకు, ట్రాక్టర్ లకు, స్కూల్ బస్సులకు రాయితీలు ఇస్తున్నారనేది బహిరంగ



రహస్యమన్నారు. ప్రతి ఏటా స్కూల్ బస్సుల ఫిట్ నెస్ సర్టిఫికెట్ జారీ విషయంలో లక్షల రూపాయలు చేతులు మారుతున్నాయని, కొత్త వాహనాల రిజిస్ట్రేషన్ అయిన తర్వాత డీలర్లు, ఏజెంట్లు డబ్బులు వాసులు చేసి అధికారులకు ముట్ట చెబుతారని, పిర్యాదులు వచ్చినప్పుడు అధికారులు తూతూ మంత్రంగా చెక్ పోస్ట్ లపై దాడులు చేసి చేతులు దులుపుకోవడం కాకుండా వీరి వెనుక ఉన్న సూత్రధారులపై కూడా చర్యలు తీసుకోవాలన్నారు. రవాణా శాఖలోని అవినీతి తిమింగలాలు బయటకు రావాలంటే కిందిస్థాయి సిబ్బంది నుండి జిల్లా స్థాయి అధికారుల వరకు వారి ఆస్తులపై, వారి బినామీల ఆస్తులపై విజిలెన్స్ అండ్ ఎన్ఫోర్స్మెంట్ అధికారులతో విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బన్నీ, వినయ్, మురళి, కిషన్ తదితరులు పాల్గొన్నారు.

## స్మశానవాటిక సమస్య పరిష్కారం కోసం ఏకమైన గ్రామ పెద్దలు..

**- నర్సాపురంలో ప్రత్యేక సమావేశం, వైరా ఎమ్మెల్యేకు వినతి**

**- సమస్య పరిష్కారానికి హామీ ఇచ్చిన ఎమ్మెల్యే**

**జూలూరుపాడు, ప్రభాతవార్త, అక్టోబర్ 21:**



మండల పరిధిలోని పడమటి నర్సాపురం గ్రామంలో ఇటీవల కొద్ది రోజుల క్రితం జరిగిన ఓ విషాద సంఘటన ఆ గ్రామంలోని గ్రామస్తులను అందరినీ ఏకం చేసింది. పడమట నరసాపురం గ్రామానికి చెందిన ఓ మహిళ కన్నుమూసింది. ఆమె అంతిమ కార్యక్రమాలు నిర్వహించే విషయం మానవతకు మచ్చ తెచ్చే విధంగా మారింది. దీనికి కారణం గత ప్రభుత్వ హయాంలో గోపాలకుంట చెరువు శిఖం భూమిలో వైకుంఠధామం నిర్మాణం చేపట్టడమే కారణమైంది. చెరువు లోతట్టులో నిర్మాణం జరపడంతో



వర్షాకాలం చుట్టూ నీళ్లు, ముళ్ళ చెట్లతో దారి కూడా లేకుండా పోయింది. దీంతో గ్రామ సమీపంలోని గుట్ట పక్కన ఉన్న ప్రభుత్వ భూమిలో భౌతికకాయానికి అంతిమకార్యాలు నిర్వహించేందుకు ఏర్పాటు చేసుకున్నారు. పక్కనే వ్యవసాయ భూములు ఉన్న కొంతమంది అభ్యంతరం తెలిపారు. తప్పని పరిస్థితుల్లో కార్యక్రమాల నిర్వహణకు అన్ని ఏర్పాట్లు చేసుకున్నాక మళ్లీ వేరే ప్రాంతంలో చేసుకోవాల్సి వచ్చింది. ఈ విషయం గ్రామంలో పెద్ద చర్చనీయాంశమైంది. గోపాలకుంట చెరువు ప్రాంతంలో నిర్మించిన వైకుంఠధామం నిరుపయోగంగా మారినందున, స్మశానవాటికు ప్రత్యేక స్థలాన్ని కేటాయించుకోవాలని నిర్ణయించారు. ఈ మేరకు మంగళవారం గ్రామపంచాయతీ కార్యాలయంలో గ్రామ పెద్దలు అందరూ ఏకమై కలిసి కూర్చొని మాట్లాడారు. అనంతరం వైరా క్యాంపు కార్యాలయంలో వైరా నియోజకవర్గ శాసనసభ్యులు మాలోతు రాందాస్ నాయక్ ను కలిసి స్మశానవాటిక నిర్మాణానికి స్థలాన్ని కేటాయించాలని వినతిపత్రం అందజేశారు. తక్షణమే స్పందించిన ఎమ్మెల్యే జూలూరుపాడు తహసిల్దార్ శ్రీనివాస్ తో మాట్లాడి వీలైనంత త్వరగా చర్యలు తీసుకొని సమస్య పరిష్కరించాలని ఆదేశించారు.

## శ్రీనగర్‌లో ఉచిత కంటి పరీక్ష శిబిరం

**కొత్తగూడెం అక్టోబర్ 21, ప్రభాతవార్త:**

శ్రీనగర్ గ్రామపంచాయతీ పరిధిలో లయన్స్ క్లబ్ ఆఫ్ కొత్తగూడెం, వికాస్ తరంగణి ఆధ్వర్యంలో ఈ నెల 22వ తేదీ జరిగే ఉచిత కంటి పరీక్ష శిబిరం ప్రదేశాన్ని పరిశీలించిన సీనియర్ లయన్స్ క్లబ్, కొత్తగూడెం క్లబ్ కార్యదర్శి కోనేరు పూర్ణ చందర్ రావు మరియు లయన్స్ క్లబ్ ఆఫ్ కొత్తగూడెం అధ్యక్షులు లగడపాటి రమేష్‌చంద్. శ్రీనగర్ కాలనీ ఐదవ వీధిలోని గ్రామపంచాయతీ కార్యాలయం ఎదుట గ్రౌండ్‌లో అక్టోబర్ 22నా తేదీ ఉదయం 9 గంటల నుంచి శిబిరం ప్రారంభమవుతుందని తెలిపారు. ఈ శిబిరాన్ని శరత్ మాక్సి విజన్ కంటి ఆసుపత్రి, ఖమ్మం నిర్వహించనుంది. గ్రామ ప్రజల ఆరోగ్యం దృష్ట్యా ప్రతీ ఒక్కరూ ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని ఆయన సూచించారు. ఆరోగ్యశ్రీ, ఈహెచ్ఎస్, సింగరేణి, ప్రభుత్వ ఉద్యోగులు, పెన్షన్‌దారులు, ప్రైవేట్ హెల్త్ ఇన్సూరెన్స్ పాలసీల కింద ఉన్నవారి కోసం క్యాష్‌లెస్ క్యాటరాక్ట్ ఆపరేషన్ సౌకర్యం అందుబాటులో ఉంటుందని తెలిపారు. శిబిరానికి హాజరయ్యే ప్రతి కుటుంబానికీ రూ. 2,000 విలువైన ఉచిత ఫ్యామిలీ ప్రివిలేజ్ కూపన్



అందజేయబడనున్నట్లు రమేష్‌చంద్ పేర్కొన్నారు. మరిన్ని వివరాలకు 98856 30479, 72878 45001 నంబర్లను సంప్రదించాలని సూచించారు. (అందరూ ఆహ్వానితులే). ఈ కార్యక్రమంలో చిట్టిబాబు శ్రీశైలం జయకుమార్, బాలునాయక్, కలవల చంద్రశేఖర్ మండల ప్రభుత్వ వైద్యాధికారి సిబ్బంది, వికాస తరంగిణి చీఫ్ కోఆర్డినేటర్, రమాదేవి సభ్యులు వెంకటేశ్వర సాబు, తదితరులు పాల్గొన్నారు

## పదవ ఇంటర్ డిస్ట్రిక్ట్ రోడ్ సైక్లింగ్ ఛాంపియన్షిప్ 2025 ఎంపికలు

**కొత్తగూడెం టౌన్, అక్టోబర్ 21 ప్రభాతవార్త:**

తెలంగాణ సైక్లింగ్ అసోసియేషన్ ఆధ్వర్యంలో పదవ ఇంటర్ డిస్ట్రిక్ట్ రోడ్ సైక్లింగ్ ఛాంపియన్షిప్ 2025 నిర్వహించడం జరుగుతున్నది. ఒడిస్సా సైక్లింగ్ అసోసియేషన్ సారద్యంలో డిసెంబర్ 2 నుండి 6 వరకు సంభాల్పూర్, ఒడిస్సా నందు 30 వ సీనియర్, జూనియర్, సబ్ జూనియర్ నేషనల్ సైక్లింగ్ ఛాంపియన్షిప్ నిర్వహించడం జరుగుతుంది. దానిలో భాగంగా నవంబర్ 4, 5 తేదీల్లో రంగారెడ్డి డిస్ట్రిక్ట్ సైక్లింగ్ అసోసియేషన్ ఆధ్వర్యంలో లో నిర్వహించే ఈ సైక్లింగ్ పోటీలకు కొత్తగూడెం ప్రగతి మైదానం (మున్సిపల్ గ్రౌండ్) నందు సెలక్షన్ ట్రైల్స్ నిర్వహించడం జరుగుతున్నది కావున ఆసక్తి గల జిల్లా సైక్లింగ్ క్రీడాకారులు పాల్గొనాలని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సైక్లింగ్ అసోసియేషన్ కార్యదర్శి వి. వి. జి. కృష్ణ ఈ ప్రకటన ద్వారా తెలియజేయడం జరుగుతున్నది. మరిన్ని వివరాలకు 9849148647, 8978900947 సంప్రదించాలని కోరారు.




**చుంచుపల్లి, జూలూరుపాడు, సుజాతనగర్**

## సిపిఆర్ఎంఎస్ ఎన్ఈ నిధులు పెంపు కోసం బిఎంఎస్ కృషి

**కొత్తగూడెం, అక్టోబర్ 21 ప్రభాతవార్త:**

కలకత్తాలో ఈనెల 6న కోల్ ఇండియా యాజమాన్యం మరియు భారతీయ మజ్దూర్ సంఘ్ (బిఎంఎస్) ప్రతినిధుల మధ్య జరిగిన చర్చల్లో బొగ్గు గనులలో పనిచేసి పదవీ విరమణ పొందిన కార్మికులు మరియు కాంట్రాక్టు కార్మికుల సమస్యలపై సుదీర్ఘంగా చర్చ జరిగింది. ఈ సందర్భంగా పదవీ విరమణ పొందిన కార్మికుల వైద్య ఖర్చుల కోసం ప్రస్తుతం రూ.8 లక్షలు మాత్రమే మంజూరు అవుతున్నాయి. ఈ మొత్తం అయిపోయిన తర్వాత పదవీ విరమణ పొందిన కార్మికులు తీవ్ర ఆర్థిక మరియు మానసిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. సంస్థ అభివృద్ధికి జీవితాన్ని అర్పించిన ఈ కార్మికులు వృద్ధాప్యంలో కనీస వైద్య సౌకర్యం పొందకపోవడం విచారకరం. ఈ పరిస్థితిని దృష్టిలో ఉంచుకుని, బిఎంఎస్ గత కొంతకాలంగా రూ.8 లక్షల నుండి కనీసం రూ.15 లక్షలకు పెంపు చేయాలని నిరంతరం డిమాండ్ చేస్తోంది. అక్టోబర్ 16న కోల్ ఇండియా యాజమాన్యంతో జరిగిన చర్చల్లో, జాతీయ నాయకుడు శ్రీ కొత్తకాపు లక్ష్మారెడ్డి గారి ఆధ్వర్యంలో జరిగిన ప్రతినిధి బృందం ఈ డిమాండ్‌ను బలంగా ప్రస్తావించగా, యాజమాన్యం దానిని పరిశీలించేందుకు అంగీకరించింది. అదే విదంగా 2011 జూన్‌కు ముందు పదవీ విరమణ పొందిన కార్మికులకు తక్కువ పెన్షన్ లభిస్తున్న అంశంపై కూడా విస్తృత చర్చ జరగగా, ఆర్థిక సర్దుబాటు కోసం యాజమాన్యం అంగీకరించినట్లు సమాచారం. దిగిపోయిన కార్మికులకు మెరుగైన వైద్య సౌకర్యాలు కల్పించేందుకు, అపోలో, యశోద ఆసుపత్రుల్లో వైద్య సేవలు అందించే అవకాశాన్ని కూడా బిఎంఎస్ ప్రతినిధులు కోరారు. అదేవిధంగా, పెన్షన్ పెంపుదల అంశాన్ని కూడా బిఎంఎస్ ప్రతినిధులు బలంగా ప్రస్తావించారు. ఈ చర్చల్లో కీలక పాత్ర పోషించిన కొత్తకాపు లక్ష్మారెడ్డి కి సింగరేణి పెన్షనర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ తరఫున ప్రధాన కార్యదర్శి ఎం. రమాకాంత్, పులి రాజిరెడ్డిలు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. కాంట్రిబ్యూటరీ పోస్ట్ రిటైర్మెంట్ మెడికేర్ స్కీమ్ (సి.పి.ఆర్.ఎం.ఎస్) లో నిధుల పెంపు దిశగా బిఎంఎస్ నిరంతరం కృషి చేస్తోందని సింగరేణి పెన్షనర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి ఎం. రమాకాంత్, గౌరవ సలహాదారు పులి రాజిరెడ్డి, లట్టి జగన్ మోహన్, టీవీ సూరి, సంగం చందర్ (కొత్తగూడెం ఏరియా పెన్షనర్స్ అసోసియేషన్ అధ్యక్షులు), కార్యదర్శి వి. వెంకటేశ్వరరావు, అలీ ప్రకాష్, భీమ తదితరులు ఒక సంయుక్త ప్రకటనలో తెలిపారు.

## సత్తుపల్లి డిస్పెన్సరీలో ఉన్న సమస్యలను పరిష్కరించాలి...

**- సింగరేణి సీఎంఓను కలిసిన రజాక్**

**కొత్తగూడెం, అక్టోబర్ 21 ప్రభాతవార్త:** సత్తుపల్లి డిస్పెన్సరీలో ఉన్న సమస్యలను పరిష్కరించాలని కొత్తగూడెం ఏరియా ఐఎన్టీయూసి వైస్ ప్రెసిడెంట్ ఎం.డి రజాక్ సింగరేణి ప్రధాన ఆస్పత్రి సీ.ఎం.ఓ డాక్టర్ కిరణ్ రాజ్ ను కోరారు. సత్తుపల్లి డిస్పెన్సరీలో ఉన్న సమస్యలను సీ.ఎం.ఓ తో మాట్లాడడం జరిగింది. ముఖ్యంగా ఫిమేల్ డాక్టర్ ను ఏర్పాటు చేయాలని చాలాసార్లు ఐఎన్టీయూసీ ట్రేడ్ యూనియన్ ద్వారా మేనేజ్మెంట్ దృష్టికి తీసుకెళ్లడం జరిగింది. అలాగే స్ట్రక్చర్ కమిటీ సమావేశాలలో కూడా అడగడం జరిగింది, డిస్పెన్సరీ నందు మహిళా ఉద్యోగులు మరియు కార్మిక కుటుంబాల కోసం ఒక మహిళా డాక్టర్ కావాలని ఉద్యోగుల కుటుంబ సభ్యులు కోరడం జరిగింది. సత్తుపల్లి జేవిఆర్ఓసి, జేవిఆర్ సిహెచ్పి, పిట్ సెక్రటరీలు, ఎన్.రామారావు, పోగుల.నాగేశ్వరరావు, ఏరియా వర్క్ షాప్ ఫిట్ సెక్రటరీ ఎండి సత్తార్ పాష, సెంట్రల్ కమిటీ మెంబర్స్ సీతారామరాజు, రవిశంకర్,



వెంకటేశ్వర్లు, బ్రాంచ్ కమిటీ మెంబర్స్ అలానే సత్తుపల్లి ఐ ఎ న్టి యు సి నా యు కు లు, కార్యకర్తలు, తదితరులు పాల్గొనడం జరిగింది.

# షిరిడి సాయిబాబా దేవాలయంలో దీప సేవ

**- పాల్గొన్న రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ డైరెక్టర్ కొత్వాల**

పాల్వంచ టౌన్, అక్టోబర్ 21 ప్రభాతవార్త:





దీపాల పండుగ దీపావళి పర్వదిన సందర్భంగా పాత పాల్వంచలోని శ్రీ షిరిడి సాయిబాబా దేవాలయంలో ప్రత్యేక పూజలు తోపాటు సోమవారం రాత్రి దీపసేవ నిర్వహించారు. దేవాలయం పూజారి దాసోజు సతీషాచార్యులు , వ్యవస్థాపక ధర్మకర్త ముత్యాల కోటేశ్వరరావు ఆధ్వర్యంలో షిరిడి సాయిబాబాకు ప్రత్యేక అభిషేకాలు,పూజలు చేశారు. ఈ కార్యక్రమాల్లో రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ డైరెక్టర్, డీసీఎంఎస్ మాజీ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు ముఖ్యఅతిథిగా పాల్గొని పూజలు చేశారు. దీపసేవలో పాల్గొన్న ఏడుగురు మహిళా భక్తులకు బహుమతులుగా చీరలను కొత్వాల పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కొత్వాల మాట్లాడుతూ... ప్రతి ఇంట దీపాలు పెట్టే పండుగ దీపావళి అని చీకటిని తరిమికొట్టి ప్రజలందరి జీవితాల్లో వెలుగులను సరికొత్త కాంతులు నింపాలని అన్నారు. ఈ కార్యక్రమాల్లో దేవాలయం వ్యవస్థాపక ధర్మకర్త ముత్యాల కోటేశ్వరరావు, ముదిగొండ శ్రీనివాసరావు, పాశం నాసరయ్య, పెద్దింటి రాంబాబు, పాశం నరసింహారావు, గూడపాటి ప్రసన్న, ముత్యాల కృష్ణవేణి, కట్ట కృష్ణకుమారి, ఆవుల శైలజ, రాణి అరుణ, పద్మ, పుష్పావతి, రమ్యశ్రీ వీర రాఘవమ్మ, సూర్యకాంతం, రమాదేవి తదితరులు పాల్గొన్నారు.

# మండలంలో విస్తృతంగా వాహన తనిఖీలు..

లక్ష్మీ మ్దేవిపల్లి , అక్టోబర్ 21 ప్రభాతవార్త:





మావోయిస్టులు ఈ నెల 18 నుండి 23 వరకు నిరసన వారోత్సవాలు, 24 న దేశవ్యాప్త బంద్ కి పిలుపునిచ్చిన నేపథ్యంలో మంగళవారం లక్ష్మీ మ్దేవిపల్లి పోలీసులు విస్తృతంగా వాహన తనిఖీలు చేపట్టారు. మండలంలోని ఇల్లేందు క్రాస్ రోడ్డు దగ్గర వాహనాలను ఆపి పరిలిసించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మావోయిస్ట్ నాయకులను,కార్యకర్తలను కగర్ లో భాగంగా హత్యలు చేస్తున్నారని మావోయిస్టులు లేఖ లో పేర్కొని నిరసన వారాలు,దేశవ్యాప్త బంద్ కు పిలుపునిచ్చారు. దీంతో మండలం లో ఎటువంటి అవాచనీయ ఘటనలు చోటు చేసుకోకుండా ముందస్తుగా వాహన తనిఖీలు చేపట్టి అనుమానితులను ప్రశ్నిస్తున్నారు.

# ప్రమాదకరమైన పనులను కాంట్రాక్టు కార్మికులతో చేపించవద్దు

**- సివిల్ జిఎం కార్యాలయం వద్ద ధర్నా**

కొత్తగూడెం టౌన్, అక్టోబర్ 21 ప్రభాతవార్త:





కొత్తగూడెం సింగరేణి కార్పొరేటు ప్రాంతంలో ఉన్న సెంట్రల్ వర్క్ షాప్ లో సింగరేణి కాంట్రాక్టు కార్మికుల చేత జంగిల్ కటింగ్ చేపిస్తున్నారని ,దానివల్ల కాంట్రాక్టు కార్మికులకు పని భారమే కాక ప్రాణ నష్టం కూడా ఉంటుందని ,సింగరేణి కాంట్రాక్టు కార్మికులు ప్రాణాలు కోల్పోయే అవకాశం ఉందని వెంటనే అట్టి పనిని చేపించకూడదదని, ప్రత్యామ్నాయ పనులు ఇవ్వాలని సింగరేణి సివిల్ జిఎం కార్యాలయంలో ఎఈ కి సింగరేణి కాంట్రాక్టు కార్మిక సంఘం సిఐటియు ఆధ్వర్యంలో వినతి పత్రం ఇవ్వడం జరిగింది . ఈ సందర్భంగా సింగరేణి కాంట్రాక్టు కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు భూక్య రమేష్ మాట్లాడుతూ... సెంట్రల్ వర్క్ షాప్ లో పనిచేస్తున్న సింగరేణి కాంట్రాక్టు కార్మికులకు జంగిల్ పని ఇవ్వకూడదని వర్క్ ఆర్డర్లో లేని పనులను చేపించవద్దని సదరు కాంట్రాక్టర్ కి సెంట్రల్ వర్క్ షాప్ డివైజియం కి అనేక సార్లు చెప్పినప్పటికీ విషయాలు సరిగా వినకుండా, కాంట్రాక్ట్ కార్మికులతో అటువంటి పనులు చేపించవద్దని పలుమార్లు అధికారుల దృష్టికి తీసుకెళ్లినప్పటికీ నిరక్ష్య సమాధానం చెబుతున్నారని ఆయన విమర్శించారు. సింగరేణి కాంట్రాక్టు కార్మికులకు పని ఒత్తిడి భారాన్ని పెంచి వారిని మానసికంగా ఇబ్బందులు పెడుతూ చెప్పిన పని చేయాల్సిందే అనే పెత్తనాన్ని సంబంధిత అధికారులు ఇటువంటి వైఖరి పై సరైనది కాదని ఆయన అన్నారు. ప్రమాదకరమైనటువంటి పనులు చేపించడం వల్ల మంగళవారం మహిళా కార్మికురాలు పై భుజం దాకా కట్లపాము కాటేసే వరకు వచ్చిందన్నారు. అప్రమత్తంగా ఉన్న తోటి కార్మికులు అలజడి చేయగా ఆ పాముని పట్టుకొని సదరు కార్మికురాలని కాపాడారని భూక్యా రమేష్ తెలిపారు. ఇప్పటికైనా సింగరేణి అధికారులు దృష్టి పెట్టి యంత్రాలతో అటువంటి పనులు చేపించాలని ఆయన డిమాండ్ చేశారు. ఇటువంటి సంఘటనలు మళ్లీ పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలని కోరారు ఈ కార్యక్రమంలో సింగరేణి కాంట్రాక్టు కార్మిక సంఘం సిఐటియు నాయకులు సూరం ఐలయ్య గుగులోత్ సక్రం వెంకటేష్ స్వాతి రాధ ఇరానీ తదితరులు పాల్గొన్నారు.

**- సివిల్ జిఎం ఆఫీస్ఏ ఈ హామీ...**

ప్రమాదకరమైన పనులు చేయించడం సరైంది కాదని, ఇక నుండి జంగిల్ పనులు ఆపివేయాలని, టెండర్ లో పెట్టుకొని ఆ పనినీ మిషన్స్ తో చేయించాలని అన్నారు. సివిల్ జిఎం ఆఫీస్ ఏఈ సదరు కాంట్రాక్టర్ ని పిలిపించి సూచన చేసారు. సిఐటియు నాయకత్వం అందజేసిన వినతి పత్రం ద్వారా తీసుకువచ్చిన సమస్యలపై తక్షణమే సివిల్ ఎస్ ఈ కి




## ఆరవ బెటాలియన్‌లో అమరవీరుల స్మారక దినం


లక్ష్మీ మ్దేవిపల్లి, అక్టోబర్ 21 ప్రభాతవార్త:



చాతకొండ 6వ బెటాలియన్ లో మంగళవారం అమరవీరుల స్మారక దినోత్సవం నిర్వహించారు. విధి నిర్వహణలో తమ ప్రాణాలను సైతం లెక్కచేయకుండా శాంతి భద్రతా పరివేక్షణలో ప్రాణాలను విడిచి , ప్రజా పరిరక్షణకై ప్రాణాలను త్యాగం చేసిన పోలీసు అమరవీరులకు ,అమరవీరుల స్మారక దినం సందర్భంగా 6వ బెటాలియన్ కమాండెంట్ డి.శివ ప్రసాద్ రెడ్డి ఆదేశాల ప్రకారం ,అదనపు కమాండెంట్ బి.వెంకటేశ్వరరెడ్డి ఆద్వర్యంలో పోలీసు అమరవీరులకు పూల గుచ్ఛలతో ఘనంగా నివాళులు అర్పించడం జరిగింది. ఈ సందర్భంగా అదనపు కమాండెంట్ మాట్లాడుతూ... దేశభద్రతా, ప్రజా రక్షణ కోసం అసువులు బాసిన ఎందరో పోలీసు అమరవీరుల త్యాగాలను స్మరించుకుంటూ వారి యొక్క సేవలను కొనియాడారు, వారికి బెటాలియన్ పోలీసు సిబ్బంది అందరూ ఘనానివాళ్ళులు అర్పించడం జరిగింది .ఈ కార్యక్రమానికి అసిస్టెంట్ కమాండెంట్ లు డి.శ్రీనివాసరావు , కె.శంకర్ , ఆర్. ఐ లు జె. లెనిన్ బాబు, జి.వి.రామారావు, బి. జానయ్య, బెటాలియన్ పోలీసు సిబ్బంది అందరూ కలిసి ఘనవిజయం చేయడం జరిగింది.

## వనవాసిలో ఘనంగా దీపావళి వేడుకలు

లక్ష్మీ మ్దేవిపల్లి, అక్టోబర్ 21 ప్రభాతవార్త:



స్థానిక కొత్తగూడెం రైటర్ బస్తి లో ఉన్న సింగరేణి వనవాసి సేవాలాల్ మహారాజ్ నిలయం లో సోమవారం రాత్రి ఘనంగా దీపావళి వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా లయన్స్ క్లబ్ ఆఫ్ కొత్తగూడెం అధ్యక్షులు లగడపాటి రమేష్ చంద్, లయన్స్ క్లబ్ ఆఫ్ కొత్తగూడెం కార్యదర్శి డిప్యూటీ జనరల్ మేనేజర్ సింగరేణి కలవల చంద్రశేఖర్లు పాల్గొని మాట్లాడుతూ.. ప్రతి సంవత్సరం దీపావళి పండుగ సందర్భంగా ఆదివాసి గిరిజన విద్యార్థుల మధ్య టపాసులు కాల్చి మిఠాయిలు పంపిణీ చేసి పండగ జరుపుకోవడం ఎంతో ఎంతో సంతోషంగా ఉందని, విద్యార్థులు క్రమశిక్షణతో ఉన్నత విద్యను అభ్యసించి భవిష్యత్తులో ఉన్నతాధికారులుగా బాధ్యతలు స్వీకరించి సమ సమాజ నిర్మాణంలో భాగస్వాములు కావాలన్నారు. కార్యక్రమంలో యోగ గురువు గుములపురం సత్యనారాయణ చంద్ర శేఖర్ తదితరులు పాల్గొన్నారు.



# సమ్మక్క సారక్క ఫంక్షన్ హాలు అద్దెకివ్వడంలో గిరిజనులకు ప్రాముఖ్యత ఇవ్వండి

**- ఐటిడిఏ పిఓ బీ.రాహుల్**

భద్రాచలం ప్రభాతవార్త :



ఐటీడీఏ ఆధ్వర్యంలో నడపబడుతున్న గిరిజన అభ్యుదయ భవనం మరియు సమ్మక్క సారక్క ఫంక్షన్ హాల్ ఆదివాసి గిరిజనులకు నామమాత్రపు రుసుముతో వివాహాది వేడుకలు మరియు సభలు సమావేశాలు, ఇతర కార్యక్రమాలకు గిరిజన భవనాలు గిరిజనులకు ముందుగా అధిక ప్రాముఖ్యత ఇవ్వాలని ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ అన్నారు. మంగళవారం భద్రాచలం పట్టణంలోని తెలంగాణ గిరిజన అభ్యుదయ భవనం మరియు సమ్మక్క సారక్క ఫంక్షన్ హాలును ఆయన పరిశీలించారు. ఈ భవనాల నిర్వహణ తీరు మరియు ఈ భవనాలు ఇతర శుభకార్యాలకు బుక్ చేసుకున్న గిరిజనులకు మరియు ప్రజలకు అందుతున్న సౌకర్యాల గురించి సంబంధిత అధికారులను అడిగి తెలుసుకున్న అనంతరం ఆయన మాట్లాడుతూ నిరుపేద ఆదివాసి గిరిజన కుటుంబాలలో పెళ్లి వేడుకలు కానీ ఇతర కార్యక్రమాలు చేసుకోవడానికి ఈ భవనాలు విశాలవంతంగా చాలా సౌకర్యవంతంగా ఉన్నందున మారుతున్న కాలాన్ని బట్టి మెరుగులు దిద్ది సౌకర్యాలు కల్పించాలని, ముఖ్యంగా కరెంటు, మంచినీటి సౌకర్యం తప్పనిసరిగా ఉండాలని, భవనాల ముందు పార్కింగ్ స్థలాల చుట్టూ ఫెన్సింగ్ ఏర్పాటు చేయాలని అన్నారు. ఎవరైనా గిరిజనేతరులు ఫంక్షన్ల కోసం ముందుగా బుక్ చేసుకుంటే ఆ తేదీలలో గిరిజనులకు సంబంధించిన ఫంక్షన్ లు ఉంటే గిరిజనులకే ప్రాధాన్యత ఇవ్వాలని అన్నారు. ఈ అభ్యుదయ భవనం మరియు సమ్మక్క సారక్క ఫంక్షన్ హాల్ లకు సంబంధించిన రికార్డులు



సక్రమంగా నిర్వహించాలని అన్నారు. బుక్ చేసుకున్న గిరిజనులకు కానీ, ప్రజలకు కానీ ఎటువంటి ఇబ్బందులు కలగకుండా ఫంక్షన్ లు జరిగే రోజు ఈ భవనాల నిర్వహణ పర్యవేక్షి స్తున్న అధికారులు అందుబాటులో ఉండి వారికి కావలసిన వసతులు తప్పనిసరిగా కల్పించాలని, ఈ భవనాలు ఎప్పుడు పరిశుభ్రంగా ఉండేలా చూడాలని, పరిసరాలలో ఉన్న చెత్తాచెదారాన్ని ఎప్పటికప్పుడు తొలగించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సహాయ ప్రాజెక్టు అధికారి జనరల్ డేవిడ్ రాజ్, ఏవో సున్నం రాంబాబు, డి ఈ హరీష్, టీఏ శ్రీనివాసరావు, పి ఎమ్ ఆర్ సి పర్యవేక్షకుడు కృష్ణార్జునరావ్, తదితరులు



# గిరిజన విద్యార్థినీ విద్యార్థులు వివిధ పోటీ పరీక్షలకు సిద్ధం కావడానికి పుస్తకాలు పంపిణీ..

**- భద్రాచలం సబ్ కలెక్టర్ మ్రినాలి శ్రేష్ట**

భద్రాచలం ప్రభాతవార్త :



భద్రాచలంలో డివిజనల్ అడ్మినిస్ట్రేషన్ విద్యా మద్దతును బలోపేతం చేస్తుంది. భద్రాచలంలోని సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్, భద్రాచలంలోని సైన్స్ (గణితం–భౌతికశాస్త్రం–కెమిస్ట్రీ–బయాలజీ) మరియు ఆర్ట్స్ (కామర్స్–ఎకనామిక్స్–హిస్టరీ–సివిక్స్) విభాగాలకు చెందిన విద్యార్థులు అదనపు రిఫరెన్స్ పుస్తకాల కోసం చేసిన అభ్యర్థనపై భద్రాచలం సబ్ కలెక్టర్ వెంటనే స్పందించారు. ఐఐటి జేఈఈ, నీట్, క్లాట్, క్యూయెట్ మరియు హోటల్ మేనేజ్మెంట్ ప్రవేశ పరీక్షల వంటి వివిధ పోటీ పరీక్షలకు విద్యార్థులు సమర్థవంతంగా సిద్ధం కావడానికి ఈ పుస్తకాలు ఏర్పాటు చేయబడ్డాయి. ఈ చొరవ అకడమిక్ ఎక్సలెన్స్ ను ప్రోత్సహించడం, విద్యార్థుల ఆకాంక్షలకు మద్దతు ఇవ్వడం మరియు సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ లో అందుబాటులో ఉన్న అభ్యాస వనరులను మెరుగుపరచడం లక్ష్యంగా పెట్టుకుంది. భద్రాచలం డివిజన్ వ్యాప్తంగా విద్యా రంగాన్ని బలోపేతం చేసేందుకు డివిజనల్ అడ్మినిస్ట్రేషన్ చేస్తున్న కృషిలో ఇది భాగమే. అంతకుముందు, ఉపాధ్యాయులు మరియు విద్యార్థుల అభ్యర్థనల మేరకు, భద్రాచలం గిరిజన సంక్షేమ రెసిడెన్షియల్ పాఠశాల (బాలికలు), మరియు భద్రాచలం జడ్.పి.హెచ్.ఎస్ (బాలికలు), మరింత సౌకర్యవంతమైన మరియు అనుకూలమైన అభ్యాస వాతావరణాన్ని సృష్టించడానికి అదనపు సీలింగ్ ఫ్యాన్లు మరియు ట్యూబ్ లైట్లు అందించారు. డివిజనల్ అడ్మినిస్ట్రేషన్ విద్యాపరమైన అవస్థాపనను మెరుగుపరచడానికి మరియు విద్యార్థులు వారి విద్యా వృద్ధికి మరియు విజయానికి అవసరమైన సౌకర్యాలు మరియు సామగ్రిని పొందేలా చూసేందుకు కట్టుబడి ఉందని ఈ సందర్భంగా సబ్ కలెక్టర్ మృణాలు శ్రేష్ట తెలిపారు.

# బంద్ నేపథ్యంలో విస్తృత వాహన తనిఖీలు

చర్ల, అక్టోబర్ 21, ( ప్రభాతవార్త ):





ఆపరేషన్ కగార్ పేరులో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు మావోయిస్టులపై చేస్తున్న దాడులను నిరసిస్తూ ఈ నెల 24 న భారత్ బంద్ కు మావోయిస్టు కేంద్ర అధికార ప్రతినిధి అభయ్ పిలుపు నిచ్చారు. ఈ మేరకు పత్రికలకు లేఖ విడుదల చేసారు. మావోయిస్టుల బంద్ ఒక వైపు ఇటీవల చత్తీస్‌గఢ్ దండకారణ్యంలో చోటుచేసుకున్న పరిణామాల నేపథ్యంలో సరిహద్దు ప్రాంతాలపై పోలీసులు నిఘా వేసారు. దండకారణ్యంలో జరుగుతున్న సెర్చ్ ఆపరేషన్ కారణంగా పక్కనే ఉన్న తెలంగాణా రాష్ట్రంలోకి మావోయిస్టులు అధివాసీల మాటున షెల్టర్ జోన్ కోసం ఇటువైపు వచ్చే అస్కారం ఉందని నిఘా వర్గాల సమాచారం మేరకు సరిహద్దు పోలీస్ స్టేషన్లను ఉన్నతాధికారులు అలర్ట్ చేసారు. సరిహద్దు గ్రామాల నుండి నిత్యం వందలాది మంది చర్లకు వస్తుంటారు. ఆదివాసీల మాటున మావోయిస్టులు చొరబడే అవకాశం ఉందని స్థానిక పోలీసులు గస్తీని ముమ్మరం చేసారు. పగలు రాత్రి సమయంలో ప్రధాన కూడళ్లతో వచ్చిపోయే వాహనాలను తణికీ చేస్తూ అనుమానిత వ్యక్తుల నుండి వివరాలు సేకరించి పంపిస్తున్నారు. గురువారం రాత్రి సిఐ రాజువర్మ నేతృత్వంలో ఎస్.ఐలు నర్సిరెడ్డి కేశవ్ సరిహద్దు గ్రామాల నుండి రాకపోకలు సాగించే వారిని క్షణ్ణంగా తణికీలు నిర్వహించారు. రాత్రి సయాల్లో అత్యవసరమైతే తప్ప బయటకు రావద్దని యువత అనవసరంగా తిరగవద్దని వారికి తగు విధంగా హితవు పలికారు.

# భూసేకరణ సమస్యలను పరిష్కరించాలి

**- జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి**

**- నవంబర్ నెలాఖరులోపు ఎన్.హెచ్.ఏ.ఐ.కు భూ బదలాయింపు పూర్తి చేయాలి**

**- జాతీయ రహదారి 163జీ పెండింగ్ భూ సేకరణపై సమీక్షించిన జిల్లా కలెక్టర్**

ఖమ్మం, అక్టోబర్ 21, ప్రభాతవార్త :



జాతీయ రహదారి 163జి నిర్మాణానికి సంబంధించి భూసేకరణ సమస్యలను పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు. జిల్లా కలెక్టర్, కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో జాతీయ రహదారి 163జీ పెండింగ్ భూ సేకరణ అంశాలపై సంబంధిత అధికారులతో మంగళవారం సమీక్షి ంచి పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ..అమరావతి నాగపూర్ జాతీయ రహదారి 163జీ క్రింద వైరా, బోనకల్, చింతకాని మండలంలో చెల్లింపులకు సంబంధించి ఉన్న పలు సమస్యలకు పరిష్కారం చూపించామని, ఇక్కడ భూ బదలాయింపు జరిగినందున పనులు త్వరగా చేపట్టి పూర్తి చేయాలని అన్నారు. రఘునాథపాలెం మండలం వివి పాలెంలో 2.32 హెక్టార్ల భూ సేకరణ 3డీ గెజిట్ ప్రచురించి నవంబర్ చివరి నాటికి అవార్డు పాస్ చేసి భూ సేకరణ పూర్తి చేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. వివి పాలెం గ్రామంలో 9.98 హెక్టార్లకు సంబంధించి అవార్డు పాస్ చేశామని, వీరికి పరిహారం అందించి నవంబర్ 15 నాటికి ఈ భూమి జాతీయ రహదారి వారికి బదలాయించాలని అన్నారు. భూ సేకరణ చట్టం ప్రకారం ఆర్బిట్రేషన్ పెంచే అవకాశం ఉందని, దీనిపై రైతులకు అవగాహన కల్పించి భూ సేకరణ వేగవంతం చేయాలని అన్నారు. రైతులకు పరిహారం అందించే సమయంలో ఆ ప్రాంతంలో అత్యధికంగా జరిగిన రిజిస్ట్రేషన్ విలువ తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. చింతకాని మండలం వందనం గ్రామంలో పెండింగ్ స్ట్రక్చర్ పరిహారం చెల్లింపు వేగవంతం చేయాలని, ఆర్ అండ్ బీ, అటవీ శాఖ, హార్టికల్చర్ విభాగాలు క్షేత్రస్థాయిలో వెంటనే పర్యటించి చెల్లించాల్సిన పరిహారం సంబంధించి నివేదిక తయారు చేయాలని అన్నారు. ఖమ్మం విజయవాడ సంబంధించి ప్యాకేజీ 2 క్రింద ఎర్రుపాలెం మండలంలోని రెమిడిచెర్ల, ఎర్రుపాలెం, తక్కలపాడు గ్రామాలలో రీసర్వే ప్రక్రియ యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలని, దీనిని ఖమ్మం ఆర్డీవో పర్యవేక్షి ంచాలని కలెక్టర్ ఆదేశించారు. వరంగల్ ఖమ్మం ప్యాకేజీ 3 కి సంబంధించి ఖమ్మం రూరల్ మండలం తీర్థాల, రేగుల చలక, కామాంచికల్ గ్రామాలకు సంబంధించి బాధితులకు పరిహారం పంపిణీ పూర్తి చేసి సదరు భూమి జాతీయ రహదారుల అథారిటీకి అప్పగించాలని అన్నారు. తీర్థాల, రేగులచలక, కామాంచికల్, మల్లెమడుగు, రఘునాథపాలెం గ్రామాలకు సంబంధించి కోర్టు స్టే జూన్ 10 న ముగిసిన నేపథ్యంలో పరిహారం సంబంధిత కోర్టులలో డిపాజిట్ చేసి భూ సేకరణ ప్రక్రియ వేగవంతం చేయాలని, ఈ ప్రక్రియ అక్టోబర్ నెలాఖరు లోపు పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ఖమ్మం జిల్లా పరిధిలో ఎన్.హెచ్. 365 ఏ, బీ, 563 జి సంబంధించి బ్లాక్ స్పాట్స్ గుర్తించి అవసరమైన చర్యలు తీసుకోవాలని అన్నారు. బైపాస్ రోడ్డు మీద వచ్చిన క్రాక్స్, గుంతలు పూడ్చి వేయాలని అన్నారు. బైపాస్ సెక్షన్ లను రాష్ట్ర ప్రభుత్వానికి అప్పగించని పక్షంలో వన్ టైం ఇంప్రూవ్ మెంట్ పనులు చేపట్టాలని కలెక్టర్ ఎన్.హెచ్. అధికారులకు సూచించారు. ఈ సమావేశంలో నేషనల్ హైవే పి.డి. దివ్య, తహసీల్దార్లు, కలెక్టరేట్ భూ సేకరణ విభాగం సెక్షన్ అధికారులు, రెవెన్యూ అధికారులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# చిన్న అరుణాచలంలో సుబ్రహ్మణ్య కవచధారణ

దుమ్ముగూడెం ప్రభాతవార్త:



దుమ్ముగూడెం మండల పరిధిలోని నరసాపురం గ్రామంలో వెలసియున్న ద్వాదశ జ్యోతిర్లింగ క్షేత్రం చిన్న అరుణాచలం లో ఆలయ వ్యవస్థాపకుడు శివనాగస్వామి ఆధ్వర్యంలో సుబ్రహ్మణ్య కవచధారణ మంత్రోపదేశం అత్యంత భక్తి శ్రద్ధలతో ప్రారంభమైంది సుమారు 500 మంది భక్తులకు సుబ్రహ్మణ్య కవచధారణ నిర్వహించారు అలాగే 300 మంది భక్తులకు మంత్రోపదేశాన్ని నిర్వహించారు సుబ్రహ్మణ్య కవసధారణ ద్వారా మనుషుడు ప్రశాంతతను ఆనందాన్ని పొందుతాడని మంత్ర జపం ద్వారా జీవుడు అంత్యమున భగవంతుని సన్నిధికి చేరుతాడని శివనాగస్వామి ఈ సందర్భంగా తెలిపారు ఈ కార్యక్రమానికి అధిక సంఖ్యలో భక్తులు పోటెత్తారు..

# పటిష్టమైన శాంతిభద్రతలతోనే అభివృద్ధి సాధ్యం


- విధి నిర్వహణలో ప్రాణాలు అర్పించిన అమరవీరుల త్యాగాలు మరువలేనివి
- ఫ్లాగ్ డేలో పాల్గొన్న జిల్లా కలెక్టర్, ఎస్పీలు..








**కొత్తగూడెం క్రైమ్, అక్టోబర్ 21 ప్రభాతవార్త:** శాంతియుత సమాజమే పోలీసుల లక్ష్యం అని, పటిష్టమైన శాంతిభద్రతలతోనే అభివృద్ధి సాధ్యపడుతున్నది, విధి నిర్వహణలో ప్రాణాలు అర్పించిన అమరవీరుల త్యాగాలు మరువలేనివని జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్, జిల్లా ఎస్పీ రోహిత్ రాజు అన్నారు. హేమచంద్రాపురంలోని జిల్లా పోలీస్ హెడ్ క్వార్టర్స్ నందు పోలీస్ అమరవీరుల దినోత్సవం(ఫ్లాగ్ డే) ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా కలెక్టర్ జితేష్.వి.పాటిల్ పాల్గొన్నారు. జిల్లా ఎస్పీ రోహిత్ రాజు కలెక్టర్ని ఆహ్వానించిన అనంతరం పెరేడ్ కమాండర్ లాల్ బాబు ఆధ్వర్యంలోని సాయుధ దళ పోలీసులచే గౌరవ వందనాన్ని స్వీకరించారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ.. శాంతి భద్రతల పరిరక్షణలో భాగంగా సంఘవిద్రోహశక్తులతో పోరాడి చనిపోయిన పోలీస్ పోలీసు అమరవీరుల త్యాగం భావితరాలకు స్ఫూర్తిగా నిలుస్తుందని చెప్పారు. ప్రజల సంరక్షణ కోసం పోలీస్ వ్యవస్థ నిరంతరం పనిచేస్తుందని, శాంతిభద్రతల పరిరక్షణతో పాటు దేశ అంతర్గత భద్రత,ప్రజల రక్షణ,ప్రభుత్వ ఆస్తుల పరిరక్షణ ఇలా ప్రతి సందర్భాల్లోనూ పోలీస్ వ్యవస్థ చాలా కీలకంగా పని చేస్తుందన్నారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరిగినా వెంటనే స్పందించి ప్రజలకు ప్రత్యక్షంగా సేవలందించడంలో ఎల్లప్పుడూ పోలీస్ శాఖ ముందు ఉంటుందని అన్నారు.శాంతిభద్రతలు పటిష్టంగా ఉన్నప్పుడే రాష్ట్రం అభివృద్ధి చెందుతుందని,మన రాష్ట్రం ఇంత అభివృద్ధి చెందడానికి పోలీస్ వ్యవస్థ పటిష్టంగా ఉండటమే ప్రధాన కారణమని అన్నారు. అనంతరం జిల్లా ఎస్పీ మాట్లాడుతూ... పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవం సందర్భంగా అమరులైన పోలీసులకు ఈ రోజు శ్రద్ధాంజలి ఘటించడం జరుగుతుందని తెలిపారు.ప్రపంచమంతా నిద్రలో ఉంటే పోలీసు మేల్కొని, శాంతిభద్రతల పరిరక్షణ నిమిత్తం నిరంతరం కాపలా కాస్తుంటారని, ఎండ, వాన, పగలు, రాత్రి అనే తేడా లేకుండా కుటుంబంతో కలిసి జరుపుకునే పండగల్ని కూడా త్యజించి, ప్రజల కోసం శాంతి భద్రతల పరిరక్షణలో ప్రాణాలని సైతం పణంగా పెట్టి సంఘ విద్రోహశక్తులతో పోరాడి వీరమరణం పొందిన పోలీసులు చేసిన త్యాగానికి సానుభూతి, గౌరవం చూపించడం మనందరి బాధ్యత అని తెలిపారు. అక్టోబర్ 21 అంటే పోలీసు అమరవీరుల సంస్మరణ దినోత్సవం.1959లో చైనా దురాక్రమణను భారత సైన్యం సమర్థంగా తిప్పికొట్టిన రోజు ఇదని తెలిపారు. ఈ సమరంలో 10 మంది జవాన్లు అమరులయ్యారని, 1959 అక్టోబర్ 21న లడఖ్ సరిహద్దులోని అక్షయచిన్ ప్రాంతంలో సుమారుగా 16,000 అడుగుల ఎత్తులో తీవ్రమైన చలిలో కాపలా కాస్తున్న సిఆర్‌పిఎఫ్ జవాన్లు, దురాక్రమణకు ప్రయత్నించిన చైనా సైన్యంతో వీరోచితంగా పోరాడి వీర జవాన్లు ప్రాణాలర్పించడం జరిగిందని తెలిపారు. అప్పటినుంచి దేశవ్యాప్తంగా విధి నిర్వహణలో అసువులు బాసిన పోలీసులను స్మరించుకుంటూ ప్రతి ఏడాది అక్టోబర్ 21న పోలీసు అమరవీరుల సంస్మరణ దినోత్సవాన్ని దేశ వ్యాప్తంగా జరుపుకుంటున్నామని తెలిపారు. పోలీసు వ్యవస్థ పటిష్టంగా ఉంటే అభివృద్ధి ప్రతి ఒక్కరికి చేరుతుంది అనడానికి మన రాష్ట్రమే నిదర్శనం. పోలీసుల త్యాగాల ద్వారా ఎన్నో దశాబ్దాలుగా భౌతిక రక్షణ నుండి సామాజిక రుగ్మతలను పారద్రోలడం వరకు పోలీసు వ్యవస్థ ఎల్లప్పుడూ కార్యదీక్షతో,సేవాభావంతో పని చేస్తుందని అన్నారు. విధి నిర్వహణలో ప్రాణాలర్పించి అమరవీరులైన పోలీసుల త్యాగాలు వెల కట్టలేనివని చెప్పారు. అమర వీరులయిన పోలీసుల యొక్క త్యాగాలను గుర్తు చేసుకుంటూ అక్టోబర్ 21 నుండి సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి అయిన అక్టోబర్ 31జాతీయ ఐక్యతా దినోత్సవం వరకు వివిధ రకాల కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. అనంతరం ఈ సంవత్సర కాలంలో దేశవ్యాప్తంగా తీవ్రవాదులు, సంఘ విద్రోహక శక్తుల చేతుల్లో అమరులయిన 191 మంది పేర్లను అడిషనల్ ఎస్పీ ఆపరేషన్స్ నరేందర్ చదివి వినిపించారు. అనంతరం జిల్లా కలెక్టర్,ఎస్పీతో పాటు అక్కడ పాల్గొన్న అధికారులంతా అమరవీరుల స్థూపానికి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ నరేందర్, డిఎస్పీలు చంద్రభాను, రెహమాన్, మల్లయ్యస్వామి, రవీందర్ రెడ్డి, సతీష్ కుమార్, ఏఆర్డిఎస్పీ సత్యనారాయణ, సీఐలు, ఆర్ఐలు, ఎస్సైలు, పోలీస్ కార్యాలయ సిబ్బంది, స్పెషల్ పార్టీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# ఆనందం రాజు ఫోటో పోస్టల్ స్టాంప్ విడుదల

- చెరుపల్లి గ్రామంలో ఘనంగా ఆనందం రాజు జన్మదిన వేడుకలు





**దుమ్ముగూడెం ప్రభాతవార్త:** దుమ్ముగూడెం మండల పరిధిలోని చెరుపల్లి గ్రామానికి చెందిన మాజీ పోస్టు మాస్టర్ పాకలపాటి ఆనందం రాజు ఫోటోతో పోస్టల్ స్టాంప్‌ను మంగళవారం విడుదల చేశారు. ఆనందం రాజు 80వ జన్మదిన దినోత్సవాన్ని పురస్కరించుకుని, చెరుపల్లి గ్రామంలో జరిగిన ఒక కార్యక్రమంలో డిపార్ట్మెంట్ ఆఫ్ పోస్ట్, ఎస్ఎస్‌పీఓ, హైదరాబాద్ పీఎల్‌ఐ అధికారి కొడలి రాజేంద్రబాబు చేతుల మీదుగా ఆనందం రాజు ఫోటోతో డిపార్ట్మెంట్ పోస్ట్‌లో ఉన్న మై ఫోటో మై స్టాంప్ సౌలభ్యంతో రూ.5/- స్టాంప్‌ను ఆయన విడుదల చేశారు. ఈ సందర్భంగా పోస్టల్ అధికారి రాజేంద్రబాబు మాట్లాడుతూ.. ఆనందం రాజు గురించి స్వాయంగా తెలుసుకునే అవకాశం కలిగిందని, ఆయన ఫోటోతో కూడిన పోస్టల్ స్టాంప్ విడుదల తన చేతుల మీదుగా జరగం ఆనందంగా ఉందన్నారు. ఆనందం రాజు 80వ జన్మదినం సందర్భంగా జనహితం ఫౌండేషన్ వారికి విద్య ప్రమాణాలు పెంపొందించేదుకు రూ.80వేల ఆర్థిక సహాయాన్ని ఆనందం రాజు అందించారు.

- విద్యార్థులను ప్రోత్సహించేందుకే విద్య విరాళం

ఏజెన్సీ ప్రాంతంలో ఉన్న మారుమూల గ్రామాలకి చెందిన విద్యార్థుల్లోని విద్యపై ఆసక్తి పెంచేందుకు తన తండ్రి జన్మ దినం రోజున జనహితం ఫౌండేషన్‌కి విద్య విరాళంగా రూ.80,000లు అందిస్తున్నట్లు చెరుపల్లి గ్రామానికి ఆల్ ఇండియా పంచాయతీ పరిషత్, దక్షిణాది రాష్ట్రాల కన్వీనర్ పాకలపాటి విజయ్ వర్మ తెలిపారు. 10వ తరగతి, ఇంటర్‌లో టాపర్‌లకు ఈ ఆర్థిక సహాయం అందిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ సందర్భంగా రూ.80,000ల చెక్కును జనహితం సంస్థ ఫౌండేషన్ వ్యవస్థాపకుడు ముర్రం వీరభద్రానికి అందించారు. అనంతరం ఆనందం రాజు జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భద్రాచలం డివిజన్ సీనియర్ నాయకులు దాట్ల వీరభద్రరాజు, కదులూరి హరి, కల్లూరి కొర్రాజు, రేసు రాంబాబు, అపాక రాజు, కొర్స మరయ్య, రేసు శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# వైభవంగా కార్తీకమాసోత్సవం ప్రారంభం

- శివనామస్మరణతో కిక్కిరిసిన శివాలయాలు
- దివ్యకాంతులతో దీపారాధనలు
- ఘనంగా ఆకాశ దీపోత్సవం

**ఖమ్మం కల్చరల్, అక్టోబర్ 21 ప్రభాతవార్త:**



శివునికి ప్రీతీపాత్రమైన పవిత్ర కార్తీక మాసమహోత్సవాలు మంగళవారం నగరంలోని శివాలయం, శ్రీసత్యనారాయణ సహిత వీరాంజనేయ స్వామి దేవస్థానం, శ్రీ అన్నపూర్ణాంబ సమేత కాశీవిశ్వేశ్వరస్వామి దేవస్థానం. ప్రభాతాటాకీస్ రోడ్డులోని సీతారామచంద్రస్వామి ఆలయం. ద్వారకమయి శ్రీ షిర్డి ఆశ్రమం, మరో 7శివాలయాలల్లో అత్యంత వైభవంగా ప్రారంభించారు. ఈ ఉత్సవాల సందర్భంగా నగరంలోని ఆలయాలను విద్యుత్ దీపాలతో అలంకరించారు. కార్తీకమాస ఉత్సవాలు ప్రారంభం కావడంతో వేకువ జామునుండే శివాలయాలు భక్తులతో కిటకిటలాడాయి. నగరంలోని భ్రమరాంబ నిమేత శ్రీ గుంటు మల్లేశ్వరస్వామి, ద్వారకమయి శ్రీ షిర్డి ఆశ్రమం, మరో 7శివాలయాలల్లో ఉదయం 4గంటల నుండి గణపతి పూజ, తులసీ దళములతో పూజ, గోపూజ, శ్రీ లక్ష్మి గణపతి హోమాలనుభక్తి శ్రద్ధలతో నిర్వహించారు. స్వామి వారికి రుద్రాభిషేకం జరిపారు. ఈ మాసంలో తెల్లవారుజామున స్నానాలు ఆచారించి శివాలయంలో దీపాలు వెలిగించి, ఉపవాస దీక్షలు చేపట్టారు. సాయంత్రం ఆలయ ప్రాంగణంలో ఆకాశదీపోత్సవాన్ని మహిళ భక్తులు అత్యంత భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నగర మేయర్ పూనుకోలు నీరజ పాల్గొన్నారు.గుంటు మల్లేశ్వర స్వామికి అభిషేకాలు జరిపి హారతి తీసుకున్నారు. ఈ దేవాలయంలోని నాగ దేవతకు దీపారాధనలు చేశారు. శివనామ స్మరణతో ఆలయం కిక్కిరిసింది. ఈ మాసంలో భక్తులంతా భోళా శంకరుని నామాన్ని స్మరించారు.ఈవో రామకోటేశ్వరరావు పూజారులు దాములూరి వీరభద్రం, దాము లూరి క్రిష్ణశర్మ, కాల్వొడ్డు ఆంజనేయ స్వామి వివి నరసింహారావు అర్చకులు కృష్ణమాచార్యులు, కాశీవిశ్వేశ్వరస్వామి దేవాలయం ఆలయ పూజారులు పార్వతీశం శర్మ, రామాలయం ధర్మాధికారి రామకిషన్‌రావు, కార్యదర్శి కిషోర్ గుప్తా, అర్చకులు నరహరి కౌశికచార్యులు, తదితరులు పాల్గొన్నారు.

- కార్తీమాస వేడుకలు

కార్తీక మాసోత్సవం సందర్భంగాఈ నెల 22 నుండి నవంబం21వరకు వేడుకలను నిర్వహిస్తారు. ఈనెల25 న నాగుల చవితి ,27న మొదటి సోమవారం స్వామివారికి లఘు అభిషేకాలు వల్లి దేవసేన సమేత సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వారికి శాంతి కల్యాణం ప్రత్యేక పుష్పాలంకరణ నవంబర్ 2న సామూహిక సత్యనారాయణ వ్రతాలు రాత్రి గోపూజ 3న రెండో సోమవారం స్వామివారికి లఘు అభిషేకాలు సాయంత్రం ప్రత్యేక పుష్పాలంకరణ, 5న కార్తీక పౌర్ణమి తిథి సందర్భంగా లఘుభిషేకాలు ఉంజల సేవ ,జ్వాల తోరణం, 9న సహస్రనామార్చన జ్యోతిర్లింగార్చన, 10 న మూడో సోమవారం లఘుభిషేకాలు సాయంత్రం స్వామివారికి మహా పుష్పాభిషేకం, 15న శివ పంచాక్షరి ఏకావాహం, 17న లఘుభిషేకములు ప్రత్యేక పుష్పాలంకరణ, 18న ఏకాదశ రుద్రాభిషేకములు లక్ష బిల్వార్చన రుద్ర హోమం సాయంత్రం స్వామివారి శాంతి కళ్యాణ మహోత్సవం 19 గ్రామోత్సవం, 20న విభూదితో ప్రత్యేక అభిషేకం, 21న సామూహిక కుంకుమ పూజలు, మహా అన్నదానం నిర్వహించనున్నారు..


# ఎక్స్ రే మెషిన్ కోసం టెండర్లు

- జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ కళావతి బాయి

**ఖమ్మం వైద్య విభాగం,అక్టోబర్ 21(ప్రభాతవార్త):** ఎక్స్ రే మెషిన్ కోసం అక్టోబర్ 28 లోపు టెండర్లు దాఖలు చేయాలని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ బి. కళావతి బాయి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు.ఎక్స్ రే మిషన్ సరఫరా కోసం షార్ట్ టెండర్ ఆహ్వానిస్తున్నామని ఆసక్తి గలవారు అక్టోబర్ 28 సాయంత్రం 5.00 గంటల లోపు కలెక్టరేట్ లోని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి కార్యాలయంలో టెండర్లు దాఖలు చేయాలని, తక్కువ ధరకు టెండర్ దాఖలు చేసిన వారికి అక్టోబర్ 29 మధ్యాహ్నం రెండు గంటలకు టెండర్ ఖరారు చేయడం జరుగుతుందని, టెండర్ దాఖలు చేసేవారు రూ.50 వేల డిడి జిల్లా వైద్యారోగ్య శాఖ అధికారి పేరు మీద తీయాలని డిఎంహెచ్ఓ ప్రకటనలో పేర్కొన్నారు.

# ధైర్యసాహసాలను ప్రదర్శించి అమరులైన పోలీసు త్యాగాలకు నివాళులు

**- పోలీస్ కమిషనర్, జిల్లా కలెక్టర్**





**ఖమ్మం క్రైమ్, ప్రభాతవార్త :**

శాంతి సమాజ స్థాపన కోసం ధైర్యసాహసాలను ప్రదర్శించి అమరులైన పోలీసు త్యాగాలకు నివాళులని పోలీస్ కమిషనర్ సునీల్ దత్,జిల్లా కలెక్టర్ జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు.పోలీస్ అమర వీరుల సంస్మరణ దినోత్సవం సందర్భంగా సిటీ ఆర్మడ్ పోలీస్ హెడ్ క్వార్టర్స్ పేరడ్ మైదానంలోని అమరవీరుల స్థూపం వద్ద స్మృతి పరేడ్ నిర్వహించారు. పోలీస్ అమర వీరుల స్థూపం వద్ద జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, పోలీస్ కమిషనర్ సునీల్ దత్, జిల్లా అటవీశాఖ అధికారి సిద్దార్థ్ విక్రం సింగ్, పోలీస్ అధికారులు, సిబ్బంది, అమరు వీరుల కుటుంబీకులు పూలమాలలు ఉంచి, శ్రద్ధాంజలి ఘటించారు. తొలుత, అమర వీరుల స్మృత్యర్థం సాయుధ బలగాలు పెరేడ్, గార్డ్ ఆఫ్ హానర్ నిర్వహించారు. అనంతరం పోలీసు ఆయుధాలు కిందకు దింపి వందనం చేసి రెండు నిముషాల పాటు మోనం పాటించారు. గార్డ్ ఆఫ్ హానర్ పెరేడ్ ఇన్చార్జిగా ఆర్ఐ శ్రీశైలం వ్యవహరించారు. దేశవ్యాప్తంగా ఈ ఏడాది విధినిర్వహణలో అసువులు బాసిన 191 మంది అమర వీరుల పేర్లను అడిషనల్ డీసీపీ (ఏఆర్) కుమారస్వామి చదివి వినిపించారు. పోలీసు అమర వీరులకు నివాళులర్పించేందుకు వచ్చిన వారి కుటుంబీకులు, బంధువులు స్థూపం వద్ద పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. పోలీసు అమరులను స్మరించుకుంటూ వారి ఆశయాలను ముందుకు తీసుకెళ్లాల్సిన బాధ్యత మన అందరిపై ఉందని అన్నారు. జిల్లాలో అధికార యంత్రాంగం ఎలాంటి సమస్యలు లేకుండా తమపని తాము ప్రశాంతంగా, సమర్ధవంతంగా విధులు నిర్వహిస్తున్నరంటే పోలీసుల సహాయ సహకారాల ఫలితంగానే అన్నారు. అదేవిధంగా దీపావళి వెలుగులతో హోలీ రంగులతో ఎన్నో పండుగలను మనం కుటుంబ సభ్యులతో సంతోషంగా గడుపుతామని, కాని పోలీస్ యంత్రాంగం మాత్రమే శాంతి భద్రతలు కాపాడుకుంటూ రోడ్లపై విధులు నిర్వహిస్తారని అన్నారు. ఈ సమాజంలో ఏ సమయంలో ఆపద వచ్చిన గుర్తుకు వచ్చేది పోలీస్ డయల్100 నెంబర్ అని, పోలీసుల సమస్య కాకున్నా స్పందించి సంభందిత శాఖను అప్రమత్తం చేస్తూ అండగా ఉంటారని అన్నారు. అలాంటి పోలీసులు తమ ప్రాణాలను పణంగా పెట్టి అమరులైన వారి జీవితాలను ఆదర్శంగా తీసుకొని సమాజసేవలో ముందుండాలన్నారు. పోలీస్ కమిషనర్ సునీల్ దత్ మాట్లాడుతూ.. ప్రజా రక్షణ కోసం అహర్నిశలు తమ ప్రాణాలను లెక్కచేయకుండా విధులు నిర్వహిస్తున్న పోలీసులు లేని సమాజాన్ని ఊహించలేమని, శాంతి భద్రతల కట్టడిలో పోలీస్ వ్యవస్థ చాలా కీలకంగా పనిచేస్తుందన్నారు. నిత్యం పోలీసులు చేస్తున్న పోరాటాలు, వీరోచిత సాహస చర్యలను మనం చూస్తున్నామని, వీరందరూ తమ కుటుంబాన్ని, వ్యక్తిగత జీవితాలను త్యాగం చేసి దేశంలోని కోట్లాది మంది ప్రజల కోసం ఉద్యోగ నిర్వహణలో జీవితాలు అంకిత చేశారని అన్నారు. పోలీస్ అమరవీరుల వారోత్సవాలలో భాగంగా 24వ తేదీన రక్తదానం శిభిరం, అక్టోబర్ 25న సైకిల్ ర్యాలీ, 27వ తేదీన పోలీస్ సిబ్బందికి వ్యాసరచన పోటీలు , 28 వ తేదీన విద్యార్థులకు ఆన్‌లైన్ వ్యాసరచన పోటీలు మరియు అవగాహన కార్యక్రమాలు, ఆన్‌లైన్ ఓపెన్ హౌస్, నిర్వహిస్తున్నట్లు తెలిపారు.అడిషనల్ డీసీపీ (ఆడ్మిన్) రామానుజం అడిషనల్ డీసీపీ (లా ఆర్డర్) ప్రసాద్ రావు, ఏసీపీలు, రమణమూర్తి, సాంబరాజు, సుశీల్ సింగ్, నర్సయ్య, ఆర్ ఐలు కామరాజు, శ్రీశైలం, సురేష్, సాంబశివరావు, అప్పలనాయుడు, నాగుల్ మీరా, సిఐలు కరుణాకర్, బాలకృష్ణ, మోహన్ బాబు, భానుప్రకాశ్, రాజిరెడ్డి, రామకృష్ణ, చిట్టీబాబు, సత్యనారాయణ, ఉస్మాన్ షరీఫ్, స్వామి, పోలీస్ అసోసియేషన్ వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.



## పోలీస్ కమిషనర్ నివాసంలో ఘనంగా దీపావళి వేడుకలు

**ఖమ్మం క్రైమ్, ప్రభాతవార్త:**

ఖమ్మం పోలీస్ కమిషనర్ సునీల్ దత్ నివాసంలో ఘనంగా దీపావళి వేడుకలు నిర్వహించారు. కుటుంబ సభ్యులతో కలిసి టపాసులు కాల్చి ఆనందంగా గడిపారు.





## పట్టణ సుందరీకరణలో మేము సైతం

**- విద్యానగర్ వాసుల చొరవ ఖమ్మం నగరానికి ఆదర్శంగా మారింది**

**ఖమ్మం కార్పొరేషన్ ప్రభాతవార్త అక్టోబర్ 21:**

పట్టణ సుందరీకరణలో భాగస్వామ్యం కావాలన్న సంకల్పంతో విద్యానగర్ కాలనీవాసులు చూపిన చొరవ ఖమ్మం నగరానికి ఆదర్శంగా నిలిచింది. "పట్టణ సుందరీకరణలో మేము సైతం" అనే నినాదంతో ఒకటో మరియు నాలుగో డివిజన్ల పరిధిలో విస్తరించి ఉన్న విద్యానగర్ కాలనీ ప్రజలు స్పెషల్ శానిటేషన్ ఇంటెన్సివ్ డ్రైవ్‌కు సంఘీభావంగా స్వచ్ఛత, పచ్చదనం కార్యక్రమాలను స్వయంగా చేపట్టారు. తమ సొంత ఖర్చులతో కాలనీ వీధులలో బోర్డులను ఏర్పాటు చేసి నగరానికి ఒక కొత్త అందాన్ని తెచ్చారు.కాలనీ వాసులు ఈ రోజు పెద్ద సంఖ్యలో కలిసి కాలనీ శుభ్రపరిచే పనుల్లో పాల్గొన్నారు. వీధులు, మూలలు, డ్రైనేజీలు శుభ్రం చేసి చుట్టూ చెత్త పేరుకుపోకుండా చర్యలు తీసుకున్నారు. అనంతరం కాలనీ కమిటీ సభ్యులు ఓపెన్ ప్లాట్ ఓనర్లతో సమావేశమై, ఖాళీగా ఉన్న స్థలాలను శుభ్రంగా ఉంచుకోవాలని, అక్కడ చెత్త వేయకూడదని పరస్పరంగా అంగీకరించారు. భవిష్యత్తులో కాలనీ మొత్తాన్ని పచ్చదనంతో నింపే దిశగా మొక్కలు నాటే కార్యక్రమాలను కూడా నిర్ణయించారు.ఈ కార్యక్రమంలో కాలనీ కమిటీ సభ్యులు, కార్పొరేటర్, డిప్యూటీ కమిషనర్, అసిస్టెంట్ మున్సిపల్ కమిషనర్ పాల్గొని కాలనీ వాసుల చొరవను అభినందించారు. అధికారుల వారు మాట్లాడుతూ ప్రజలు ఇలా ముందుకు రావడం మున్సిపల్ పరిపాలనకు తోడ్పాటుగా ఉందని, పరిశుభ్రత, వీధి లైట్లు, రోడ్లు, చెత్త సేకరణ వంటి అంశాలపై నగరపాలక సంస్థ ప్రత్యేక దృష్టి పెడుతుందని తెలిపారు. కాలనీ వాసుల సహకారంతో నగరాన్ని అందంగా మార్చే ఈ ప్రయత్నం ప్రజలలో చైతన్యం నింపిందని అధికారులు పేర్కొన్నారు. మహిళలు, యువత, పిల్లలు, వృద్ధులు అందరూ సమిష్టిగా పాల్గొనడం వల్ల ఈ కార్యక్రమం మరింత ఉత్సాహవంతంగా సాగింది. విద్యానగర్ వాసులు చూపిన ఈ ప్రజా భాగస్వామ్యం "మన నగరం – మన బాధ్యత" అనే భావనను మరింత బలపరిచింది.ప్రభుత్వంపై మాత్రమే ఆధారపడకుండా స్వయంగా ముందుకు వచ్చి కాలనీని శుభ్రంగా, సుందరంగా మార్చిన విద్యానగర్ వాసుల ఈ చర్య ఖమ్మం నగరానికి ఒక కొత్త స్ఫూర్తిగా నిలిచింది. పచ్చదనం, పరిశుభ్రత, సామూహిక బాధ్యత అనే మూడు విలువలను ప్రతిబింబించే ఈ కార్యక్రమం నగరంలోని ఇతర కాలనీలకు కూడా ప్రేరణగా మారింది.






## దివంగత విశ్రాంత ఎస్సై కుటుంబానికి ఆర్థిక సహాయం

**ఖమ్మం అర్బన్, అక్టోబర్ 20(ప్రభాతవార్త):**



ఖమ్మం జిల్లా విశ్రాంత పోలీసు అధికారుల సంఘం గౌరవ సభ్యులు విశ్రాంత ఎస్సై కురిచేటి సత్యనారాయణ సోమవారం మధిర లో అనారోగ్యంతో మరణించిన సందర్భంగా వారి భౌతికకాయాన్ని విశ్రాంత పోలీసు అధికారుల సంఘం అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ఆర్ రాధాకృష్ణమూర్తి రుద్ర వెంకటనారాయణ మరియు కార్యవర్గ సభ్యులు సందర్శించి పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించినారు. కుటుంబ సభ్యులను పరామర్శించి సానుభూతి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సత్యనారాయణ సతీమణి కుమారికి విశ్రాంత పోలీసు అధికారుల సంఘం నిధి నుంచి రూ. 25 వేల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. సత్యనారాయణ కుటుంబానికి ధైర్యం చెప్పి ఎల్లవేళలా అండగా ఉంటామని భరోసా కల్పించినారు. ఈ కార్యక్రమంలో విశ్రాంత ఇన్స్పెక్టర్ వెంకటేశ్వర్లు విశ్రాంత ఎస్సైలు సోమయ్య, జయకర్ బాబు, రామచందర్ రాజు, చంద్రశేఖర రావు, వెంకటేశ్వర్ రెడ్డి, నైతన్, సత్యనారాయణ, శివాజీ, డి. వెంకటనారాయణ మరియు విశ్రాంత పరిపాలనాధికారి నూతక్కి వెంకటేశ్వరరావులు పాల్గొన్నారు.

## అక్టోబర్ 23న జాబ్ మేళా నిర్వహణ

**- జిల్లా ఉపాధి కల్పన అధికారి కొండపల్లి శ్రీరామ్**

**- హైదరాబాద్ జెవిజి మేనేజ్మెంట్‌లో 200 ఉద్యోగాలకై జాబ్ మేళా నిర్వహణ**

**ఖమ్మం విద్యా విభాగం అక్టోబర్ 21:**

జిల్లాలోని నిరుద్యోగ యువతీ, యువకులకు ప్రైవేట్ రంగం జెవిజి మేనేజ్మెంట్ హైదరాబాద్ ఏరో స్పేస్ కాంపోనెంట్స్ మాన్యుఫాక్చరింగ్, ఎలివేటర్స్ మాన్యు ఫాక్చరింగ్ యూనిట్ లో ఉద్యోగాలు కల్పించుటకు అక్టోబర్ 23న గురువారం ఉదయం 10.00 గంటలకు మోడల్ కెరీర్ సెంటర్ (ప్రభుత్వ ఐటిఐ., టేకులపల్లి) ఖమ్మం నందు జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు జిల్లా ఉపాధి అధికారి కొండపల్లి శ్రీరామ్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు.హైదరాబాద్ లో పని చేసే విధంగా టెక్నీషియన్స్ ( ఫ్రెషర్ ) పోస్టుకు ఐ.టి.ఐ., ఎలక్ట్రికల్ ఫిట్టర్స్, టర్నర్స్, మెషినిస్టు, వెల్డర్ అర్హత గల 19 నుండి 22 వయస్సుల యువతీ, యువకులు అర్హులని,ఎంపికైన వారికి వేతనం 11 వేల 500 నుండి 13 వేల వరకు ఉంటుందని అన్నారు.ట్రైనీ టెక్నీషియన్స్ ( ఫ్రెషర్ ) ఉద్యోగాల ఖాళీలకు 10వ తరగతి, ఇంటర్, ఏదేని డిగ్రీఅర్హత గల 19 నుండి 23 సంవత్సరాల వయస్సు గల యువతీ, యువకులు అర్హులని, ఎంపికైన వారికి వేతనం 12 వేల 500 నుండి 14 వేల వరకు వేతనం ఉంటుందని తెలిపారు.మొత్తం దాదాపు 200 ఉద్యోగాల భర్తీకి గాను జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు, తమ విద్యార్హతల సర్టిఫికెట్ జిరాక్స్ కాపీలతో జాబ్ మేళాకు అర్హత గల యువతీ, యువకులు హాజరు కావాలని, ఇతర వివరాలకు 9010584000 నందు సంప్రదించాలని జిల్లా ఉపాధి కల్పన అధికారి ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# ఆనంద దీపావళి

**-పటాకుల మోతలు... వెలుగుల దీపాలు**

**-అత్యంత భక్తి శ్రద్ధలతో ప్రత్యేక పూజలు**

మణుగూరు, ప్రభాతవార్త, అక్టోబర్ 21 ః





మండలంలోని దీపావళి పండుగను ప్రజలు అత్యంత ఆనందోత్సవాలతో ఘనంగా జరుపుకున్నారు. ఇందులో భాగంగా ఇళ్లలో బొమ్మల కొలువులు ఏర్పాటు చేసుకుని నూనే దీపాలు వెలిగించి ప్రత్యేక పూజలుతో ఇంట్లోకి లక్ష్మీదేవిని ఆహ్వానించారు. ఇంటిల్లి పాది పటాకులు కాల్చి దీపాంతలు వెలిగించి ఆనందంగా దీపావళి జరుపుకున్నారు. మనిషి జీవితానికి అద్దం పట్టే చీకటి వెలుగుల రంగేళి దీపావళి పటాకులు, దీపాల వెలుగులతో ప్రజలు సందడి చేశారు. చిన్న పెద్ద అందరూ ఆనందంతో పటాకులు కాల్చారు. ఇండ్ల ముంగిట దీపాలు వెలిగించి కొత్త దుస్తులు ధరించి పండుగ జరుపుకున్నారు. పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు కుటుంబ సభ్యులతో పాటు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులతో కలిసి దీపావళి పండుగ జరుపుకున్నారు. పినపాక నియోజకవర్గంలోని ప్రభుత్వం అధికారులు, అధికార కాంగ్రెస్ పార్టీ నాయకులు, అభిమానులు, కార్యకర్తలు మణుగూరులో ఎమ్మెల్యే పాయంను కలిసి పుష్పగుచ్ఛం అందజేసి దీపావళి పండుగ శుభాకాంక్షలు తెలిపారు.




# యువతకు వాలీబాల్, నెట్ పంపిణీ



పినపాక, ప్రభాతవార్త, అక్టోబర్ 21:

మండల పరిధిలోని జానంపేట పంచాయతీలోని యువతకు శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు సూచనల మేరకు మాజి ఎంపీటీసీ సభ్యులు పోలిశెట్టి హరీష్ ఆధ్వర్యంలో యువతకు వాలీబాల్ కిట్ లను పంపిణీ చేశారు. అందరం హరీష్ మాట్లాడుతూ స్థానిక పంచాయతీ పరిధిలోని ముకుందాపురం,దుబ్బ గుంపు,జానంపేట ఎస్సీ కాలనీ,జానంపేట కొత్తగుంపు గ్రామ యువతకు వాలీబాల్ కిట్ లను స్థానిక కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కార్యకర్తలతో కలిసి పంపిణీ చేయడం జరిగిందని అయన అన్నారు.కాంగ్రెస్ పార్టీ నాయకులు దాట్ల రాజేష్ మాట్లాడుతూ యువత క్రీడారంగంలో రాణిస్తూ ఉత్తమ ప్రతిభను చాటుతూ స్నేహభావం పెంపొందించలన్నారు.యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉండి,క్రీడలపై మక్కువ పెంచుకోవాలని సూచించారు.రాబోయే జానంపేట పంచాయతీ వాలీబాల్ టోర్నమెంట్లో పాల్గొని ఘన విజయం సాధించాలని పిలుపునిచ్చారు.కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు,జానంపేట యువత,గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# సోషల్ మీడియాలో పనికి రాని పోస్టులు

**- మణుగూరు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పీరినాకి నవీన్**

మణుగూరు, ప్రభాతవార్త, అక్టోబర్21ః



ప్రజలను తప్పుదోవ పట్టించేలా బీఆర్ఎస్ పార్టీ నాయకులు రోడ్లకు మరమ్మతులు చేపించట్లేదని సోషల్ మీడియాలో లైకులు పొందడానికి ఫోటోలు దిగి పనికి రాని పోస్టులు పెడుతన్నారని మణుగూరు మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు పీరినాకి నవీన్ అన్నారు. ఆయన మంగళవారం స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం వద్ద జరిగిన సమావేశంలో మాట్లాడారు. గతంలో వాళ్ల ప్రభుత్వం ఉన్నప్పుడు పాడైపోయిన రోడ్లపై ఒక తట్ట మట్టికూడా పోసిన పాపన పోలేదన్నారు. ఇప్పటికి గెలిచి 22 నెలల పాలనలో పలుమార్లు రోడ్డు మరమ్మతులు చేపించి ప్రజలకు ఇబ్బంది లేకుండా చేసిన నిజమైన నాయకులు ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు అన్నారు. మా ఎమ్మెల్యే చేతల ఎమ్మెల్యే అని, మీలా సోషల్ మీడియాలో డప్పులు కొట్టుకునే మాటల ఎమ్మెల్యే కాదు అన్నారు. అతి త్వరలోనే రోడ్ల మరమ్మతుల ప్రక్రియ జరుగుతుందని, పనులు ప్రారంభించడం జరుగుతుందన్నారు. మీ పింక్ బుక్‌లో వ్రాయండి కాంగ్రెస్ చేస్తున్న మంచి పనులు, పథకాల గురించి అన్నారు. ఈ సమావేశంలో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# అవగాహన సదస్సు

మణుగూరు, ప్రభాతవార్త, అక్టోబర్21ః

మణుగూరు పీహెచ్‌సీ ఆధ్వర్యంలో మంగళవారం బాపనకుంట సబ్ సెంటర్‌లో ప్రజలకు అయోడిన్ లోపం వలన వచ్చేవ్యాధులు, నివారణ చర్యలపై అవగాహన సదస్సు నిర్వహించారు. తొలుత హెల్త్ క్యాంపు నిర్వహించి గ్రామస్తులకు వైద్య పరీక్షలు నిర్వహించి మందులు అందజేశారు. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది రమాదేవి, రాంప్రసాద్, లక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.



# బాలవెలుగులో దీపావళి

మణుగూరు, ప్రభాతవార్త, అక్టోబర్ 21ః



మణుగూరు లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో మంగళవారం మండలంలోని సంతోష్‌నగర్‌లో గల బాలవెలుగు పాఠశాలలో దీపావళి వేడుకలు నిర్వహించారు. తొలుత విద్యార్థులకు పటాకులు పంపిణీ చేసి వారితో కలిసి పటాకులు కాల్చారు. అదేవిధంగా బౌద్ధమత అభిమాని అంగోత్ మంగీలాల్ ఆధ్వర్యంలో విద్యార్థుల నడుమ దీపావళి వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ అధ్యక్షులు మీరా హుస్సేన్, జోనల్ ఛైర్ పర్సన్ ముత్తంశెట్టి నాగేశ్వరరావు, డిస్ట్రిక్ట్ ఛైర్ పర్సన్ కముజు చంద్రమోహన్, డాక్టర్ దుస్సా సమ్మయ్య, ప్రిన్సిపాల్ జగన్మోహన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# డ్రగ్స్ రహిత సమాజానికి యువత,విద్యార్థులు సహకరించాలి

**- మణుగూరు డిఎస్పీ రవీందర్ రెడ్డి**

పినపాక, ప్రభాతవార్త, అక్టోబర్ 21:



డ్రగ్స్ రహిత సమాజానికి యువత,విద్యార్థులు సహకరించాలని మణుగూరు డి ఎస్పీ రవీందర్ రెడ్డి పిలుపునిచ్చారు.ఇ బయ్యారం క్రాస్ రోడ్ లో గల శ్రీవిద్య జూనియర్ కళాశాలలో మంగళవారం పోలీస్ శాఖ నేతృత్వంలోడ్రగ్స్,గంజాయి,మత్తు పదార్థాల సేవనం వల్ల కలిగే అనర్థాలపై అవగాహన సదస్సును నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మణుగూరు డిఎస్పి రవీందర్ రెడ్డి హాజరై మాట్లాడుతూగంజాయి,డ్రగ్స్ వినియోగించడం వల్ల కుటుంబాలు రోడ్డున పడుతున్నట్లు తెలిపారు.చెడువ్యసనలకు విద్యార్థులు, యువత దూరంగా ఉండాలన్నారు. క్రమశిక్షణ కలిగిన చదువుతోనే సమాజంలో మంచి గుర్తింపు లభిస్తుందన్నారు.ఉన్నత లక్ష్యంతో విద్యార్థులు, యువత ముందుకు వెళ్లాలని సూచించారు. ఎవరైనా మత్తు పదార్థాలు విక్రయించినా,సేవించినా పోలీసులకు గాని,కుటుంబ సభ్యులకు గానీ సమాచారం ఇవ్వాలని కోరారు.డ్రగ్ సేవించే వారిపై అమ్మే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. డ్రగ్స్ వాడకం వల్ల వచ్చే దుష్పరిణామాలు, ఆనారోగ్య సమస్యల గురించి విద్యార్థులకు వివరించారు. ప్రస్తుతం యువత సరదాగా మొదలుపెట్టిన చేడు అలవాటు వ్యసనంగా మారి వారి భవిష్యత్తును సైతం నాశనం చేస్తుందన్నారు. విద్యార్థులు అవగాహన కలిగి ఉండి అప్రమత్తంగా ఉండాలని విద్యార్థులకు హితవు పలికారు.యువత దేశానికి పట్టుకొమ్మలని వారు మంచి ఆలోచనలు కలిగి ఉండాలని సమాజాభివృద్ధికి,దేశ అభివృద్ధికి తోడ్పడాలని విద్యార్థులకు సూచించారు.ఒక వ్యక్తి డ్రగ్స్ కి అలవాటు అయితే మాన్పించడం చాలా కష్టమని డ్రగ్స్ వినియోగం వల్ల ఆ వ్యక్తి ఏం చేస్తాడో తనకే తెలియదని, మత్తులో నిద్రిస్తాడని, క్రూరమైన ఆలోచనలు కలిగి ఉంటాడని తెలియజేశారు. విద్యార్థులు తమ పరిసర ప్రాంతాల్లో ఎవరైనా డ్రగ్స్ వినియోగిస్తున్నట్టు అనుమానం వచ్చినా, విక్రయిస్తున్నట్టు తెలిసిన పోలీసులకు వెంటనే సమాచారం అందివాలని అప్పుడు మాత్రమే డ్రగ్స్ రహిత సమాజం సాధ్యమవుతుందని అన్నారు.విద్యార్థులు, సామాన్య ప్రజలు పోలీసు వారికి తమ వంతు సహాయ, సహకారాలు అందించాలని సూచించారు.కుటుంబాలు ఆరోగ్యంగా ఉంటే సమాజం ఆరోగ్యంగా ఉంటుందని సమాజం ఆరోగ్యంగా ఉంటేనే దేశం అభివృద్ధి పదంలో పయనిస్తుందని తెలియజేశారు.అనంతరం విద్యార్థులచే ప్రతిజ్ఞ చేయించారు.కార్యక్రమంలో సిఐ వెంకటేశ్వరరావు , ఎస్సై సురేష్,శ్రీవిద్య జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ నిరోషా రెడ్డి,వైస్ ప్రిన్సిపల్ రవి ప్రసాద్ రెడ్డి, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## పోలీసులు నిర్బంధాలను ఖండించాలి

**- సిఐటియూ నాయకులు అబ్దుల్ నబీ**

**ఇల్లందు రూరల్, అక్టోబర్ 21 ప్రభాతవార్త :**

పోలీసుల నిర్బంధాలను ప్రజాస్వామిక వాదులు ఖండించాలని సిఐటియూ నాయకులు అబ్దుల్ నబీ అన్నారు. మంగళవారం ట్రైబల్ వెల్ఫేర్ హాస్టల్ డైలీ వెజ్ కార్మికుల నిరవధిక సమ్మె 40 రోజులకు చేరింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ న్యాయమైన డిమాండ్ల సాధన కోసం గత 40 రోజులుగా హాస్టల్ డైలీ కార్మికులు నిరసన, సమ్మెలు చేస్తున్నారన్నారు. పోలీసులు పండుగ పూట కార్మికులను అరెస్టు చేయడం అప్రజా స్వామికమన్నారు. రౌడీ షీటర్ల మాదిరిగా సంతకాలు పెట్టించుకుని పంపడం సరికాదన్నారు. సమాజంలో అశాంతిని సృష్టిస్తున్న రౌడీషీటర్లు, రేపిస్టులను గాలికి వదిలేసి న్యాయమైన డిమాండ్ల కోసం పోరాటం చేస్తున్న వారిని నిర్బంధాలకు గురిచేయడాన్ని ప్రతి ఒక్కరూ ఖండించాలన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు తాళ్లూరి కృష్ణ, నాగేశ్వరరావు, రామ కళ, పద్మ, లక్ష్మి   ్మ, లక్ష ్మణ్, ప్రసాద్, లక్ష్మీ   ్మనారాయణ, నగేష్, ప్రసాద్, వినయ్ తదితరులు పాల్గొన్నారు.




## పోలీసులు తనిఖీలు

**ఇల్లందు రూరల్, అక్టోబర్ 21 ప్రభాతవార్త :**

ఇల్లందు మండలంలో పోలీసులు విస్తృతంగా తనిఖీలు నిర్వహిస్తున్నారు. మావోయిస్టులు బంద్ పిలుపులో భాగంగా మంగళవారం రాత్రి మండల పరిధిలోని కోమారారం గ్రామపంచాయతీలో ఎస్సై నాగుల మీరా ఆధ్వర్యంలో పోలీసు లు సిబ్బంది గట్టి బందోబస్తు నిర్వహించారు. వచ్చి పోయే వాహనదారుల వాహనాలను నిలిపి బండి లైసెన్సు, చిరునామా, పత్రాలు, ఆర్ సి బుక్కులు, ప్రయాణ కారణాలు అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## పోలీసులు పట్టణంలో విస్తృత తనిఖీలు

**ఇల్లందు అక్టోబర్ 21 ప్రభాతవార్త :**

పట్టణంలో పోలీసులు విస్తృత గా తనిఖీలు చేపట్టారు. మంగళవారం జగదాంబ సెంటర్లో ఎస్సై సూర్యం ఆధ్వర్యంలో తనిఖీలు ముమ్మరంగా చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మావోయిస్టు లు బందు పిలుపు నేపథ్యంలో జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు తనిఖీలు చేపట్టడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## పదో తరగతి విద్యార్థులకు అవగాహన కార్యక్రమం



**ఇల్లందు రూరల్ అక్టోబర్ 21 ప్రభాతవార్త :**

పదోతరగతి విద్యార్థులకు కెరీర్ పై మరింత అవగాహన పెంపొందించేందుకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. మంగళవారం మండల పరిధిలోని చల్ల సముద్రం జిల్లా ఉన్నత పాఠశాలలో ఇండియా లిటరసీ ప్రాజెక్టు ఆధ్వర్యంలో కేరీ గైడెన్స్ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో కెరియర్ గైడ్ పంజి జైపాల్ , ప్రోగ్రాం కోఆర్డినేటర్ వాసుదేవచార్యులు విద్యార్థులకు 10వ తరగతి అనంతరం వివిధ కోర్సులు, విద్య అవకాశాలలో ఆసక్తికి అనుగుణంగా కోర్సులు ఎంచుకోవడం అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయుడు నాగేశ్వరరావు మాట్లాడుతూ పదవ తరగతి తర్వాత విద్యార్థులు ఎలాంటి కోర్సులు తీసుకుంటే మంచి ఉద్యోగ భవిష్యత్తు ఉంటుందో అనే అంశంపై అవగాహన కల్పించమన్నారు. కోర్సుల గురించి తెలియజేయడమే కాకుండా ఎల్లప్పుడూ అందుబాటులో ఉండే విధంగా డిజిటల్ రిసోర్స్ చాట్ బాట నెంబర్, హెల్ప్ లైన్ నెంబర్, వెబ్ సైట్ ఉపయోగించి కెరీర్ పై అవగాహన కోసం కార్యక్రమం ఎంతగానో దోహదపడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఇండియా లిటరసీ ప్రాజెక్టు తెలంగాణ చాప్టర్ కోఆర్డినేటర్ డి. రమేష్, ఉపాధ్యాయులు సైదులు, శరత్ బాబు, ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# పేదల పక్షపాతి ప్రజా ప్రభుత్వం..

**- అర్హులైన ప్రతి కుటుంబానికి ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తాం**

**- నేలపట్ల గ్రామ అభివృద్ధికి రూ.6 కోట్ల 31 లక్షల నిధులు మంజూరు**

**- ధర్మతండా గ్రామ అభివృద్ధికి రూ.5 కోట్ల 95 లక్షలు మంజూరు**

**- కూసుమంచి మండలంలో పర్యటించి పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేసిన మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి**

**కూసుమంచి, అక్టోబర్ 21 (ప్రభాతవార్త) :**

పేదల పక్షపాతిగా ప్రజా ప్రభుత్వం పని చేస్తున్నదని రాష్ట్ర రెవెన్యూ, సమాచార పౌరసంబంధాల, గృహ నిర్మాణ శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. మంత్రి, జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టితో కలిసి కూసుమంచి మండలంలో మంగళవారం పర్యటించి పలు రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపనలు చేశారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ నేలపట్ల గ్రామంలో ముదిగొండ రోడ్డు నుంచి కొత్త చెరువు వరకు రూ.2 కోట్ల 75 లక్షలతో బీటి రోడ్డు శంకుస్థాపన చేసుకున్నామని అన్నారు. మునిగేపల్లి నుంచి వీరేంద్రస్వామి దేవస్థానం వయా వెంకటాపురం మీదుగా 8 కిలోమీటర్ల మట్టి రోడ్డు 3 కోట్ల రూపాయలతో మంజూరు చేశామని, త్వరలోనే ఆ పనులకు శంకుస్థాపన చేస్తామని అన్నారు. నేలపట్ల గ్రామంలో 34 లక్షల రూపాయలతో అంతర్గత సీసీరోడ్లు నిర్మించామని, మరో 15 లక్షల రూపాయలు మంజూరు చేయడం జరిగిందని అన్నారు. అంగన్వాడీ భవనానికి 5 లక్షల రూపాయలు, తాగునీటి మరమ్మతు పనులకు రెండు లక్షల రూపాయలు, ప్రజా ప్రభుత్వంలో గడిచిన 22 నెలల కాలంలో 6 కోట్ల 31 లక్షల రూపాయలు నేలపట్ల గ్రామ అభివృద్ధికి మంజూరు చేయడం జరిగిందని అన్నారు. ధర్మతండ గ్రామంలో 3 కోట్ల 75 లక్షలతో బీటీ రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసుకున్నామని అన్నారు. లోక్య తండా నుంచి ధర్మ తండా వరకు కోటి 26 లక్షల రూపాయలతో నిర్మించ తలపెట్టిన రోడ్డు ప్రస్తుతం టెండర్ దశలో ఉందని, వర్షాకాలం లోపు ఆ రోడ్డు శంకుస్థాపన చేస్తామని, రాబోయే వర్షాకాలంలోపు ఈ రోడ్లు పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకొని వస్తామని అన్నారు. గత 22 నెలల కాలంలో ప్రజల ఆశీర్వాదంతో ధర్మతండా గ్రామానికి 46 లక్షలతో అంతర్గత సీసీ రోడ్లు నిర్మించుకున్నామని అన్నారు. 20 లక్షల రూపాయలతో గ్రామ పంచాయతీ భవనం నిర్మించామని, మొత్తం ధర్మతండా గ్రామానికి 5 కోట్ల 95 లక్షల నిధులు అభివృద్ధి కోసం మంజూరు చేయడం జరిగిందని అన్నారు. పేదల ఆశీర్వాదంతో వచ్చిన ప్రజా ప్రభుత్వం పేద కుటుంబాలకు ఉచితంగా 200 యూనిట్ల విద్యుత్తు, ఉగాది నుంచి రేషన్ కార్డు ద్వారా సన్న బియ్యం, నూతనంగా పేద కుటుంబాలకు రేషన్ కార్డుల జారి, పాత రేషన్ కార్డులలో నూతన సభ్యుల పేర్లు నమోదు వంటి అనేక సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తున్నామని అన్నారు. రైతును రాజు చేయడంలో భాగంగా మొదటి ఏడాదిలో 25 లక్షల మంది రైతులకు 21 వేల కోట్ల రూపాయల 2 లక్షల రుణమాఫీ, సన్న వడ్లకు మద్దతు ధరతో పాటు క్వింటాకు 500 రూపాయల బోనస్ అందించామని, ప్రస్తుత సీజన్లో కూడా బోనస్ ఇవ్వడానికి క్యాబినెట్ నిర్ణయించిందని, రాబోయే వారం నుంచి పది రోజులలో కొనుగోలు కేంద్రాలు ప్రారంభిస్తామని తెలిపారు. పేద ప్రజలకు భరోసా, ధైర్యం అందించేలా ఇందిరమ్మ ఇండ్లను ప్రజా ప్రభుత్వం నిర్మిస్తుందని, పేద ప్రజలకు ఇచ్చిన మాట మేరకు మొదటి దఫాలోనే ప్రతి అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలో 3500 చొప్పున రాష్ట్రంలో మొత్తం 4.5 లక్షల ఇందిరమ్మ ఇండ్లు ప్రభుత్వం మంజూరు చేసిందని, మన నేలపట్ల గ్రామంలో మొదటి విడత క్రింద 18 ఇండ్లు మంజూరు చేశామని, పేదలు ఎక్కడా ఇబ్బంది పడకుండా ప్రతి సోమవారం డబ్బులు విడుదల చేస్తున్నామని అన్నారు. పేదల పక్షపాతిగా ఉన్న ప్రజా ప్రభుత్వం ఆర్థికంగా ఎన్ని ఇబ్బందులు వచ్చినా భవిష్యత్తులో కూడా అర్హులైన ప్రతి పేద కుటుంబానికి ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తుందని అన్నారు. కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ నేలపట్ల గ్రామంలో 2 కోట్ల 75 లక్షలతో ముదిగొండ రోడ్డు నుంచి కొత్త చెరువు వరకు, ధర్మతండ గ్రామంలో 3 కోట్ల 75 లక్షలతో ఆర్ అండ్ బి రోడ్డు నుండి వెంకట్రామాపురం ఆర్ అండ్ బి రోడ్డు వరకు వయా ధర్మతండ బి.టి. రోడ్డు నిర్మాణ పనులకు నేడు మంత్రి చేతుల మీదుగా శంకుస్థాపన చేసుకున్నామని అన్నారు. గ్రామాలలో నిర్మించబోయే బీటీ రోడ్ల వల్ల రైతులకు రోడ్ కనెక్టివిటీతో పంట కొనుగోలు కేంద్రాలకు తరలింపునకు వెసులుబాటు కలుగుతుందని, రోడ్డు నిర్మాణ పనులను నాణ్యతతో ఇంజనీరింగ్ అధికారులు వేగవంతంగా పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకొని రావాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ అండ్ బీ ఎస్ఇ యాకోబ్, పీఆర్ ఎస్ఇ వెంకట్ రెడ్డి, ఖమ్మం ఆర్డీవో నర్సింహారావు, పాలేరు నియోజకవర్గ ప్రత్యేక అధికారి రమేష్, వివిధ శాఖల అధికారులు, ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా దీపావళి పండుగ వేడుకలు



**ఇల్లందు అర్బన్, అక్టోబర్ 21, ప్రభాతవార్త :**

బిఆర్ఎస్ పార్టీ వ్యవస్థాపక సభ్యులు, ఉమ్మడి ఖమ్మం జిల్లా మాజీ అధ్యక్షులు దిండిగల రాజేందర్ స్వగృహంలో దీపావళి వేడుకలు అంబరాన్నంటాయి. సోమవారం సాయంత్రం ఇంటిల్లిపాది ఆడపడుచులతో కలసి ఆయన దీపావళి పండుగను ఆనందోత్స వాల మధ్య జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఏడాది దీపావళి పర్వదినాన్ని ఎంతో ఘనంగా నిర్వహించుకుంటామన్నారు. చెడు ఎంత బలంగా ఉన్నా మంచి ఎదుట ఏదో ఒక రోజు పరాజయం పాలవుతుందని నరకాసురుడి వధ తెలియజేస్తుందన్నారు. నాటినుండి నేటి వరకు ప్రజలందరూ దీపావళి పండుగ రోజు తమ ఇళ్ల ఎదుట దీపాలు వెలిగించి సంబరాలు చేసుకోవడం వస్తుందన్నారు. తెలంగాణ రాష్ట్రంతో పాటు ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలని ఆకాంక్షి   ంచారు.

## కామేపల్లి లో ఘనంగా దీపావళి వేడుకలు



కామేపల్లి, అక్టోబర్ 21 ప్రభాత వార్త: కామేపల్లి మండలం లో దీపావళి పండుగను ప్రజలు ఘనంగా జరుపుకున్నారు. చెడుపై మంచి విజయం సాధించినందుకు ప్రతీకగా ఈ పండుగను మండల వ్యాప్తంగా జరుపుకున్నారు.నూతన దుస్తులను ధరించి ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించా రు.ఈ సందర్భం గా మహిళలు ప్రత్యేకంగా లక్ష్మి దేవికి పూజలు నిర్వహిం చారు.సాయంత్రం వేళలో వాకిళ్లముందు అందమైన ముగ్గులు వేసి ప్రమిదలు వెలిగించి రకరకాల రంగుల క్రాకర్లు కాల్చి సందడి చేశారు. రాకెట్లు,పాట్స్ మోతతో ఆకాశం అద్భుతంగా కనిపిం చింది.పిల్లలు,పెద్దలు టపాకా యలు కాల్చి పండుగను సందడిగా జరుపుకున్నారు. టపాసుల ధరలు పెరగడంతో గత ఏడాది కంటే ఈ ఏడాది పండుగ ప్రభావం కొంత తగ్గింది.

## కోడి పందెం స్థావరంపై పోలీస్‌ల దాడి

తల్లాడ, అక్టోబర్ 21, ప్రభాతవార్త: మండల పరిధిలోని కుర్నవల్లి గ్రామ శివారులోగల మామిడితోటలో నిర్వహిస్తున్న కోడి పందెం స్థావరంపై ఎస్సై వెంకట కృష్ణ ఆధ్వర్యంలో పోలీస్ సిబ్బంది దాడి చేశారు. ఈ దాడిలో ఎనిమిది మందిని అదుపులోకి తీసుకుని వారి వద్ద నుండి రెండు మోటార్ సైకిళ్ళు, రూ. 2 వేల నగదు, 1 కోడి పుంజు స్వాధీనపరచుకుని వారిపై కేసు నమోదు చేశారు.

## తహశీల్దార్ కార్యాలయంలో విష సర్పాలు హల్.. చల్ పరుగులు తీసిన అధికారులు, సిబ్బంది.



నేలకొండపల్లి, అక్టోబర్ 21 ప్రభాతవార్త: నిత్యం ప్రజలు, అధికారులతో కళకళలాడే కార్యాలయం విష సర్పాలకు నిలయంగా మారింది. సదరు కార్యాలయం కు వెళ్లాలంటేనే ప్రజలు భయాందోళనలు చెందుతున్నారు. మంగళవారం నేలకొండపల్లి లోని మండల తహసీల్దార్ కార్యాలయం లోకి ఓ పాము ఏకంగా కార్యాలయం లోకి ప్రవేశించి హల్ చల్ చేసింది. దీంతో కార్యాలయంలో పని చేస్తున్న అధికారులు, ఉద్యోగులు, సిబ్బంది ఈ ఆకస్మిక సంఘటనతో తీవ్ర ఆందోళన చెందారు. పాము రాక వలన ఏర్పడిన కలకలం తో అక్కడ ఉన్న అధికారులు, ఉద్యోగులు, సిబ్బంది, వివిధ పనుల నిమ్మిత్తం కార్యాలయంకు వచ్చిన ప్రజలు కార్యాలయం నుంచి బయటకు పరుగులు తీశారు. సదరు పాము వివిధ విభాగాల గదుల లోకి వెళ్లి సంచరిస్తుండటంతో అందరూ ఉలిక్కిపడ్డారు. చివరకు ప్రజలు వెంట బడి సదరు కార్యాలయం లోనే ఆ పామును కర్రలతో కొట్టి చంపివేశారు. తహసీల్దార్ కార్యాలయం చుట్టూ ఉన్న పరిసర ప్రాంతం అంతా పిచ్చి మొక్కలు ఉండటంతో విష సర్పాలకు నిలయంగా మారింది. ఇటీవల కూడ పాములు కార్యాలయం లోకి వచ్చాయి. తహశీల్దార్ కార్యాలయం ఆవరణ పరిశుభ్రంగా లేకపోవటం విష సర్పాలకు నిలయంగా మారింది. ఇటీవల తరచుగా విష సర్పాలు కార్యాలయంలో సంచరిస్తున్నాయని తెలిసినప్పటికీ అధికారుల ఏమాత్రం స్పందించకపోవడం గమనార్హం. ఇప్పటికైనా అధికారులు స్పందించి తగిన చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందని వివిధ గ్రామాల ప్రజలు కోరుతున్నారు.

## శివశత్తుల సేవాసమితి రాష్ట్ర సమావేశాన్ని జయప్రదం చేయండి

తిరుమలాయపాలెం, అక్టోబర్ 21(ప్రభాత వార్త) తిరుమలాయపాలెం మండలం కాకరవాయి గ్రామంలో ఈనెల 23 గురువారం న రాష్ట్ర కోకన్వీనర్ కొత్తపల్లి సరిత ఆధ్వర్యంలో సమ్మక్క సారక్కల గద్దెల వద్ద బహుజన పూజారుల మరియు రాష్ట్ర కమిటీ సమావేశం నిర్వహించబడుతుందని, ఈ కార్యక్రమానికి మండలంలో ఉన్న అందరు శివసత్తులు బహుజన పూజారులు, సాధు సంతులు ,అధిక సంఖ్యలో పాల్గొని ఇట్టి కార్యక్రమాన్ని జయప్రదం చేయవలసిందిగా కొత్తపల్లి సరిత ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యకమానికిరాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు బహుజన పూజారుల శివశక్తుల సేవా సమితి, బాబురావు మహారాజ్ హాజరవుతారని ఆమె తెలిపారు.

## విద్యుత్ అంతరాయానికి సహకరించాలి

అశ్వారావుపేట రూరల్, అక్టోబర్ 21 ప్రభాతవార్త: అశ్వారావుపేట పట్టణ పరిధిలో నేటి నుండి నాలుగు రోజుల పాటు విద్యుత్ అంతరాయం ఏర్పడుతుందని ఇందుకు వినియోగదారులు సహకరించాలని విద్యుత్‌శాఖ అధికారులు మంగళవారం ఓ ప్రకటనలో తెలిపారు. అశ్వారావుపేట పట్టణంలో జరుగుతున్న రోడ్డు విస్తరణ పనులలో భాగంగా కొత్త కరెంటు టవర్స్ మీద 33కెవి, 11కెవి, ఎల్‌టి వైర్స్ వేయడం జరుగుతుందన్నారు. ఈ పనుల్లో భాగంగా నేడు అనగా బుధవారం నుండి శనివారం అనగా ( 22.10.2025 నుండి 25.10.2025 ) వరకూ భద్రాచలం రోడ్‌లోని పోలీస్ స్టేషన్ నుండి పెద్ద రైస్ మిల్, ఓల్డ్ ఆంధ్రాబ్యాంక్ వీధి, దండబత్తుల బజార్, గాంధీ బొమ్మ సెంటర్, ముస్లిం బజార్, చిన్నంశెట్టి బజార్, తూర్పు బజార్, వడ్డెర బజార్, అంబేద్కర్ నగర్, గౌడ బజార్, తిరుమల నగర్, శివయ్య గారి బజార్, గుర్రాల చెరువు రోడ్ బజార్ కు ఉదయం 9గం నుండి మధ్యాహ్నం 1గంట వరకు విద్యుత్ అంతరాయం ఉంటుందని కావున వినియోగదారులు గమనించి సహకరించాలని కోరారు.

## జీఎం ఆఫీస్ ఎదురుగా ప్రమాదం...



.రుద్రంపూర్, అక్టోబర్ 21 ప్రభాతవార్త: యూటర్న్ తీసుకుంటున్న కారు వచ్చి బైక్ ని ఢీ కొట్టిన సంఘటనలో ఇద్దరు యువకులకు గాయాలయ్యాయి. వివరాలిలా ఉన్నాయి... సింగరేణి కొత్తగూడెం ఏరియా 3 ఇంక్లైన్ సమీపంలో నూతన జీఎం ఆఫీస్ ఎదురుగా కొత్తగా ఏర్పాటు చేసిన యూటర్న్ వద్ద మంగళ వారం రోడ్డు ప్రమాదం జరిగింది. కొత్తగూడెం నుంచి టు వీలర్ పై వస్తున్న బత్తుల మహేష్, బత్తుల గోపీచంద్ అనే యువకులకు జీఎం ఆఫీస్ నుంచి బయటకు వస్తున్న కారు యూటర్న్ తీసుకోవడానికి రాంగ్ రూట్లో రావడంతో ఈ ప్రమాదం జరిగింది. దీంతో యువకులు ఇద్దరికీ తీవ్ర గాయాలయ్యాయి. అక్కడ ఉన్న సింగరేణి సిబ్బంది తక్షణమే స్పందించి బులెరో వాహనంలో హాస్పిటల్ కి తరలించారు.

## ఎస్సీ, ఎస్టీ యాట్రాసిటి కేసు నమోదు

పెనుబల్లి, అక్టోబర్ 21, ప్రభాతవా పెనుబల్లిలో 2014లో బీవు నరసింహారావు అనే వ్యక్తి వద్ద సింగరేణి మండలం, అనంతారం తండాకు చెందిన వాంకుడోత్.నరేష్ అనే వ్యక్తి 23 కుంటల భూమిని కొనుగోలు చేశాడని, అట్టి భూమి నాదే అంటూ వి.యం.బంజర్ కు చెందిన పల్లపోతుల.రామకృష్ణారావు, పల్లపోతుల. శ్రీనివాసరావు, పల్లపోతుల. వెంకటేశ్వరరావు అనే వ్యక్తులు తప్పుడు కాగితాలు సృష్టించి భూమి తనదే అని గిరిజనుడైన వాంకుడోతు.నరేష్ ను తప్పుద్రోవ పట్టించారని ఈ విషయంపై ఖమ్మంలోని ఎస్సీ, ఎస్టీ యాట్రాసిటీను కోర్టును నరేష్ ఆశ్రయించగా పై ముగ్గురి పైన కేసు నమోదు చేయమని వి.యం.బంజర్ పోలీస్ లకు ఆదేశాలు రావడంతో కేసు నమోదు చేసి ధర్యాప్తు చేస్తున్నట్లు ఎస్.ఐ కె. వెంకటేష్ తెలిపారు.

## విద్యుత్ షాక్ తగిలి హెల్పర్ మృతి.

..పాల్వంచ రూరల్, అక్టోబర్ 21 ప్రభాతవార్త: పాండురంగాపురం కరంట్ పోల్ పై మరమ్మత్తు చేస్తుండగా విద్యుత్ షాక్ తగిలి హెల్పర్ మల్లం సాంబయ్య మృతి చెందిన సంఘటన మంగళవారం చోటుచేసుకుంది. పాండురంగాపురంలో చేసే ప్రైవేట్ ఎలక్ట్రిషన్ తెలిసిన వాళ్ళ రెండు మూడు రోజుల నుంచి పిలుస్తా ఉంటే ట్రాన్సారం ఆపి లైన్ కలపటానికి వెళ్ళాడు. ఆ సమయంలో పైనున్నటువంటి హెవీ లైన్ పవర్ తాకి కిందపడిపోయాడు. అతనికి సబ్ స్టేషన్ వారికి లైన్మెన్ కి ఎటువంటి సంబంధం లేదు. చనిపోయిన వ్యక్తి ఎలాంటి సమాచారం తెలియవరచలేదని, మరమ్మత్తులకు ఎల్సీ అడగలేదని తెలిపారు. అందువల్ల ఆ గ్రామంలో పెద్దమనుషుల సమక్షంలో ఎవరైతే తమ పని కోసం పిలిచారో వారే లక్షన్నర ఇస్తామని ఒప్పుకుంటాం జరిగింది.

## ఘనంగా దీపావళి వేడుకలు

దమ్మపేట, అక్టోబర్ 21 ప్రభాతవార్త: దీపావళి పర్వదిన వేడుకలను సోమవారం దమ్మపేట మండల వ్యాప్తంగా ప్రజలు ఘనంగా జరుపుకున్నారు. ఈ నేపథ్యంలో దమ్మపేటలో పలు దేవాలయాల్లో భక్తులు విశేష పూజలు జరిపారు. వ్యాపారులు లక్ష్మి పూజలను ఘనంగా నిర్వహించారు. గృహాల్లో మహిళలు ఆకర్షణీయంగా దీపాలు వెలిగించి ప్రదర్శించారు. వివిధ రకాల పిండివంటలను తయారు చేశారు. ఇదిలా ఉండగా బాణసంచా దుకాణాల వద్ద కొనుగోలు దారుల బారులు తీరారు. దీంతో దుకాణాల వద్ద సందడి నెలకొంది. దుకాణాల వద్ద ఎటువంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా ఏర్పాట్లు చేశారు. కాగా సాయంత్రం దీపావళి వేడుకలు అంబరాన్ని తాకాయి. చిన్నారులు, పెద్దలు పలు రకాల బాణసంచా సామగ్రిని కాల్చుతూ సందడి చేస్తూ ఆనందోత్సాహాల మధ్య వేడుకలను






## విద్యార్థుల పారిశ్రామిక సందర్శన

అశ్వారావుపేట టౌన్, అక్టోబర్ 21 ప్రభాతవార్త: అశ్వారావుపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో కంప్యూటర్ కోర్స్ నిర్వహణలో భాగంగా విద్యార్థిని విద్యార్థులు మంగళవారం



"పారిశ్రామిక సందర్శన" నిర్వహించారు. ఈ పారిశ్రామిక సందర్శనకు విద్యార్థిని విద్యార్థులు అనూహ్యస్పందన వచ్చింది. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు పి హరిత మాట్లాడుతూ వృత్తి నైపుణ్యాన్ని పెంపొందించు కోవాలని, వృత్తి పరమైన నైపుణ్యాలు అభివృద్ధి చెందితే జీవనోపాధితో పాటు సమాజంలో మంచి గుర్తింపు వస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో కంప్యూటర్ కోర్స్ ఇంచార్జ్ కె మురళీకృష్ణ, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## వాసవి క్లబ్ ఆధ్వర్యంలో భవ్యశ్రీ లక్ష్మికి సత్కారం

అశ్వారావుపేట రూరల్, అక్టోబర్ 21 ప్రభాతవార్త: రాష్ట్ర స్థాయి చెస్ పోటీలలో సత్తా చాటి జాతీయ స్థాయికి ఎంపికైన పట్టణానికి చెందిన విద్యార్థినిని వాసవిక్లబ్ ఆధ్వర్యంలో ఘనంగా సత్కరించారు. స్థానిక రిపోర్టర్ కేశిబోయిన వీరాంజనేయులు!!రమాదేవి



దంపతుల కుమార్తె భవ్యశ్రీ లక్ష్మీ రాష్ట్ర స్థాయిలో ప్రతిభ కనబర్చి జాతీయ పోటీలకు ఎంపిక కాగా మంగళవారం సదరు విద్యార్థినిని వాసవి క్లబ్ ఆధ్వర్యంలో సత్కరించి అభినందించారు. ఈ సందర్భంగా క్లబ్ సభ్యులు మాట్లాడుతూ ఇలాంటి విజయాలు ఎన్నో సాధించాలని తల్లిదండ్రులకు, అశ్వారావుపేటకు ఇంకా మంచి పేరు తీసుకు రావాలని అన్నారు. ఈ కార్యక్రమంలో వాసవిక్లబ్ ప్రెసిడెంట్ సత్యవరపు బాలగంగాధర్, రీజనల్ చైర్మన్ బోగవల్లి రాంబాబు, కోశాధికారి కుమార్ రాజా, మాజీ అధ్యక్షులు జల్లిపల్లి దేవరాజు, శీమకుర్తి సుబ్బారావు, బొమ్మ రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# దట్టమైన పొదలు చెట్లు ముళ్ళ కంపలతో మూసుకుపోయిన ఆర్ అండ్ బి రహదారి

## తీవ్ర ఇబ్బందులు పడుతున్న ప్రయాణికులు, ప్రజలు, రైతులు

*కామేపల్లి, అక్టోబర్ 21 (ప్రభాతవార్త):*

అధికారులకు ఎన్నిసార్లు విన్నవించిన కనీసం పట్టించుకున్న పాపాన పోలేదు... ఈ ఆర్ అండ్ బి రహదారి గుండా ప్రయాణం అంటేనే రైతులు, ప్రజలు, ప్రయాణికులు... తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు... కానీ వారి ఇబ్బందులను చూడలేక ఓ యువకుడు నడుం బిగించి ముందుకు వచ్చి తన సొంత ఖర్చులతో రహదాన్ని శుభ్రం చేయించాడు. దీంతో ఈ ప్రాంత ప్రజలు, ప్రయాణికులు, రైతులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు... వివరాలు ఇలా ఉన్నాయి డోర్నకల్ నుండి పండితాపురం ( వయా బండిపాడు) ఆర్ అండ్ బి రహదారి కి ఇరువైపులా చెత్త చెదారం,



చెట్లు ముళ్ళపొదలు దట్టంగా అల్లుకొని ఉండటంతో ఈ రహదారి గుండా రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు కలుగుతున్నాయి. రాత్రి వేళలో వచ్చే వాహనాలు కనపడకపోవడంతో ఎదురు ఎదురుగా ఢీకొని పలు ప్రమాదాలు జరిగాయి. పలువురు తీవ్రంగా గాయపడ్డారు. ఇప్పటికి ఇలాంటి ప్రమాదాలు జరుగుతూనే ఉన్నాయి. ఇక్కడి ప్రజలు, రైతులు, ప్రయాణికులు ఈ రహదారి విషయాన్ని సంబంధిత ఆర్ అండ్ బి అధికారులకు ఎన్నిసార్లు విన్నవించిన వారు స్పందించకపోవడంతో. బండిపాడు గ్రామానికి చెందిన యువకుడు ఇందిరమ్మ కమిటీ సభ్యుడు గుగులోతు రవి తన సొంత ఖర్చులతో రహదారి వెంట ఉన్న చెత్త, చెదారం, చెట్ల కొమ్మలు, ముళ్ల పొదలను మంగళవారం తొలగించారు. దీంతో పలువురు రైతులు, ప్రయాణికులు, ప్రజలు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. రవి దాతృత్వాన్ని పలువురు గ్రామస్తులు, రైతులు, ప్రయాణికులు ప్రశంసిస్తున్నారు. ఈ సందర్భంగా రవి మాట్లాడుతూ నిరంతరం ప్రజల కష్టసుఖాల్లో పాలు పంచుకోవాలనే సంకల్పంతో ముందు సాగుతున్నామని తెలిపారు. రానున్న కాలంలో రుక్కి తండ గ్రామ పంచాయతీ లో ఉన్న గ్రామాలను అన్ని రంగాల్లో అభివృద్ధి చేయడమే తన లక్ష్యమని ఆ ధ్యేయంతో ముందుకు సాగుతానని వెల్లడించారు.

# స్థానిక ఎన్నికలలో ముగ్గురు పిల్లల నిబంధన రద్దు

## స్థానిక రాజకీయాలపై ప్రభావం.

*ఏన్కూరు, అక్టోబర్21, ప్రభాత వార్త*

:ఇద్దరు కంటే ఎక్కువ సంతానం ఉన్నవారు స్థానిక సంస్థల ఎన్నికలలో పోటీ చేసేం దుకు మార్గం సుగమమైంది. రాష్ట్ర మంత్రిమండలి తాజా నిర్ణయంతో..30 ఏళ్లగా ఎదురుచూస్తున్న వారి నిరీక్షణకు తెరపడింది. ముగ్గురు పిల్లలు అంతకంటే ఎక్కువ ఉన్నవారు స్థానిక సంస్థల ఎన్నికలలో పోటీ చేయడానికి అవకాశం కల్పిస్తూ రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించింది. గతంలో ముగ్గురు పిల్లలు సంతానం ఉన్న అభ్యర్థులు స ర్పంచ్ ఎన్నికలలో పాల్గొనడానికి అనర్హులుగా ఉండేవారు. అయితే ఈ నిబంధనల ను రద్దు చేయడం ద్వారా వీరికి కూడా పోటీ హక్కు కల్పించడం చట్టపరంగా ఆమో దించబడింది. ఇప్పటి వరకు ముగ్గురు పిల్లలు ఉన్న అభ్యర్థులు పోటీకి అర్హత లేని కారణంగా..తమ రాజకీయ ప్రతిభను ప్రజా మద్దతు పొందించే అవకాశాన్ని కోల్పో యేవారు. 30 ఏళ్లగా ఎన్నికలలో పోటీ చేయడానికి వీలు లేని రాజకీయ నాయకులు.. స్వచ్ఛంద సంస్థల




సభ్యులు ఆనంద ములో మునిగి తేలుతున్నారు. ఎన్నికలలో డబ్బులు ఖర్చు పెట్టి ఆనవాయితీ ప్రారంభం ఆవడంతో ఇద్దరు పిల్లలు అంతకంటే తక్కువ ఉన్న వారిని.. డబ్బులు ఉన్నవారిని వెతికి ఎన్నికలలో నిలబెట్టే పరిస్థితులు గత 30 ఏళ్ల నుంచి నడుస్తూ వస్తున్నాయి. కుటుంబ నియంత్రణ చర్యల్లో భాగంగా..ఇద్దరు కంటే ఎక్కువ సంతానం ఉన్న..వ్య క్తులు ఎన్నికలలో పోటీకి అనర్హులుగా పేరుకొంటూ..1994లో చేసిన చట్టం 1995లో అప్పటి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వంలో తీసుకున్న ఈ నిర్ణయాన్ని రాష్ట్రాలు ఏర్పాటు అయిన ఇప్పటివరకు అలాగనే కొనసాగు వస్తున్నాయి. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వ ఏర్పడిన నాటి నుంచి ఇద్దరు పిల్లల నిబంధనను ఎత్తివేస్తామని ప్రచారం జరిగిన కా ర్యరూపం దాల్చలేదు. ఎంతమంది పిల్లలు ఉన్నా పోటీ చేసే అవకాశం కల్పిస్తున్నట్లు ప్రకటించడంతో తా ము సైతం అంటూ ఎన్నికలలో పోటీకి సిద్ధమవుతున్నారు. .ఈ నిర్ణయం తెలంగాణలో స్థానిక రాజకీయాల లో గణనీయమైన మార్పును తీసుకు రాగలదు. ముగ్గురు పిల్లలున్న అభ్యర్థులు పో టీ చేయడం ద్వారా..గ్రామీ ణ..పట్టణ ప్రాంతాలలో ప్రజలకు మరింత ప్రత్యక్ష ప్రతి ని ధులను ఎంచుకునే అవకాశాలు పెరుగుతున్నాయి. .గ్రామీణ ప్రాంతాలలోని ప్రజలు ఈ నిర్ణయాన్ని సానుకూలంగా స్వీకరించి..స్థానిక రాజకీయా లలో మరింత భాగస్వామ్యం కోరుతున్నారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వం తీసుకున్న ఈకొత్త మార్పు స్థానిక స్థా యిలో ప్రజల పాలనలో మరింత భాగస్వామ్యాన్ని..నూతన ప్రతిభలకు అవకాశాన్ని న కల్పించడం ద్వారా తెలం గాణ రాష్ట్రంలో స్థానిక రాజకీయాల పరిపాటిని మారు స్తుందని విశ్లేషకులు భావిస్తున్నారు.

# ఆనందోత్సవాలతో..దీపావళి పర్వదిన వేడుకలు.

*ఏన్కూరు, అక్టోబరు 21,ప్రభాత వార్త*

:మండల పరిధిలోని 25 గ్రామపంచాయతీలలో ప్రజలు అత్యంత ఆనంద ఉత్స వాలతో దీపావళి పర్వదిన వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. ప్రతి ఇంట్లో బంధువులు..ఆడబిడ్డల రాకతో..దీపావళి పండుగ సంబరాలు జరుపుకున్నారు. వే నవేల దీపపు కాంతులు..బారులు తీరిన దీపాల వరుసలు.. వాడవాడల కాంతి పూ జాలను వెదజల్లాయి. మిరు మిట్లు కొలిపే కాంతులు మధ్య టపాసుల



మోతలతో వి విధ రంగుల బాణసంచా పేలుళ్లల వెలుగులతో గ్రామాలన్ని దద్దరిలాయి. ఇండ్లల్లో వ్యాపార సముదాయాలలో లక్ష్మీ మ్మ పూజలు.. వ్రతాలు..పూజా కార్యక్రమాలు నిర్వహించారు.



ప్రత్యేకించి నోములు..వ్రతాలు ఉన్న వారంతా తమ ఇ ళ్లల్లోకి పురోహితులను పిలిచి వేద మంత్రోచ్ఛరణాల మధ్య లక్ష్మీ మ్మ పూజలతో పాటు వేదారీశ్వర..సత్యనారాయణ స్వామి వ్రతాలను.. వ్యాపార యజమానులు..శ్రీ మహ లక్ష్మి మ్మ అమ్మవారికి ప్రత్యేక పూజాకార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం గ్రామాల లోని వివిధ దేవాలయాలకు వెళ్లి స్వామివార్లకు భక్తులు అభిషేకాలు..ప్రత్యేక పూజలు నిర్వహించారు. వివిధ గ్రామాలలో..కాలనీలలో రంగు రంగుల వి ద్యుత్ దీపాలతో అలంకరించి బాణసంచాను కాల్చి దీపావళి వేడుకలను ఉత్సా హ ముగా జరుపుకున్నారు. టపాసుల దుకాణాలు వద్ద ప్రజలతో జన సంద్రంగా మారిపోయాయి. అధిక ధరలకు టపాసులు విక్రయించడంతో ప్రజలు ని ట్టూర్చారు. తప్పని సరి పరిస్థితుల్లో తమ శక్తి కొలది మేరకు టపాసులు కొనుగోలు చేశారు. ఉదయం..రాత్రి వేళల్లో కుటుంబ సమేతం గా



సేమియాలు..స్వీట్స్..మిఠాయిలు తింటూ..నోరు తీపి చేసుకున్నారు. పుట్టింటికి వచ్చిన ఆడప డుచులు ఈ పండుగలో భాగస్వాములు అయ్యారు. నిరంతరం అజ్ఞానానికి ప్రత్యేకమైన చిమ్మ చీకటిని పారద్రోలి..ఆనందా నికి ఉత్సా హానికి చిహ్నమైన కాంతిని చూపే.. దివ్య వెలుగుల దీపావళి పండుగను ఉద్దేశించి మహిళలు శ్రీ లక్ష్మీ మ్మదేవికి ప్రత్యేక పూజలు చేసి..సాయంత్రం..రాత్రి వేళల్లో పిల్లలు..పెద్దలు అంత కలిసి తారాజువ్వలు..కాకరపు వత్తులు.. విష్ణు చక్రాలు..భూ చక్రాలు..వెన్నెల మడుగులు.. మతాబులు..చిచ్చుబుడ్లు తదితర బాణాసంచాను కా ల్చారు. మహిళలు గృహాల ముందు వరుసగా పేర్చిన దీపాలతో వెలుగులు విరజి మ్మాయి.




# నేటి నుండి కామేపల్లి లో కార్తీక మాస ఉత్సవాలు

*కామేపల్లి, అక్టోబర్ 21 ప్రభాత వార్త:*



శివునికి అత్యంత ప్రీతి పాత్రమైనకార్తీక మాస ఉత్స వాలు ఈనెల 22 నుండి నవంబర్ 20వ,తేదీ వరకు నిర్వహిస్తున్నట్లు ఆలయ కమిటీ అధ్యక్షులు గొట్టిపర్తి శివాజీ మంగళవారం తెలిపారు. స్థానిక బాలత్రిపుర సుందరి ఇష్టకామేశ్వరి స్వామి దేవాలయం ప్రాంగణంలోని గురు మందిరంలో కార్తీక మాసం ను పురస్కరించుకొని నిత్యం శివునికి రుద్రాభిషేకం, అష్టోత్తర శతనామ పూజలు జరుగుతాయని అదే విధంగా విశేష దినములైన నాగుల చవితి సోమవారాలు ఏకాదశి కార్తీక పౌర్ణమి మాస శివరాత్రి వంటి ప్రత్యేక రోజులలో విశేష పూజలు నిర్వహిస్తారని ఈ సందర్భంగా శివాభిషేకం చేయించుకోదలచినవారు కమిటీ వారిని సంప్రదించాలని అదే విధంగా శివారాధన చేసి దేవునికి కృపకు పాత్రులు కావాల్సిందిగా ఆయన విజ్ఞప్తి చేశారు.

# పదవ తరగతి పూర్వ విద్యార్థుల అపూర్వ కలయిక



*వైరా అక్టోబర్ 21 (ప్రభాతవార్త)*

మధు విద్యాలయం,వైరా 19992000 సంవత్స రపు, పదవ తరగతి పూర్వ విద్యార్థుల 25వసంతాల సిల్వర్ జూబిలీ ఆత్మీయ సమ్మేళనం ఖమ్మం పట్టణం లో గల శ్రీ శ్రీ హోటల్ లో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అమెరికా, లండన్, బెంగళూరు,చెన్నై, హైదరాబాద్ వంటి వివిధ ప్రాంతాలలో స్థిరపడిన పూర్వ విద్యార్థులు (80 మంది) పాల్గొని,తమ పాఠశాల రోజుల మధుర జ్ఞాపకాలను గుర్తు చేసుకొంటూ ఆటలు పాటలతో ఒక రోజంతా చిన్నపిల్లలు లాగ మారిపోయారు. అంతే కాకుండా 1999 2000 మధు విద్యాలయం పూర్వ విధార్థులు గా ఒక వాట్సాప్ గ్రూప్ ను ఏర్పాటు చేసుకొని కరోనా సమయం నుంచి ఆపదలో ఉన్న తమ మిత్రుల కుటుంబాలను ఆదుకొంటున్నారు. అలాగే వీరినుంచి శాశ్వతంగా దూరమైన మిత్రులని (ఒక ఏఐ వీడియో ద్వారా) స్మరించుకొని, ఇందులో భాగంగా ఈ సిల్వర్ జూబిలీ కార్యక్రమానికి గుర్తుగా వీరితో పాటు చదువుకున్న మిత్రులు ఎవరైతే శాశ్వతంగా దూరమాయ్యారో. వారి పిల్లలకు (6 గురు) వారి చదువుల అవసరాల నిమిత్తం 30,000 రూపాయలు ఆర్థిక సహాయం అందించడం జరిగినది. చివరిగా కమిటీ సభ్యులు, సిల్వర్ జూబిలీ వేడుక జ్ఞాపకంగ ఏర్పాటు చేసిన గిఫ్ట్, గ్రూప్ ఫోటో తో పాటు దీపావళి పండుగా సందర్భంగా ఒక మిఠాయి బాక్స్ తీసుకొని, మళ్ళీ ఎప్పుడు వస్తుందో ఈ రోజు అనుకుంటూ బాధాతప్త హృదయాలతో ఒకరికొకరు వీడ్కోలు పలుకుతూ ఈ ఆత్మీయ సమ్మేళనంను ముగించడం జరిగినది. ఈ కార్యక్రమం విజయవంతం కావడానికి సహకరించిన్న కమిటీ మిత్రులకు ప్రతి ఒక్కరు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేసారు.

# యంత్ర పరికరాల కోసం దరఖాస్తు చేసుకోండి..

*కొణిజర్ల అక్టోబర్ 21 ప్రభాత వార్త:*



రైతులు వ్యవసాయ యంత్ర పరికరాల కోసం ఈ నెల 24వ తారీకు లోపు దరఖాస్తులు చేసుకోవాలని స్థానిక కొణిజర్ల మండల వ్యవసాయ అధికారి దొడ్డిగార్ల బాలాజి మంగళవారం ఓ ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వ్యవసాయ యాంత్రికరణలో భాగంగా యంత్ర పరికరాలను ఎస్సి,ఎస్టీలకు 50 శాతం ఇతరులకు 40 శాతం సబ్సిడీ రాయితీతో రైతులకు అందించడం జరుగుతుందని తెలిపారు. ఇట్టి పరికరాలైన బ్యాటిరి, థైవాన్ స్ప్రేఎర్స్, ట్రాక్టర్ పని ముట్లు, రోటావిడర్స్, బ్రష్ కటర్స్, స్టాబేలర్స్, పవర్ వీడర్లు, కావలిసిన రైతులు మీమీ క్లస్టర్ పరిధిలో గల రైతు వేదికలో వున్న ఏఈఓలను సంప్రదించి దరఖాస్తు చేసుకోవాలిని సూచించారు. ఇట్టి సదావకాశం ఈ నెల 24 తో ముగుస్తుంది తెలిపారు.

## గ్రూపు వన్ విజేత గోలి హిమవర్షిణికి సృజన అభినందన....

**సత్తుపల్లి అక్టోబర్ 21 ప్రభాతవార్త:**

సత్తుపల్లి పట్టణానికి చెందిన గోలి శ్రీనివాసరెడ్డి,ఉషారాణి దంపతుల కుమార్తె గ్రూపు వన్ లో డియస్పీగా ఎంపిక అయిన గోలి హిమవర్షిణిని సృజన సాహితీ సమాఖ్య మంగళవారం అభినందించింది.శిక్షణ నిమిత్తం హైదరాబాదు వెళుతున్న హిమ వర్షిణికి నిర్వాహకులు శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పట్టుదలతో చదివి పోలీస్ అధికారిణిగా ఎంపిక అయిన అవకాశాన్ని ప్రజా సేవకు వినియోగించాలని ఆకాంక్షి ంచారు.హిమవర్షిణిని శాలువా,పుష్పగుచ్చాలతో అభినందించి సృజన ప్రచురణ సాహిత్యాన్ని అందచేసారు. ఈ



కార్యక్రమంలో గోలి శ్రీనివాసరెడ్డి, ఉషారాణి దంపతులతో పాటు సృజన నిర్వాహకులు రామకృష్ణ, మధుసూదన రాజు, పసుపులేటి నాగేశ్వరరావు

## ఈ కేవైసీ త్వరితగతిన పూర్తి చేయాలి

**కల్లూరు, అక్టోబర్ 21, ప్రభాతవార్త:**

కల్లూరు మండల పరిధిలోని 23 గ్రామపంచాయతీలలో 14,000 మంది ఉపాధి హామీ కూలీల జాబితా ఇందిరమ్మ గృహ నిర్మాణ జాబితా, ప్లాంటేషన్ కార్యక్రమం, మరుగుదొడ్ల కార్యక్రమాల ఈ కేవైసీ త్వరితగతిన పూర్తి చేయాలని అదేవిధంగా ఇందిరమ్మ గృహ నిర్మాణాలు 658 దశల్లోనిర్మాణ దశలో ఉన్నాయని వాటికి సంబంధించిన జాబితాను కూడా పూర్తిస్థాయిలో ఆన్లైన్ చేసి పొందుపరచాలని తెలిపారు. ఆధార్, బ్యాంకు ఖాతాలు ఈ కేవైసీ చేయాలని ఉపాధి హామీ ఏపీవో హేమమాలిని ఈజీఎస్ జేఈ పుల్లారావు లతోపాటు టెక్నికల్ అసిస్టెంట్లను కోరారు. ఈ నెల చివరి కల్లా పూర్తి చేసి లక్ష్యాలను సాధించి ఆన్లైన్లో పొందుపరచాలని వారికి



తెలిపారు ఈ కేవైసీ లో నిర్లక్ష్యం చేస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ సందర్భంగా ఉపాధి హామీ కార్యాలయంలో సమీక్ష సమావేశం ఎంపీడీవో చంద్రశేఖర ఆధ్వర్యంలో జరిగింది.

## భరణిపాడు నుండి పర్వతాపురం రహదారి గుంతలమయం

**వేంసూర్, అక్టోబర్ 21, ప్రభాతవార్త:**

వేంసూరు మండలంలోని భరణిపాడు నుంచి ఏలూరు జిల్లా పర్వతాపురం వెళ్లే ప్రధాన రహదారి బురదమయంగా మారడంతో వాహనదారులు, స్థానికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. నిత్యం వేలాది వాహనాలు తిరిగే ఈ రోడ్డుపై పెద్ద పెద్ద గుంతలు ఏర్పడి, బురదతో నిండిపోతున్నాయి. దీనివలన కింద పడి పలువురు గాయపడిన ఘటనలు చాలా ఉన్నాయని స్థానికులు తెలిపారు.అధికారులు తక్షణమే స్పందించి,రోడ్డుకు మరమ్మతులు చేపట్టాలని వారు డిమాండ్ చేస్తున్నారు.



# పత్తి రైతులను ఆదుకునేందుకు పటిష్ట కార్యాచరణ

**- రాష్ట్ర రెవెన్యూ, సమాచార పౌరసంబంధాలు, గృహ నిర్మాణ శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి..**

**- తిరుమలయపాలెం మండలం గోల్ తండాలో ఏర్పాటు చేసిన సీసీఐ సెంటర్ ప్రారంభించిన మంత్రి పొంగులేటి**

**తిరుమలాయపాలెం, అక్టోబర్ 21(ప్రభాతవార్త):**



పత్తి రైతులను ఆదుకునేందుకు రాష్ట్ర ప్రభుత్వం పటిష్ట కార్యాచరణ అమలు చేస్తున్నదని రాష్ట్ర రెవెన్యూ, సమాచార పౌరసంబంధాలు, గృహ నిర్మాణ శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి అన్నారు.తిరుమలాయపాలెం మండలం గోల్ తండ గ్రామంలోని శ్రీ భాగ్యలక్ష్మి కాటన్ ఇండస్ట్రీస్ లో ఏర్పాటు చేసిన సీసీఐ పత్తి కొనుగోలు కేంద్రాన్ని రాష్ట్ర మార్కెటింగ్ శాఖ సంచాలకులు జి. లక్ష్మీ బాయి తో కలిసి ప్రారంభించారు.ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ, ప్రస్తుత వానాకాలం సీజన్ 2025లో మొట్టమొదటి సిసిఐ కేంద్రం పాలేరు నియోజకవర్గం తిరుమలయపాలెం మండలంలో ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. ప్రస్తుత సీజన్ లో అతి భారీ వర్షాలు పడిన కారణంగా రైతులకు దిగుబడి తగ్గిపోయిందని అన్నారు. పత్తి రైతులను ఆదుకునేందుకు ప్రభుత్వం సిసిఐ ద్వారా మద్దతు ధరకు పత్తి కొనుగోలు చేసేందుకు ఏర్పాట్లు చేశామని అన్నారు. రైతులకు పత్తి పై మద్దతు ధర గిట్టుబాటు అవడం లేదని, దీనిపై పత్తి పంట మద్దతు ధర పెంచాలని రాబోయే పార్లమెంటు



సెషన్ లో ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీతో సమన్వయం చేసుకుంటూ పత్తికి మద్దతు ధర పెంచే విషయం చర్చను లేవదీసి, పత్తి మద్దతు ధర పెంపుకు కృషి చేస్తామని అన్నారు.తేమ పేరుతో రైతులను అనవసరంగా ఇబ్బందులు పెట్టాలని చూస్తే ప్రభుత్వం ఎట్టి పరిస్థితుల్లో ఉపేక్షించదని మంత్రి స్పష్టం చేశారు. ప్రతి సిసిఐ కేంద్రం వద్ద వచ్చే అభ్యంతరాలను పరిష్కరించేందుకు స్థానిక వ్యవసాయ రెవెన్యూ, పోలీస్ అధికారులతో కమిటి ఏర్పాటు చేశామని అన్నారు.రైతులకు ఎవరైనా అన్యాయం చేయాలని చూస్తే స్థానిక కమిటీ చర్యలు తీసుకుంటుందని అన్నారు. ప్రతి వ్యవసాయ అధికారి వద్ద తేమ యంత్రాలు ఏర్పాటు చేశామని, రైతుల పొలాల వద్ద తేమ శాతం పరిశీలించేలా చర్యలు తీసుకోవాలని, ఇంటి వద్దే ఆన్ లైన్ లో స్లాట్ బుకింగ్ ఎలా చేసుకోవాలి అనే దానిపై రైతులకు అవగాహన కల్పించాలని మంత్రి వ్యవసాయ అధికారులకు సూచించారు. పత్తి రైతులకు నష్టం చేయాలని ఏ అధికారి ప్రయత్నించిన కఠిన చర్యలు తీసుకుంటామని మంత్రి స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో మద్దులపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ హరినాథ బాబు, జిల్లా మార్కెటింగ్ అధికారి అలీమ్, ఖమ్మం ఆర్డీవో నర్సింహారావు, ఆత్మ కమిటీ చైర్మన్ శివరామకృష్ణ, డిసిసిబి డైరెక్టర్ బి. రాజశేఖర్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు బెల్లం శ్రీను మాజీ ఎంపీపీలు కొప్పుల అశోక్, బోడ మంగీలాల్ నాయక్,ఆత్మ కమిటీ డైరెక్టర్లు వనవాసం నరేందర్ రెడ్డి.వార వెంకటేశ్వర్లు,జడల నాగేష్ ప్రజా ప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు,





## బుగ్గపాడు గ్రామ ప్రజలసమస్యలు పరిశీలించిన డాక్టర్ మట్ట...

**- సీతారామ కాలవల సర్వేను అడ్డుకున్న రైతులు..**



**సత్తుపల్లి అక్టోబర్ 21 ప్రభాతవార్త :**

సత్తుపల్లి మండలం బుగ్గపాడు గ్రామ ప్రజలు ఎదుర్కొంటున్న వివిధ రకాల సమస్యలను రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద విజయ్ కుమార్ కు వివరించగా మంగళవారం అధికారులతో ఆయన పర్యటించారు. భుగ్గపాడు పంచాయతీలోని గాంధీనగరం, నేపాల్ కాలనీ, తదితర ప్రాంతాల్లో ఇళ్ల స్థలాలు లేని నిరుపేద ప్రజలు సమస్యలను అడిగి తెలుసుకున్నారు. శిథిలావస్థలో ఉన్న క్లస్టర్ బిల్డింగును అధికారులు తో ఆయన పరిశీలించారు. గాంధీనగర్ ,నేపాల్, కాలనీలో ఇల్లు స్లాబ్ లో దెబ్బతిని వర్షాలు కురుస్తున్న వాటిని ఆయన పరిశీలించారు. భుగ్గపాడు,గాంధీనగర్ కాలనీలోని ప్రభుత్వ పాఠశాలల, అంగన్వాడి పాఠశాలలనుపరిశీలించి చిన్నారులు, విద్యార్థులతో కొద్దిసేపు ఆయన ముచ్చటించారు. సంవత్సరాలతరబడి పెండింగ్లో ఉన్న భూ సమస్యలను రెవిన్యూఅధికారులు, ఫారెస్ట్ అధికారులు సంయుక్త ఆధ్వర్యంలో సర్వే నంబర్లు పరిశీలించే సమగ్రంగా ప్రభుత్వానికి తెలియజేయాలని డాక్టర్ దయానంద అధికారులు కు సూచించారు. అభివృద్ధికి వెనుకపడ్డ బుగ్గపాడు గ్రామ అభివృద్ధి కోసం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, జిల్లా మంత్రులు బట్టి విక్రమార్క, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, తుమ్మల నాగేశ్వరావు, ఎమ్మెల్యే డాక్టర్ మట్ట రాగమయి దయానంద్ల దృష్టికి తీసుకెళ్లి అభివృద్ధి చేయనున్నట్లు ఆయన గ్రామస్తులకు వివరించారు.

**- కాలవలు సర్వే అడ్డుకున్న రైతులు...**

సీతారామ మెయినకాలువ నుంచి పిల్ల కాలువల ఏర్పాటు చేయటానికి సర్వే చేయటానికి మంగళవారం వచ్చిన అధికారులకు బుగుపాడు ప్రాంత రైతులు అడ్డుకున్నారు. మా భూములు లో నుంచి వెళ్లే ఈ సీతారామ కాలువ మాకు అవసరం లేదని మాకు ఉన్న అతి తక్కువ భూములు లో నుంచి ఈపనులను చేయనీయమని అడ్డుకున్నారు. ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్తాము అప్పుడు దాకా సర్వే చేయనీయమని అధికారులను రైతులు అడ్డగించారు. దీంతో అధికారులు వెను తిరిగి వెళ్ళిపోయారు. డాక్టర్ వెంట ఏఎంసీ చైర్మన్ దోమఆనందబాబు, ఎమ్మార్వో పున్నం సత్యనారాయణ, ఎంపీడీవో సిహెచ్ నాగేశ్వరరావు, ఆర్ హరి ప్రసాద్ ,కాంగ్రెస్ నాయకులు రైతులు పాల్గొన్నారు.



# పత్తి రైతులను ఆదుకునేందుకు పటిష్ట కార్యాచరణ.

## రాష్ట్ర రెవెన్యూ, సమాచార పౌరసంబంధాల, గృహ నిర్మాణ శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి..

## తిరుమలయపాలెం మండలం గోల్ తండాలో ఏర్పాటు చేసిన సీసీఐ సెంటర్

**తిరుమలాయపాలెం, అక్టోబర్ 21(ప్రభాత వార్త)**

పత్తి రైతులను ఆదుకునేందుకు రాష్ట్ర ప్రభుత్వం పటిష్ట కార్యాచరణ అమలు చేస్తున్నదని రాష్ట్ర రెవెన్యూ, సమాచార పౌరసంబంధాల, గృహ నిర్మాణ శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి అన్నారు.తిరుమలాయపాలెం మండలం గోల్ తండ గ్రామంలోని శ్రీ భాగ్యలక్ష్మి కాటన్ ఇండస్ట్రీస్ లో ఏర్పాటు చేసిన సీసీఐ పత్తి కొనుగోలు కేంద్రాన్ని రాష్ట్ర మార్కెటింగ్ శాఖ సంచాలకులు జి. లక్ష్మీ బాయి తో కలిసి ప్రారంభించారు.ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ,!! ప్రస్తుత వానాకాలం సీజన్ 2025లో మొట్టమొదటి సిసిఐ కేంద్రం పాలేరు నియోజకవర్గం తిరుమలయపాలెం మండలంలో ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. ప్రస్తుత సీజన్ లో అతి భారీ వర్షాలు పడిన కారణంగా రైతులకు దిగుబడి తగ్గిపోయిందని అన్నారు. పత్తి రైతులను ఆదుకునేందుకు ప్రభుత్వం సిసిఐ ద్వారా మద్దతు ధరకు పత్తి కొనుగోలు చేసేందుకు ఏర్పాట్లు చేశామని అన్నారు. రైతులకు పత్తి పై మద్దతు ధర గిట్టుబాటు అవడం లేదని, దీనిపై పత్తి పంట మద్దతు ధర పెంచాలని రాబోయే పార్లమెంటు సెషన్ లో ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీతో సమన్వయం చేసుకుంటూ పత్తికి మద్దతు ధర పెంచే విషయం చర్చను లేవదీసి, పత్తి మద్దతు ధర పెంపుకు కృషి చేస్తామని అన్నారు.తేమ పేరుతో రైతులను అనవసరంగా ఇబ్బందులు పెట్టాలని చూస్తే ప్రభుత్వం ఎట్టి పరిస్థితుల్లో ఉపేక్షి ంచదని మంత్రి స్పష్టం చేశారు. ప్రతి సిసిఐ కేంద్రం వద్ద వచ్చే అభ్యంతరాలను పరిష్కరించేందుకు స్థానిక వ్యవసాయ రెవెన్యూ, పోలీస్ అధికారులతో కమిటీ ఏర్పాటు చేశామని అన్నారు.రైతులకు ఎవరైనా అన్యాయం చేయాలని చూస్తే స్థానిక కమిటీ చర్యలు తీసుకుంటుందని అన్నారు. ప్రతి వ్యవసాయ అధికారి వద్ద తేమ యంత్రాలు ఏర్పాటు చేశామని, రైతుల పొలాల వద్ద తేమ శాతం పరిశీలించేలా చర్యలు తీసుకోవాలని, ఇంటి వద్దే ఆన్ లైన్ లో స్లాట్ బుకింగ్ ఎలా చేసుకోవాలి అనే దానిపై రైతులకు అవగాహన కల్పించాలని మంత్రి వ్యవసాయ అధికారులకు సూచించారు. పత్తి రైతులకు నష్టం చేయాలని ఏ అధికారి ప్రయత్నించిన కఠిన చర్యలు తీసుకుంటామని మంత్రి స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో మద్దులపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ హరినాథ బాబు, జిల్లా మార్కెటింగ్ అధికారి అలీమ్, ఖమ్మం ఆర్డీవో నర్సింహారావు, ఆత్మ కమిటీ చైర్మన్ శివరామకృష్ణ, డిసిసిబి డైరెక్టర్ బి. రాజశేఖర్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు బెల్లం శ్రీను మాజీ ఎంపీపీలు కొప్పుల అశోక్, బోడ మంగీలాల్ నాయక్,ఆత్మ కమిటీ డైరెక్టర్లు వనవాసం నరేందర్ రెడ్డి.వార వెంకటేశ్వర్లు,జడల నాగేష్!!ప్రజా ప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



## జర్నలిస్టు రమేష్ కు మాతృవియోగం..

**రమేష్ కుటుంబాన్ని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే కందాళ ఉపేందర్ రెడ్డి**

**నివాళులర్పించిన కూసుమంచి మండల జర్నలిస్టులు**

**కూసుమంచి, అక్టోబర్ 21 (ప్రభాతవార్త) :**

కూసుమంచి మండలం జక్కేపల్లి ఎస్సీ కాలనీ మాజీ సర్పంచ్ రాయబారపు స్వాతి భర్త,జర్నలిస్ట్ రమేష్ కు మాతృవియోగం జరిగింది. రమేష్ తల్లి కొండమ్మ సోమవారం సాయంత్రం అనారోగ్యంతో బాధపడుతూ ఇంటివద్ద తుదిశ్వాస విడిచారు. విషయం తెలుసుకున్న కూసుమంచి మండలం జర్నలిస్టు కమిటీ సభ్యులు కొండమ్మ భౌతికకాయానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా రమేష్ ను ఓదార్చి కుటుంబ సభ్యులను పరామర్శించారు. కొండమ్మ ఆత్మకు శాంతి చేకూరాలని, ప్రగాఢ సానుభూతి, సంతాపం వ్యక్తం చేశారు. రమేష్ ను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే కందాళ.. బీఆర్ఎస్ పార్టీ నాయకులు రమేష్ తల్లి కొండమ్మ మృతి విషయం తెలుసుకున్న పాలేరు మాజీ ఎమ్మెల్యే కందాళ ఉపేందర్ రెడ్డి, ఆయన సతీమణి విజయమ్మ హైదరాబాద్ నుంచి హుటాహుటిన బయలుదేరి జక్కేపల్లి ఎస్సీ కాలనీకి వచ్చారు. కొండమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. రమేష్ కుటుంబాన్ని పరామర్శించి మనో ధైర్యాన్ని కల్పించారు. ఈ కార్యక్రమంలో కూసుమంచి మండల పార్టీ అధ్యక్ష, కార్యదర్శులు వేముల వీరయ్య, ఆసిఫ్ పాషా, డీసీసీబీ మాజీ డైరెక్టర్ ఇంటూరి శేఖర్, సొసైటీ చైర్మన్ చంద్రారెడ్డి, జిల్లా నాయకులు మల్లిడి వెంకన్న, మాజీ ఎంపీటీసీ కందుల వెంకటనారాయణ, మాజీ సర్పంచ్ బానోత్ కిషన్, పడిశాల గోపి, సోషల్ మీడియా అధ్యక్షుడు వద్యా బాలకృష్ణ, గ్రామశాఖ అధ్యక్షులు వద్యా సైదులు, దాసరి వెంకన్న, నాయకులు చట్టు కనకయ్య, తంగేళ్ల లక్ష్మయ్య, కోడిరెక్క శివ, అలేటి ప్రసాద్, దార సత్యనారాయణ, స్థానిక నాయకులు, పాల్గొన్నారు.



## చర్చనీయంశంగా వైన్స్ దుకాణంలో గడువు ముగిసిన బీర్లు అమ్మకం "కథనం".!

### భగ్గుమంటున్న తాజా,మాజీ ప్రజా ప్రతినిధులు...

### వైన్స్ వద్దకు వెళ్లాలంటే వణుకుతున్న మందుబాబులు...

### చోద్యం చూస్తున్న సంబంధిత అధికారులు...

**తిరుమలాయపాలెం, అక్టోబర్ 21 (ప్రభాత వార్త)**

మండలపరిధిలోని పిండిప్రోలు గ్రామంలో తిరుమల మద్యం దుకాణంలో గడువు ముగిసిన బీర్లు అమ్మకం అనే "శీర్షక కథనం వార్త పత్రికలో గత సోమవారం ప్రచురితంకాగా, ఆ కథనం ఇప్పుడు మండలంలోని చర్చనీయంశంగా మారింది. గత సెప్టెంబర్ నెల 25 తేదీన కొందరు యువకులు పిండిప్రోలు గ్రామంలో కేశవాపురం గ్రామం వెళ్ళే రహదారి వెంబడి ఉన్న తిరుమల మద్యం దుకాణంలో 5 బడ్వైస్ బీర్లను కొనుగోలు చేసి అందులో నాలుగు బీర్లను తాగారు. ఆఖరి బీరు తాగుతున్న క్రమంలో గడువు తేదీని పరిశీలించారు. బీరుపై గడువు తేదీ ముగియడంతో బిత్తర పోయిన యువకులు,తాగిన నాలుగు బీర్లపై కూడా గడువు తేదీని పరిశీలించడంతో వాటి తేదీ కూడా ముగిసింది. వెంటనే కౌంటర్లో ఉన్న బీర్లు ఇచ్చిన వ్యక్తి వద్దకు వెళ్ళి మిగిలిన బీరును అతనికి ఇచ్చి నిలదీయగా చూసుకోలేదంటూ అతను నిర్లక్ష ్యంగా బదులిచాడు. ఇదంతా ఆ వీడియోలో కనిపిస్తుంది. కానీ అదే వీడియోను జాగ్రత్తగా పరిశీలిస్తే, ఆ గడువు ముగిసిన బీరును మళ్ళీ కౌంటర్లో ఉన్న వ్యక్తి ఫ్రిడ్జ్‌లోనే పెట్టడంపై కొందరు మాజీ ప్రజాప్రతినిధులు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. సోషల్ మీడియాలో ఆ వీడియోను షేర్ చేస్తూ, స్వయాన మంత్రి పొంగులేటి నియోజక వర్గంలో మద్యం దుకాణాలపై ఇంత నిర్లక్ ్యం ఏమిటా? అని ప్రశ్నిస్తున్నారు. అంతేకాకుండా అధికార పార్టీని అడ్డం పెట్టుకొని గుర్రం శ్రీనివాస రెడ్డి అనే వ్యక్తి ఇలా ఇష్టానుసారంగా మద్యం అమ్మకాలు చేస్తున్నట్టు, అధికార పార్టీ వ్యక్తి అయినందునే, ఆబ్కారీ అధికారులతోపాటు సంబంధిత అధికారులు స్పందించడంలేదని సోషల్ మీడియాలో పోస్టులు పెడుతున్నారు. గడువు ముగిసిన బీర్లను అమ్మడమే ఒక తప్పైతే, వాటిని మళ్ళీ ఫ్రిడ్జ్‌లోనే ఎందుకు పెట్టారని కూడా సోషల్ మీడియా వేదికగా పలు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు.అధికార బలంతో సామాన్య ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్నారని వివిధ పార్టీల నాయకులతో పాటు ప్రజా సంఘాల నాయకులు మండిపడుతున్నారు. ఇదిలా ఉంటే తిరుమల మద్యం దుకాణం వద్దకు వెళ్ళి మద్యం కొనుగోలు చేయాలంటేనే భయమేస్తుందని కొందరు మద్యం బాబులు తెలుపుతున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి మద్యం దుకాణాలను పర్యవేక్షి ంచి ప్రజల ప్రాణాలు కాపాడాలని మాజీ, తాజా ప్రజా ప్రతినిధులు కోరుకుంటున్నారు.




## మార్కెట్ కమిటీ చైర్మన్ జన్మదిన వేడుకలలో పాల్గొన్న కాంగ్రెస్ నాయకులు

**నేలకొండపల్లి, అక్టోబర్ 21 (ప్రభాతవార్త):**

నేలకొండపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ వెన్నపూసల సీతారాములు జన్మదిన వేడుకలు మంగళవారం కొత్త కొత్తూరు గ్రామం లోని



ఆయన నివాసం నందు కాంగ్రెస్ పార్టీ నాయకులు ఘనంగా నిర్వహించారు. బర్త్ డే కేకును ఆయన కట్ చేశారు. వెన్నపూసల సీతారాములకు వారు పూల బోకేలను అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాజేశ్వరపురం పిఎసిఎస్ చైర్మన్ తన్నీరు కృష్ణమూర్తి, మాజీ సర్పంచ్ ఎర్రబోయిన నర్సయ్య, మాజీ ఉప సర్పంచ్ చిట్యాల రమేష్. పాలేరు డివిజన్ కాంగ్రెస్ నాయకులు అడపాల రామారావు, యూత్ కాంగ్రెస్ నాయకులు కడియాల నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## దేవాలయంకు యాంపిల్ ప్లేయర్ అందజేత

**నేలకొండపల్లి, అక్టోబర్ 21 (ప్రభాతవార్త):**


అమ్మగూడెం గ్రామం లోని శ్రీ ఆంజనేయస్వామి దేవాలయంకు మంగళవారం అదే గ్రామానికి చెందిన భక్తులు యాంపిల్ ప్లేయర్ ను అందించారు. ఆదేవాలయం లో జరిగిన కార్యక్రమంలో అడపాల వెంకమ్మ జ్ఞాపకార్థం దేవాలయంలో నిత్యం సుప్రభాతం సేవల కోసం వినిపించే అవసరమైన యాంపిల్ ప్లేయర్ ను కుటుంబ సభ్యులు అందించారు. ఈ కార్యక్రమంలో అడపాల రామారావు. అడపాల కోటయ్య, దేవాలయం కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



**ఫ్లాష్..... ఫ్లాష్ .... ఫ్లాష్**

అధికార బలంతో ఇష్టం వచ్చిన రేట్లతో, ఎక్స్పైర్ ఐపోయిన బీర్లు అమ్ముతున్న తిరుమల వైన్స్....రెవిన్యూ శాఖ మినిస్టర్ పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి గారి ఇలాకాలో లిక్కర్ దందా....

పిండిప్రోలు గ్రామం తిరుమల వైన్స్ లో గడువు ముగిసిన బీర్లు అమ్మకాలు....అధికార ఒత్తిడితో పర్యవేక్షణ కరువు...పాలేరు నియోజకవర్గంలో అన్ని వైన్ షాపులలో గడువు ముగిసిన లిక్కర్ అమ్మకాలు



## జూలూరుపాడు ఫారెస్ట్ రేంజ్‌లో ..

# కలప మాఫియా

**విచారణకు ఆదేశించిన భద్రాద్రి కొత్తగూడెం డిఎఫ్‌ఓ కిష్టా గౌడ్ ..**

**గుండెపుడి బీట్ లో టాస్క్ ఫోర్స్ డిఆర్‌ఓ సలూజ తనిఖీలు ..**

**"వార్త" కథనాలకు స్పందన**



**జూలూరుపాడు, ప్రభాతవార్త, అక్టోబర్ 21:** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జూలూరుపాడు అటవీ రేంజ్ పరిధిలోని గుండెపుడి, నల్లబండబోడు బీట్ అటవీ ప్రాంతాల్లో కొద్ది కాలంగా కలప మాఫియా హల్చల్ చేస్తుంది. ఆ





సందర్భంగా తెలిపారు. అయితే గుండెపుడి బీట్ అటవీ ప్రాంతంలోని జామాయిల్ ప్లాంటేషన్లలో చాలా కాలంగా అక్రమార్కులు జామాయిల్ చెట్లను నరికి కలపను తరలిస్తున్నారని ఆ ప్రాంత ప్రజలు బహిరంగంగా ఆరోపిస్తున్నారు. అటవీశాఖకు చెందిన కొందరు అధికారులు

ప్రాంతాల్లోని వాగులు, వంకలు, అడవిలో ఉన్న చెట్లను రంపాలతో కోసి కలపను దొంగలు దర్జాగా అమ్ముకొని సొమ్ము చేసుకుంటున్నారు. కాకర్ల గ్రామ సమీపంలోని పాలగుట్ట ప్రాంతంలో గుట్టుచప్పుడు కాకుండా కలప బెరడు తీసేందుకు కార్ఖానా కూడా ఏర్పాటు చేశారు. ఇందుకు అక్రమార్కులు ఆ ప్రాంతంలోని జామాయిల్, సుబాబుల్ తోటలను కొనుగోలు చేసి ఓ పథకం ప్రకారం వ్యాపారం చేస్తుంటారు. దీన్ని అడ్డుగా పెట్టుకొని అడవి భూములు, రెవెన్యూ భూములు, బంజర భూముల్లోని రకరకాల చెట్లను రంపాలతో కోసి ముక్కలు చేసి కార్ఖానా ప్రాంతంలో బెరడు తీస్తున్నారు. ఆ తర్వాత జామాయిల్, సుబాబుల్ లారీ లోడులో బయటకు కనిపించకుండా దూరప్రాంతాలకు అక్రమ కలపను తరలిస్తున్నారు. ఇదిలా ఉండగా గుండెపుడి బీట్ లోని ఎన్నో ఏళ్ల నాటి జామాయిల్ ప్లాంటేషన్లో గుర్తు తెలియని వ్యక్తులు చెట్లను నరికి విలువైన కలపను తరలించారు. గ్రామస్తులు అటవీశాఖకు సమాచారం కూడా ఇచ్చారు. దాదాపు నెలరోజుల కాలానికి పైగా జూలూరుపాడు అటవీ రేంజ్ గుండెపుడి, నల్లబండబోడు బీట్ అటవీ ప్రాంతాల్లో గుట్టుచప్పుడు కాకుండా జరుగుతున్న కలప మాఫియా గురించి "వార్త" దినపత్రిక వరుస కథనాలతో వెలుగులోకి తీసుకొచ్చింది. ఈనెల 11వ తేదీన "అటవీశాఖ నీడలో రంపాల మోత," ఈనెల 12న "మంచి చెట్టు కంటికి కనిపిస్తే ఖతం", 17వ తేదీన "కలప మాఫియాకు సహకరిస్తున్నదెవరు"... అనే శీర్షికలతో అడవిలో అక్రమాలపై వార్తలను ప్రచురించడం జరిగింది. తక్షణమే స్పందించిన అటవీశాఖ జిల్లా అధికారి కిష్టా గౌడ్ కలప మాఫియా అక్రమాలపై విచారణకు ఆదేశించారు. ఈ మేరకు అటవీశాఖ టాస్క్ ఫోర్స్ డిఆర్‌ఓ సలూజ ఆధ్వర్యంలో టాస్క్ ఫోర్స్ సెక్షన్, బీట్ ఆఫీసర్లు ప్రసాద్, లోకనాథం, రాఘవ, రాములు, సిబ్బంది మంగళవారం గుండెపుడి బీట్లోని జామాయిల్ ప్లాంటేషన్లో అక్రమాల పరిశీలన, తనిఖీ చేశారు. ఎన్నో ఏళ్ల నాటి ప్లాంటేషన్ లోని చెట్లను నరికినట్లు గుర్తించారు. ఆ తర్వాత అక్రమార్కులు అనంతారం గ్రామం ప్రాంతంలో గుట్టు చప్పుడు కాకుండా రహస్యంగా నిల్వ చేసిన కలపను కూడా స్వాధీనం చేసుకున్నారు. విచారణ నివేదికను జిల్లా అధికారులకు సమర్పించనున్నట్లు డిఆర్‌ఓ సలూజ ఈ




వార్త పత్రికలో ప్రచురితమైక కథనం..

కూడా అక్రమార్కులతో కుమ్మక్కు య్యారని ఆరోపిస్తు న్నారు. ఈనేపద్యంలోనే మిగిలిన ప్లాంటేషన్లలో కూడా విచారణ జరిగితే వాస్తవాలు వెలుగు చూసేవని, కానీ మిగిలిన ప్లాంటేషన్ల అక్రమాలను గురించి పట్టించుకోవడం పట్ల పలు విమర్శలు తలెత్తుతున్నాయి. అటవీశాఖ ఉన్నతాధికారులు సమగ్ర విచారణ జరిపి కలప మాఫియాను నియంత్రిం చడంతోపాటు, బాధ్యులైన వారిపై శాఖాపరమైన చర్యలు తీసుకోవాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

## తెలంగాణ రైజింగ్ 2047 " సర్వేలో అందరూ పాల్గొనాలి

**జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్**



**కొత్తగూడెం, అక్టోబర్ 21 ప్రభాతవార్త:** "తెలంగాణ రైజింగ్ 2047 " సిటిజన్ సర్వే లో అందరూ పాల్గొనాలని, ఈనెల 25 తో సర్వే ముగియనుందని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ పిలుపునిచ్చారు. తెలంగాణా రాష్ట్ర భవిష్యత్ రూపకల్పనకై ఉద్దేశించిన "తెలంగాణ రైజింగ్ 2047 " సిటిజన్ సర్వే కు ప్రజల నుండి విశేష స్పందన లభిస్తోంది. ఇప్పటివరకు ఈ సిటిజన్ సర్వే లో కేవలం తెలంగాణ నుండే వివిధ ప్రాంతాల పౌరులు పాల్గొని తమ విలువైన సమాచారాన్ని అంద చేశారు.భారత దేశ స్వాతంత్ర్యానికి వంద సంవత్స రాలు పూర్త వుతున్న సంద ర్భంగా 2047 నాటికి తెలంగాణ రాష్ట్రం ఎలా ఉండాలో ప్రజల నుండి తగు సలహాలు, సూచనలు చేపట్టడానికి రాష్ట్ర ప్రభుత్వం "తెలంగాణ రైజింగ్ 2047 " సిటిజన్ సర్వేను చేపట్టింది. రాష్ట్ర ప్రభుత్వం గత వారం ప్రారం భించిన ఈ సర్వే ఈనెల 25 వతేదీ తో ముగుస్తుంది. ఈ సర్వే రాష్ట్రంలోని ప్రతీ ఒక్కరికీ అందుబాటులో ఉన్నందున వెబ్సైట్ ను సందర్శించి ప్రతీ ఒక్కరు తమ అమూల్యమైన సలహాలు , సూచనలను అందించాల్సిందిగా జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ ఒక ప్రకటనలో తెలియ చేశారు.



## అయోడైజ్డ్ లవణాన్ని వాడుదాం...

**అయోడిన్ సూక్ష్మ పోషకం ఆహారంలో చాలా అవసరం**

**జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా.బి.కళావతి భాయి**

**నేడు ప్రపంచ అయోడిన్ రుగ్మతుల నివారణ దినోత్సవం**

**ఖమ్మం అర్బన్, అక్టోబర్ 20(ప్రభాతవార్త)** అయోడిన్ సూక్ష్ మ పోషకం ఆహారంలో చాలా అవసరమని,అయోడైజ్డ్ లవణాన్ని వాడుదామని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ బి కళావతి భాయి అన్నారు. మంగళవారం ప్రపంచ అయోడిన్ ప్రపంచ లోప నివారణ దినోత్సవంఖి సంధర్భంగా స్థానిక కలెక్టరేట్ లో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయంలో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా.బి.కళావతి బాయి మాట్లాడుతూ... అయోడిన్ సూక్ష్ మ పోషక అవసరత గురించి కీలక విషయాలను వివరించారు. అయోడిన్ కలిపిన ఉప్పు ఆరోగ్యానికి మంచిది. అయోడిన్ లోపం వల్ల గాయిటర్ (మెడ ఉబ్బరం), మానసిక మందగమనము (బుద్ధి తగ్గిపోవడం), బలహీనత, అలసట, గర్భిణీ స్త్రీలలో మృతశిశువు పుట్టడం, పుట్టిన పిల్లల్లో వికలాంగత ఏర్పడుతుంది. మెదడు అభివృద్ధికి, మానసిక, శారీరక ఎదుగుదలకు, రోగనిరోధక శక్తిని పెంచుటకు, గర్భిణీ స్త్రీలు ఆరోగ్యవంతమైన పిల్లల్ని కనడానికి అయోడిన్ అవసరం వుంటుంది. కావున ఎప్పుడూ అయోడిన్ కలిగిన ప్యాకెట్ ఉప్పు (15 పీపీఎం) మాత్రమే వాడాలి. ఉప్పు ప్యాకెట్‌పై ఖిఅయోడైజ్డ్ సాల్ట్ ఖి అని ఉంటేనే వాడాలి. అయోడిన్ గాలి, తడి,సూర్యరశ్మి తగిలినా ఇగిరిపోతుంది కాబట్టి ఉప్పును సరిగ్గా కప్పి పెట్టాలి. వంటలో ఉప్పును చివరగా వేయడం వల్ల తినే ఆహారం లోకి శరీరంలో అయోడిన్ లోపాన్ని నివారిస్తుంది. జిల్లాలో ఆశా కార్యకర్తల వద్ద సాల్ట్ టెస్టింగ్ కిట్స్ ను అందుబాటులో వుంచామని, కిరాణా షాప్ లు, హౌస్ హోల్డ్ వినియోగదారులు వాడుతున్న ఉప్పులో అయోడిన్ శాతాన్ని పరీక్షి ంచి తగు జాగ్రత్తలు చెప్పాలని, అయోడిన్ ఉప్పు పట్ల ప్రజలకు ఆరోగ్య విద్యను అందిస్తున్నామని, ఈ వారం రోజుల పాటు అయోడిన్ లోప రుగ్మతల నివారణ పట్ల అవగాహన కల్పిస్తామని, అయోడిన్ లోప రుగ్మతల నివారణ మనందరి బాధ్యత అని జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా.బి.కళావతి బాయి తెలిపారు. కార్యక్రమంలో జిల్లా అదనపు డి.ఎం.హెచ్.ఓ. (లెప్రసి అండ్ ఎయిడ్స్) డా.వెంకటరమణ, ఎన్.సి.డి. ప్రోగ్రాం ఆఫీసర్ డా.రామారావు, ప్రోగ్రాం ఆఫీసర్ డా.భాస్కర్ నాయక్ తదితరులు మాట్లాడారు.

## సిటిజన్ సర్వేలో అందరూ పాల్గొనాలి

**జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి**

**ఈనెల 25తో ముగియనున్న సర్వే**

**ఖమ్మం, అక్టోబర్ 21, ప్రభాతవార్త:**



తెలంగాణా రాష్ట్ర భవిష్యత్ రూపకల్పనకై ఉద్దేశించిన "తెలంగాణ రైజింగ్ 2047 " సిటిజన్ సర్వే లో అందరూ పాల్గొనాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మంగళవారం ఒక ప్రకటనలో పిలుపునిచ్చారు. ప్రజల నుండి విశేష స్పందన లభిస్తోందని, ఇప్పటివరకు ఈ సిటిజన్ సర్వే లో తెలంగాణలోని వివిధ ప్రాంతాల పౌరులు పాల్గొని తమ విలువైన సమాచారాన్ని అందచేశారని అన్నారు. భారత దేశ స్వాతంత్ర్యానికి వంద సంవత్సరాలు పూర్తవుతున్న సందర్భంగా 2047 నాటికి తెలంగాణ రాష్ట్రం ఎలా ఉండాలో ప్రజల నుండి తగు సలహాలు, సూచనలు చేపట్టడానికి రాష్ట్ర ప్రభుత్వం "తెలంగాణ రైజింగ్ 2047 " సిటిజన్ సర్వేను చేపట్టిందని, రాష్ట్ర ప్రభుత్వం గత వారం ప్రారంభించిన ఈ సర్వే ఈనెల 25 వ తేదీతో ముగుస్తుందని కలెక్టర్ అన్నారు. ఈ సర్వే రాష్ట్రంలోని ప్రతీ ఒక్కరికీ అందుబాటులో ఉన్నందున www.telangana.gov.in/telanganarising అనే వెబ్సైట్ ను సందర్శించి ప్రతీ ఒక్కరు తమ అమూల్యమైన సలహాలు, సూచనలను అందించాల్సిందిగా జిల్లా కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# ఐక్యతతో అందరూ సమైక్యంగా ఉండాలి: పాస్టర్ సుదర్శన్ బిషప్



*కారేపల్లి అక్టోబర్ 21 ప్రభాతవార్త*

మనమందరం ఐక్యతతో కలిసి ఉండి మనదేశంలో అన్ని కులాల మతాల వారిని కలుపుకొని ముందు వెళ్లాలని తెలంగాణ రాష్ట్ర నాయకులు వ్యవస్థాపకులు డాక్టర్ రెవరెండ్ సుదర్శన్ బిషప్ అన్నారు. మండల పరిధిలోని మాదారం గ్రామంలోప్రభు యేసు ప్రార్థన మందిరం నందు సీనియర్ పాస్టర్ పురుషోత్తమ చౌదరి అధ్యక్షతన మంగళవారం సింగరేణి మండల ఫెలోషిప్ సమావేశం నిర్వహించారు . ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మనమందరం ఐక్యంగా ఉండి మన దేశం క్షేమంగా ఉన్నప్పుడే సమాజ అభివృద్ధి జరుగుతుందన్నారు క్రైస్తవులంటే ప్రేమించేవారు మన దేవుడు నేర్పిన ప్రేమ ఇతరులకి సహాయము చేయటములో ముందు ఉండాలి పేదలను దిక్కులేని వారిని ఆదరించినప్పుడే నిజమైన సేవకులమన్నారు .మనం మనము అందరి కొరకు నాయకుల కొరకు ఈ దేశం కొరకు ప్రార్థనలు చేయాలి మనకు రావలసిన నిధులను ప్రభుత్వం వారిని నిలదీసి అడుగుదాం మన హక్కులను సాధించుకోవాలని పిలుపునిచ్చారు. అందరితోపాటు మనకు కమిటీ హాల్స్ స్మశానవాకిట్లు ఉచిత కరెంటు చర్చిలకి ఇవ్వాలని మండలాల ద్వారా సర్టిఫికెట్లు ఎలాంటి అంచులు లేకుండా ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు మధుసూదన్ రావు జిల్లా నాయకులు అద్భుత కుమార్ ప్రేమ సాగర్ బాపురావు విలియం కేరి లాజరస్ సుగుణ ప్రసాద్ మండల నాయకులు భగత్ సింగ్ రాజు లివిస్టన్ జాషువా ఉదయ్ కిరణ్ జాన్సన్ జయరాజ్ బాలకిషన్ కమలాకర్ తదితరులు పాల్గొన్నారు

# ఫైలేరియా నిర్మూలనే ఇంటింటి సర్వే లక్ష్యం..

## మండల వైద్యాధికారి సాయికుమార్

*కూసుమంచి, అక్టోబర్ 21 (ప్రభాతవార్త) :*

ఫైలేరియా వ్యాధి వ్యాప్తి పూర్తిగా ఆగిపోయిందో లేదో నిర్ధారించేందుకు చేపట్టిన ట్రాన్స్మిషన్ అసెస్మెంట్ సర్వే (టీఏఎస్ 1) మంగళవారం కూసుమంచి మండలకేంద్రంలోని మైసమ్మ టెంపుల్ ఏరియాలో నిర్వహించారు. ఈ సర్వే ముఖ్య ఉద్దేశం ఫైలేరియా వ్యాధి వ్యాప్తి నిలిచిపోయిందని శాస్త్రీయంగా నిర్ధారించడం జరిగిందని తద్వారా ఫైలేరియా నిర్మూలనే లక్ష ్యంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చేపడుతున్న అనేక కార్యక్రమాలు వైద్యారోగ్య శాఖనుంచి అమలు చేస్తున్నామని మండల వైద్యాధికారి సాయికుమార్ అన్నారు. కూసుమంచి మండలకేంద్రంలో నిర్వహించిన సర్వే కార్యక్రమానికి ప్రపంచ ఆరోగ్య సంస్థ (డబ్ల్యూహెచ్వో) పరిశీలకురాలు హారిక హాజరైనట్లు వైద్యాధికారి తెలిపారు. ఈ సందర్భంగా వైద్యాధికారి మాట్లాడుతూ ఫైలేరియా అనేది దోమల ద్వారా వ్యాపించే వ్యాధి. ఇది సాధారణంగా రాత్రి సమయాల్లో కుట్టే క్యూలెక్స్ దోమల ద్వారా వ్యాపిస్తుందని తెలిపారు. దీని కారణంగా మన శరీరంలోని లింప్ నాళాలు దెబ్బతిని, కాళ్లు లేదా చేతులు వాపు రావడం,"ఎలిఫెంటియాసిస్" అని పిలవబడే తీవ్ర స్థితి ఏర్పడుతుందన్నారు. ఈ వ్యాధిని దేశవ్యాప్తంగా నిర్మూలించేందుకు కేంద్ర ప్రభుత్వం "ఫైలేరియా నిర్మూలన జాతీయ కార్యక్రమం"ను అమలు చేస్తోందన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా, ఫైలేరియా వ్యాప్తి పూర్తిగా ఆగిపోయిందో లేదో నిర్ధారించడానికి ట్రాన్స్మిషన్ అసెస్మెంట్ సర్వే ను కూసుమంచి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో సిబ్బంది నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈ సర్వే 20 సంవత్సరాలు పైబడిన వ్యక్తులను లక్ష ్యంగా చేసుకుని, తమ సిబ్బంది ఇంటింటికీ తిరిగి మొత్తం 58 ఇళ్లను నమూనా ప్రకారం పరిశీలించినట్లు తెలిపారు. ప్రాథమిక స్క్రీనింగ్‌లో పాజిటివ్‌గా తేలిన వ్యక్తుల నుండి రాత్రివేళ రక్త నమూనాలు సేకరించి, మైక్రోఫైలేరియా లార్వా ఉందో..? లేదో..? పరీక్షి స్తారని తెలిపారు. పాజిటివ్‌గా తేలిన వారు తగిన చికిత్స, ఫాలోఅప్ అందుకుంటారని వైద్యాధికారి తెలిపారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారి సాయికుమార్, డబ్ల్యూహెచ్వో పరిశీలకురాలు హారిక, సూపర్ వైజర్లు కొండలరావు, కిరణ్ కుమారు, ల్యాబ్ టెక్నీషియన్ ఎస్కే ఫర్హత్ నాజ్, హెల్త్ అసిస్టెంట్ జీ రవిబాబు, ఏఎన్ఎం జీ ధనలక్ష్మి ్మ, ఆశాలు ఎన్ రజినీ కుమారి, కే మరియమ్మ, ఎన్ విజయకుమారి, కే రమాదేవి, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



# చెరువు వద్ద పర్యాటకుల సందడి



*నేలకొండపల్లి, అక్టోబర్ 21 ప్రభాతవార్త:*

చెరువుమాధారం చెరువు వద్ద పర్యాటకుల సందడి నెలకొంది. చెరువు అలుగు పోస్తుండటంతో మంగళవారం వివిధ ప్రాంతాల నుంచి పెద్ద సంఖ్యలో పర్యాటకులు తరలివచ్చారు. చెరువు అలుగు వద్ద ఈత కొడుతూ సరదగా గడిపారు. సెల్ఫీలు దిగుతూ ఉదయం నుంచి సాయంత్రం వరకు సంతోషం గా గడిపారు. చెరువు వద్ద ఉన్న వనరులను వినియోగించి మరింతగా అభివృద్ధి చేసి.పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దాలని చెరువుమాధారం మత్స్య పారిశ్రామిక సహాకార సంఘం ఉపాధ్యాక్షుడు ధీరావత్ రాధాకృష్ణమూర్తి జిల్లా ఉన్నతాధికారులను కోరారు.

# కొండమ్మ మృతిపట్ల బీజేపీ నాయకుల నివాళి

*కూసుమంచి, అక్టోబర్ 21 (ప్రభాతవార్త) :*

జక్కేపల్లి ఎస్సీ కాలనీ కొండమ్మ సోమవారం ఆనారోగ్య కారణంతో మరణించగా మంగళవారం బీజేపీ జిల్లా నాయకులు గుండా ఉపేందర్ రెడ్డి కొండమ్మ భౌతికకాయానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఇలాంటి సమయంలో గుండె నిబ్బరంతో ఉండాలని సూచించారు

# ఆర్టీసీ కండక్టర్ పై ఇరువురు మహిళలు,

*భద్రాచలం క్రైమ్ ప్రభాతవార్త :*

ఆర్టీసీ కండక్టర్ పై ఇద్దరు మహిళలు,ఒక వ్యక్తి దాడికి పాల్పడిన సంఘటన మంగళవారం చోటుచేసుకుంది. ఈ మేరకు బాధిత కండక్టర్ ఉమామహేశ్వరరావు పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు.ఆ ఫిర్యాదులో ఈ విధంగా పేర్కొనే ఉంది.....భద్రాచలం ఆర్టీసీ డిపో బస్సు ఖమ్మం నుంచి భద్రాచలం తిరిగి వస్తున్న క్రమంలో పాల్వంచ బస్టాండ్ వద్ద ఇద్దరు మహిళలు బస్సు ఎక్కుతూ ఫుట్పాత్ పై నుండి లోనికి వస్తు జాప్యం చేశారు. ఈ తరుణంలో అట్టి మహిళలను లోనికి వెళ్ళండి... లేదంటే దిగిపోండి అని చెప్పగా... కోపోద్రికులు అయిన మహిళలు వాగ్వివాదానికి దిగి దుర్భాషలాడారు. అక్కడితో ఆగకుండా తమ అల్లుడైన భద్రాచలం వాసి అలీకు ఇట్టి విషయాన్ని తెలియజేయగా అలీ మరియు ఆ ఇద్దరు మహిళలు కలిసి భద్రాచలం ఆర్టీసీ బస్టాండ్ వద్ద దాడి చేసి గాయ పరిచారు. విధుల్లో ఉన్న నన్ను గాయపరిచిన ఇరువురు మహిళలు , ఆలి అనే వ్యక్తిపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరుతున్నట్లు ఫిర్యాదులో పేర్కొన్నారు. ఈ మేరకు పట్టణ ఎస్ఐ రామకృష్ణ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# ఎరువుల దుకాణాలలో ఆకస్మిక తనిఖీలు

## అధిక ధరలకు ఎరువులు విక్రయిస్తే కఠిన చర్యలు



*కారేపల్లి అక్టోబర్ 21, ప్రభాతవార్త*


ఎరువుల డీలర్లు అధిక ధరలకు విక్రయిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని రైతులు తప్పనిసరిగా రసీదు పొందాలని ఏ డి ఏ కరుణశ్రీ అన్నారు సింగరేణి మండలం లో మంగళవారం వైరా ఏడీఏ తుమ్మలపల్లి.కరుణశ్రీ ఎరువుల దుకాణాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. స్టాకు సేల్స్ రిజిస్టర్ లను పరిశీలించి, గోడౌన్లలో ఉన్న ఎరువులకు, పిఓఎస్ మిషిన్ల లో ఉన్న స్టాకు ను పరిశీలించారు. ఎరువులను అధిక ధరలకు విక్రయిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. అనంతరం గ్రామాలలో జరిగి ఉన్న దుకాణాలు పరిశీలించి మాట్లాడుతూ ఎలాంటి అనుమతులు లేకుండా ఎరువులను, పురుగుమందులను, విత్తనములను విక్రయించకూడదని అలా ఎవరైనా చేస్తే వారిపై చట్టపరమైన ,కఠినమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. మారుమూల గ్రామాలలో ఎవరైనా రైతులకు ఎరువులు ,పురుగు మందులు, విత్తనములు విక్రయిస్తున్నట్లయితే వెంటనే సంబంధిత వ్యవసాయ అధికారుల కైన పోలీసు అధికారులకు అయినా సమాచారం ఇవ్వాలని తెలిపారు. రైతులు వ్యవసాయ శాఖ వారిచే లైసెన్సు పొందిన దుకాణాలలోనే ఎరువులను కొనుగోలు చేయాలని ఈ సందర్భంగా ఏడీఏ తుమ్మలపల్లి కరుణశ్రీ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆమె వెంట ఏవో. బట్టు అశోక్ కుమార్, ఏఈఓ లు పాల్గొన్నారు

# వ్యవసాయ పనిముట్ల కై రైతులు 24వ తేదీ లోపు దరఖాస్తు చేయాలి

*కారేపల్లి అక్టోబర్ 21 ప్రభాతవార్త*

వ్యవసాయ యాంత్రికరణ పథకం కింద వ్యవసాయ పనిముట్ల కోసం ధరఖాస్తు చేసుకోవలసిన రైతులు ఈనెల 24వ తేదీ వరకు తమ సంబంధిత క్లస్టర్ పరిధిలో గల ఏఈఓ లను సంప్రదించవలసిందిగా మండల వ్యవసాయ అధికారి తెలిపారు. కారేపల్లి లో మంగళవారం మాట్లాడుతూ వ్యవసాయ యాంత్రీకరణ పథకం లో భాగంగా ఎస్ ఎం ఎ ఎంపథకం కింద బ్యాటరీ స్ప్రేయర్లు, పవర్ స్ప్రేయర్లు, నాప్ సాక్ స్ప్రేయర్లు, రోటవేటర్లు, ట్రాక్టర్ పనిముట్లు, పవర్ వీడర్లు, పవర్ టిల్లర్లు, బ్రష్ కట్టర్లు, వరి గట్లు తయారు చేసే మిషన్ వరిగడ్డిమోపు తయారు చేయు యంత్రాలపై సబ్సిడీపై అందుబాటులో ఉందని తెలిపారు రైతులు దరఖాస్తు ఫారం తో పాటు ఆధార్ కార్డు జిరాక్స్, పట్టా పాస్ బుక్ జిరాక్స్, పాస్పోర్ట్ సైజ్ ఫోటో జత చేయవలసిందిగా కోరారు. ట్రాక్టర్ పనిముట్లు కావలసిన రైతులు ఆధార్ కార్డు జిరాక్స్, పట్టా పాస్ బుక్ జిరాక్స్, పాస్పోర్ట్ సైజ్ ఫోటో తో పాటు ట్రాక్టర్ కాగితాలను జత చేయవలసిందిగా తెలిపారు. సబ్సిడీపై వ్యవసాయ పరికరాలు కావలసిన రైతులు దరఖాస్తు ఫారం తో పాటు తమ క్లస్టర్ పరిధిలోగల ఏఈఓ లను 24వ తేదీ లోపు సంప్రదించవలసినదిగా కోరారు.

# సింగరేణి మండలంలో దీపావళి వేడుకలు



*కారేపల్లి అక్టోబర్ 2 1 ప్రభాతవార్త*

సింగరేణి మండల వ్యాప్తంగా దీపాలు పండుగ వేడుకలు ఘనంగా నిర్వహించారు ఆలయాలను ఇళ్లను విద్యుత్ దీపాలతో అలంకరించారు ఇళ్ళ గుమ్మాలకు రంగురంగుల బంతిపూలతో తోరణాలుగా మార్చి రూపుదిద్దారు మండల కేంద్రమైన కారేపల్లి లో ప్రభుత్వ జూనియర్ కళాశాల యందు ప్రత్యేకంగా బాణసంచా దుకాణాలను ఏర్పాటు చేశారు కాగా కారేపల్లి మార్వాడి సంఘం నాయకులు శివాలయంలో సురేందర్ మనియార్ దంపతులు ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు ప్రత్యేక పూజలు హోమం నిర్వహించి భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు